

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 160 పేజీలు: 10+4 వెల: 6.50


ముంబయి, అసోంలో భారీ వర్షాలు

బంగారు గనిలో ప్రమాదం: 11 మంది మృతి

5లో



మాస్కో విమానాశ్రయంలో ప్రవాస భారతీయులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం రష్యాలో ప్రధాని మోడీ

7లో

## 'నీట్' లీకేజి నిజమే..

### పునఃపరీక్ష ఆఖరి అవకాశం మాత్రమే: సుప్రీం




తదుపరి విచారణ గురువారం

**న్యూఢిల్లీ, జులై 8:** దేశంలో తీవ్ర దుమారం రేపిన నీట్‌యుజి ప్రవేశ పరీక్ష అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీక్ అయిన

>>2



## పూరీ బీచ్‌లో రాష్ట్రపతి మార్నింగ్ వాక్

సోమవారం పూరీ బీచ్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

7లో

# మీ ఇంటికి రండి..



వైఎస్‌కు నివాళులర్పిస్తున్న సిఎం, డి. సిఎం తదితరులు

పార్టీని వీడి వెళ్లిన వారికి డిప్యూటీ సిఎం భట్టి, 'ఘర్ వాపసీ' పిలుపు

తాను సమర్థిస్తున్నట్లు చెప్పిన సిఎం రేవంత్

### వైఎస్ 75వ జయంతి వేడుకల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమన్న నేతలు

**హైదరాబాద్, జూలై8,ప్రభాతవార్త:** కాంగ్రెస్ వీడిన నేతలు అందరూ తిరిగి పార్టీలోకి రావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆహ్వానించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌ను వ్యతిరేకించేవారు ఎవరైనా వైఎస్ఆర్ వారసులుకాదని, డిప్యూటీ సిఎం ప్రతిపాదనను పూర్తిగా సమర్థిస్తున్నానని అన్నారు. సోమవారం జననేత, స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా పంజగుట్టలోని వైఎస్ఆర్ విగ్రహంకు ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ నివాళ్ళు అర్పించారు. సిఎల్‌పి కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబులు పార్టీ ఎమ్మెల్యేలు వైఎస్ఆర్ చిత్రపటంకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ప్రజాభవన్‌లో వైఎస్ఆర్ ఫోటో ఎగ్జిబీషన్‌ను రేవంత్‌రెడ్డి దీపాదాస్ మున్షీ,కెవిపిలు కలిసి ప్రారంభించారు. గాంధీభవన్‌లో జరిగిన జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. గాంధీభవన్‌లో ముఖ్యమంత్రి,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని

>>2

# సత్వరమే 'స్కిల్ వర్సిటీ'

23లోగా స్పష్టమైన ప్రతిపాదనలు

వెంటనే ఒక్క రోజులో ఆమోదం

ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటు

అధునాతన పరిజ్ఞానంతో వర్సిటీ

ముఖ్యమంత్రి రేవంత్ దిశానిర్దేశం



సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్‌పై అధికారులతో సమావేశమైన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై8:** రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ,విద్యాశాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సిఎం సూచించారు. వాటిని పరిశీలించి 24 గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్‌పై సమావేశమయ్యారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్‌యూనివర్సిటీఏర్పాటుచేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటుఐటీ కంపెనీలతో పాటు

>>2

## కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్.. సిబిఐ ఛార్జిషీటుపై విచారణ వాయిదా

3లో

## 35 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

### కాంగ్రెస్ నేతలకు వైఎస్ జయంతి కానుక

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై8:** రాష్ట్రంలోని కార్పొరేషన్లకు ఛైర్మన్ నియమకంపై కాంగ్రెస్ సర్కార్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ సోమవారం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ వైఎస్ జయంతి కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలందరికీ పండుగ రోజు, అందుకే ఆయన జయంతిని పురస్కరించుకుని నామినేటెడ్ పదవుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. వీరంతా రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా ఈ35 కార్పొరేష్లకు ఛైర్మన్ల నియామకానికి సంబంధించి మార్చి 15వ తేదీనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తదుపరి పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఛైర్మన్లు ఎవరూ బాధ్యతలు చేపట్టలేకపోయారు. ఇకఎన్నికలు ముగిసిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులపై వత్తిడి పెరిగింది. చాలా మంది ఆశావాహులు ఎంపి ఎన్నికలకు ముందే

>>2



సోమవారం జార్ఖండ్ అసెంబ్లీలో సిఎం సోరెన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్పీకర్

## బల పరీక్షలో నెగ్గిన హేమంత్ సోరెన్!

### 11 మందితో జార్ఖండ్ కేబినెట్

**రాంచీ, జులై 8:** ఇటీవల మూడోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన హేమంత్‌సోరెన్..ఝార్ఖండ్ అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో విజయం సాధించారు. అసెంబ్లీలో సోమవారం నిర్వహించిన బలపరీక్షలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎంనేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించింది. 81 మంది చట్టసభ సభ్యులకు గానూ 45 మంది ఆయనకే అనుకూలంగా ఓటేశారు. ఈ ఓటింగ్ జరుగుతోన్న


>>2

# 'విద్య'పై ప్రత్యేక శ్రద్ధ

సమర్థంగా ఉపాధ్యాయ బదలీలు

టెట్ పరీక్షలు విజయవంతం

పాఠశాలల తొలిరోజే పుస్తకాలు పంపిణి చేశాం: సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై8:** పాఠశాలలు తెరిచిన తొలిరోజే పుస్తకాలు,యునిఫాంల పంపిణీ పూర్తయిందని, జులై నెలాఖరుకే పార్ట్2 పుస్తకాలు,ఆగస్టు నెలాఖరు రెండో జత యునిఫాం అందజేసేందుకు రంగం సిద్ధమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను ప్రభుత్వం అందజేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలను కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ఈమేరకు ముఖ్యమంత్రి కార్యాలయం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో తలుపులు,కిటికీలు,ఫ్యాన్లు,ఎలక్ట్రిక్ స్విచ్‌లు,బ్లాక్‌బోర్డుల ఏర్పాటు,మరమ్మతులు,మరుగుదొడ్ల మరమ్మతులు,గదులకు రంగులు వేయడం వంటి పనులను ప్రభుత్వం వేసవిలోనే చేపట్టి దాదాపుగా పూర్తి చేసింది. ఈపనుల కోసం రూ.667.25 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అదీగాక,విద్యా సంవత్సరం ప్రారంభమై నెల కాకమునుపే ఉపాధ్యాయుల బదిలీని విజయవంతంగా పూర్తి చేసింది. ఇందులోనూ హేతబద్ధత పాటించింది. 1 నుంచి 10 మంది విద్యార్థులున్న పాఠశాలలకు ఒకరిని,11 నుంచి 40 మంది విద్యార్థులున్న పాఠశాలలకు ఇద్దరిని,41 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలలకు ముగ్గురిని,60పైన విద్యార్థులున్న పాఠశాలలకు ఆ పాఠశాలలో మంజూరైన పోస్టులకు అనుగుణంగా ఉపాధ్యాయులను బదిలీ చేసింది. మొత్తంగా 25వేల పైచిలుకు ఉపాధ్యాయుల బదిలీ వివాద రహితంగా పూర్తయింది.సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలలో రంగంలోకి దిగిన అధికారులు న్యాయపరమైన వివాదాల పరిష్కారానికి కృషి చేశారు.ఫలితంగా విద్యా సంవత్సరం ఆరభంలోనే 19వేల మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కాయి.ఉపాధ్యాయుల నియామక విషయంలోనూ ప్రజాప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వం 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని రద్దుచేసి, వాస్తవ ఖాళీల ఆధారంగా 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగుసార్లు టెట్ నిర్వహించారు. 2018 నుంచి 2021 వరకు వరుసగా నాలుగేళ్లు టెట్ ఊసునే

>>2

## 16లోగా అఫిడవిట్లు దాఖలు చేయండి

### ప్రాజెక్టు కాంట్రాక్టర్లు, ఇంజినీర్లకు పిసి ఘోష్ ఆదేశం

కాళేశ్వరంపై నివేదిక అందజేసిన కాగ్

ఎన్‌డిఎస్ఎ, విజిలెన్స్ ఏజెన్సీలను ఫైనల్ రిపోర్టు ఇవ్వాలని కోరిన కమిషన్



**హైదరాబాద్, జులై 8,ప్రభాతవార్త:** కాళేశ్వర ఎత్తిపోతల పథకం పంపు హౌజ్ నిర్మాణం చేసిన సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులు, పంపు హౌజ్ ఇంజనీర్లు 14 మంది సోమవారం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ ఎదుట సోమవారం విచారణకు హాజరై జస్టిస్ లేవనెత్తి ప్రతి అంశంకు వారు మౌఖికంగా సమాధానం చెబుతూ వివరించారు. అఫిడవిట్‌ల రూపంలో మౌఖికంగా చెప్పిన సమాధానాలు ఇవ్వాలని జస్టిస్ సూచించారు. ఈనెల16లోగా వాటినిఅందజేయాలని ఆయన ఆదేశించారు,మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న ఆర్థిక దుబారా పై రూపొందించిన నివేదికను కాగ్ కూడా పిసిఘోష్‌కు అందజేసింది. కంట్రోలర్ అండ్ ఆడిటర్‌జనరల్‌కు సంబంధించిన రాష్ట్ర అధికారులనుకూడా కమీషన్ విచారణకు పిలిచేందుకు నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్టు కూడా సోమవారం జస్టిస్ ఘోష్‌కు అందజేశారు. అఫిడవిట్లను పరిశీలించాక ఇంకా ఎంతమందిని విచారణ పరిధిలోకి తీసుకొని రావాలనే విషయం స్పష్టత వచ్చేఅవకాశం ఉంది. అన్నారం,మేడిగడ్డ, సుందిళ్ళ బ్యారేజి పంపు హౌజ్‌ల నిర్మాణంలోనే అత్యధిక అవకతకలు జరిగాయని,ప్రఖ్యాతపేరున్న విదేశిసంస్థలు,నాణ్యతా ప్రమాణాలతో రాజీ పడని దేశీయ కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలను కాదని కేంద్రప్రభుత్వరంగ సంస్థ బిహెచ్ఇఎల్ వాటి నీటిని తోడే యంత్రాను తయారీ చేయడానికి అవకాశం కల్పించడంపై పలువురు అనుమానాలు వ్యక్తంచేయడంతో విచారణ నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-1ప్యాకేజిలో జరిగిన పంపుహౌజ్‌ల నిర్మాణంలో పర్యవేక్షణ చేసిన అసిస్టెంట్ ఇంజనీర్ల నుంచి మొదలు కొని చీఫ్ ఇంజనీర్లవరకు సోమవారం ఘోష్ ముందు హాజరైనారు. పంపుహౌజ్‌ల లెవల్ నీటి ఎత్తిపోల కోసం వుండే

>>2

# ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు

ప్రతి ఏడాది ఆరున్నర లక్షల ఎకరాల సాగువిస్తీర్ణం పెంచాలి

ఎ. బి. సి కేటగిరీలో ప్రాజెక్టుల వర్గీకరణ

జలసౌధలో మంత్రి ఉత్తమ్‌కుమార్ సమీక్ష



**హైదరాబాద్,జూలై 8,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి విస్తీర్ణం పెంచుతూ వ్యవసాయం దాని అనుబంధ రంగాలల్లో సంతులిత అభివృద్ధి సాధించేందుకు నీటిపారుదలశాఖ ఇంజనీర్లు లక్ష్యంపెట్టుకోవాలని తెలంగాణ నీటిపారుదల, సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జలసౌధలో ఆయన ఇరిగేషన్ అధికారులతో సమావేశమై ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో నిర్మాణం చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఆరున్నరలక్ష ఎకరాల సాగునీటి విస్తీర్ణం పెంచాలనే లక్ష్యంతో కార్యచరణతీసుకోవాలని కోరారు. కేటగిరి ఏ లో నీల్వాయి ప్రాజెక్టు, పింప్రి, పాలెంవాగు, మత్తడివాగు, ఎస్సారెస్పీ స్టేజీ-2, సదర్మట్ ప్రాజెక్టులుఉన్నాయి.వీటికి రూ.241కోట్లు ఖర్చు పూర్తిస్థాయిలో గరిష్టప్రయోజనం వచ్చేలా ఉపయోగించుకొనే విధంగా నిర్మాణాలు వేగిరతరం చేయాలని నిర్ణయించారు బి కెటగిరిలో ఉన్న12 ప్రాజెక్టులను వచ్చే రెండేళ్ళలో నిర్మాణం పూర్తిచేయడానికి రూ.7400 కోట్లు ఖర్చుచేయాలనే లక్ష్యం ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతియేడు అదనంగా కొత్తగా ఆరు నుంచి 6.5లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతోనే నిర్ణయాలు జరుగుతున్నా యని సదర్‌మెట్ ప్రాజెక్టు ఈనెల ఆఖరులో ప్రారంభంచేసుకొం దామని తెలిపారు. సీతారామసాగర్ ప్రాజెక్టులో భాగంగా రాజీవ్ కాలువ ఆగస్టు 15న ప్రారంభం చేసుకొనేందుకు వీలుగాఇంజనీర్లు పనిచేయాలని కోరారు. కోటపల్లి వాగు ఆధునీకరణ, పాలమూరు రంగారెడ్డిఎత్తిపోతల పథకం కొండగల్ ఎత్తిపోతపథకం ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేసేందుకు కార్యచరణ చేసుకోవాలని సూచించారు. నీల్వాయిప్రాజెక్టు,చిన్నకాళేశ్వరం, మోడికుంటవాగు, చనాకాకొరాట ఎల్లంపల్లి,దేవాదుల, సీతారామ, కోయిల్ సాగర్,కల్వకుర్తి,గట్టు తుమ్మిళ్ల,కొండగల్ఎత్తిపోతలు, డిండి,ఏఏమ్మార్ ఎస్ఎల్‌బిసి కోట్‌పల్లివాగు ఆధునీకరణ నారా యణపేట్ కొడంగల్ ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షను నిర్వహించారు.

# చైర్మన్ల నియామకం

>> నామినేటెడ్ పదవులకు దరఖాస్తు చేసుకున్నారు. పార్టీలోమరికొన్ని కార్పొరేషన్లకు చైర్మన్లను మార్చాలనే డిమాండ్లు కూడా వచ్చాయి. ఎట్టకేలకు 35 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకానికి సంబంధించి తిరిగి సోమవారంనాడు రేవంత్ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. సాయంత్రం పలువురు చైర్మన్లు బాధ్యతలు కూడా స్వీకరించారు.

**నామినేటెడ్ పదవులు పొందిన వారు వీరే...**

| | |
|---|---|
| విత్తనాభివృద్ధి సంస్థ | -అన్వేష్‌రెడ్డి, |
| ఆగ్రోస్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ | -కాసుల బాలరాజు |
| ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ | - జంగా రాఘవరెడ్డి, |
| రాష్ట్ర సహకార సంఘం | - మానాల మోహన్‌రెడ్డి |
| గిడ్డంగుల సంస్థ | -రాయల నాగేశ్వరరావు |
| ముదిరాజ్ కార్పొరేషన్ | - జ్ఞానేశ్వర్ ముదిరాజ్ |
| మత్స్యకార సహకార సమాఖ్య | - మెట్టు సాయికుమార్ |
| గ్రంథాలయ పరిషత్ | - రియాజ్ |
| అటవీ అభివృద్ధి సంస్థ | - పోదెం వీరయ్య |
| ఆర్యవైశ్య కార్పొరేషన్ | - కాల్వ సుజాత |
| పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ | - ఆర్. గురునాథ్‌రెడ్డి |
| సెట్విన్ | -ఎన్. గిరిధర్‌రెడ్డి |
| కనీస వేతనాల సలహా బోర్డు | - జనక్ ప్రసాద్ |
| నీటిపారుదల అభివృద్ధి సంస్థ | -ఎం. విజయ్‌బాబు |
| హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ | -నాయుడు సత్యన్నారాయణ |
| రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ | - అనిల్ ఎరావత్ |
| ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ | - టి. నిర్మలా జగ్గారెడ్డి |
| వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ | - అనితా ప్రకాశ్‌రెడ్డి |
| సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ | -మన్నె సతీష్‌కుమార్ |
| పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ | - చల్లా నరసింహారెడ్డి |
| శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ | -కె. నరేందర్‌రెడ్డి |
| కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ | -ఇ. వెంకట్రామిరెడ్డి |
| రహదారి అభివృద్ధి సంస్థ | - మల్‌రెడ్డి రామిరెడ్డి |
| పర్యాటక అభివృద్ధి సంస్థ | - పటేల్ రమేశ్‌రెడ్డి |
| తెలంగాణ ఫుడ్స్ | -ఎం.ఎ. ఫహీమ్ |
| మహిళా సహకార అభివృద్ధి సంస్థ | - బండ్రు శోభారాణి |
| వికలాంగుల కార్పొరేషన్ | - ఎం వీరయ్య |
| స్పోర్ట్స్ అథారిటీ | -కె.శివసేనారెడ్డి |
| సంగీత నాట్య అకాడమీ | -అలేఖ్య పుంజాల |
| ఎస్సీ కార్పొరేషన్ | - ఎన్ ప్రీతం |
| బిసి కార్పొరేషన్ | - నూతి శ్రీకాంత్ |
| ఎస్టీ కార్పొరేషన్ | - బెల్లయ్య నాయక్ |
| గిరిజన కార్పొరేషన్ | - కొట్నాక తిరుపతి, |
| ఎంబిసి కార్పొరేషన్ | - జెరిపేట జైపాల్ |
| మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ | - ఎం.ఎ జబ్బార్ |



సోమవారం భువనేశ్వర్‌లోని ఉదయగిరి గుహలను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

# మీ ఇంటికి రండి..

>> ప్రధానమంత్రిగా చేయాలనే లక్ష్యం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డికి ఉండేదని గుర్తుచేసుకున్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయన రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ఉందని తన మనసులోని భావాలను వ్యక్తికరించారని రేవంత్ వివరించారు. దేశంలో సంక్షేమం అంటే వైఎస్ఆర్ అని మాత్రమే గుర్తుకు వచ్చేలా ప్రతి లబ్దిదారునికి సంతృప్తికలిగేలా ఆయన అమలు చేశారని కొనియాడారు. మూసి అభివృదిదన మెట్రోరైలు, హైదరాబాద్‌లో శాంతి,భద్రతలు కాపాడటంలో వైఎస్ఆర్ మాకు స్ఫూర్తిని ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రకు స్ఫూర్తి వైఎస్ఆర్ అని ఆయన అన్నారు. వైఎస్ఆర్ చేవెళ్ళనుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రచేశారని ఆయన జయంతి సందర్భంగా 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతికార్యకర్తకు గుర్తింపు,ప్రాధాన్యత ఇవ్వాలనే స్ఫూర్తికూడా నాకు వైఎస్ఆర్ నుంచి వచ్చిందని అన్నారు. టి కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ వైఎస్ఆర్ లాంటి గొప్పమనిషి చూడలేమని ప్రజల గుండెళ్ళలో ఆయన సంక్షేమం అభివృద్ధితో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజలు కోరుకునే వైఎస్ పాలన మళ్ళీ రేవంత్‌రెడ్డి పాలనలో అనుభవిస్తున్నారని అన్నారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ అతితక్కువ సమయంలోనే గొప్ప పనులు చేసి కోట్ల మంది ప్రజల మనస్సు ను వైఎస్ఆర్ దోచుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ ఆలోచనవిధానలతో ఈరాష్ట్రంను ముందుకు తీసుకొని వెళ్ళుతామని ఆయన తెలిపారు. జలయజ్ఞం ద్వారా వ్యవసాయానికి నీరందించారని గుర్తుచేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించిన వ్యక్తి వైఎస్ అని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం ఆయనకు రెండు కళ్ళుగా ఉండేవని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా మేమున్నామని పేదలకు భరోసా నింపిన వ్యక్తి వైఎస్ అని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై చరగని సంతకం వైఎస్‌ది అని ఆయన తెలిపారు. రాబోయే రెండు దశాబ్దాలు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండివైఎస్ఆర్ మాడల్ పాలన చేసి ప్రజలను అభివృద్ధి దిశవైపు తీసుకెళ్ళుతామని ధీమా వ్యక్తంచేశారు. ప్రజపాలన కోసం కాంగ్రెస్ వీడిన వారంత మళ్ళీపార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ అభిమానులు అంతా కాంగ్రెస్‌లో చేరాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి పనిచేస్తామని ఆగస్టు 15లోగా రైతురుణమాఫీ చేస్తామని భట్టి మరోమారు ప్రకటించారు. మధ్యాహ్నం బేగంపేట ఏయిర్‌పోర్టు నుంచి విజయవాడకు వైఎస్ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భట్టి,పొంగులేటి శ్రీనివాసరెడద్ది పొన్నం ప్రభాకర్, దీపాదాస్‌మున్షీవెళ్ళారు.

# 'నీట్' లీకేజి నిజమే..

>> మాట వాస్తవమేనని కోర్టు ప్రకటించింది. అయితే ఇది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని నీట్ రీటెస్ట్‌ను తాము చివరి అవకాశంగా మాత్రమే పరిగణిస్తామని స్పష్టంచేసింది. నీట్ యుజి ప్రశ్నాపత్రం లీకుఅవకతవకలు అక్రమాలు జరిగాయని పరీక్షనుర ద్దుచేయాలని సుప్రీంకోర్టులో ఇప్పటివరకూ 38 పిటిషన్లు దాఖఅయ్యాయి. సుప్రీం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణచేపట్టింద.ఇ నీట్‌ప్రశ్నాపత్రి లీకైన అంశం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీటెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నాపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తిచేసారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలనిచెపుతాం. కానీ రీటెస్ట్‌కు ఆదేశించేముందు లీకైన పేపర్ ఎంతమందికిచేరిందో తేలాలని ధర్మాసనం వ్యాఖ్యలుచేసింది. పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారని కానీ అది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని అందువల్ల లీక్ ఎలా జరిగిందనేది ముందు తెలుసుకోవాలని, ఎంతమందికి ఈ లీక్‌పేపర్ చేరిందో గుర్తించారా లేక ఎలా చేరిందో తెలుసుకున్నారా అని ప్రశ్నలు సంధించింది. ఎంతమంది విద్యార్థులఫలితాలను నిలిపివేసారన్నది సమాధానాలు కావాలని, వీటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తుజరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించినతర్వాతనే దీనిపై తీర్పు చెపుతామని వెల్లడించింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదికఅ ందించాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నాపత్రం తొలిసారి లీకైందన్న అంశాన్ని కూడా ఎప్పుడు లీక్ అయిందో వివరించాలని ఆదేశించింది. ఈ ఏడాదిమే 5వ తేదీ దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని, ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈక్రమంలోనే సుప్రీం ఆదేశాలమేరకుగ్రేస్‌మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీపరీక్షనిర్వహించి సవరించిననీట్ ర్యాంకుల జాబితాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదలచేసింది. తాజా పరిణామాల్లో కౌన్సె లింగ్‌ను వాయిదావేసింది.

# సత్వరమే 'స్కిల్ వర్సిటీ'

>> ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బి తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటి వరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులు ఉండాలి,ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని,వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో,కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతి ఐదు రోజుకోసారి సమావేశం కావాలని సిఎం వారికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనవర్సిటీని ఏర్పాటు చేయాలా? ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా? మరేదైనా విధానం అనుసరించాలా? అనేది కూడా పరిశీలించాలని అధికారులను సిఎం ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అసవరమైన ప్రతిపాదనలు,ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని సిఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టమెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం,సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి,ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి,డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ సతీష్‌రెడ్డి, భారత్ బయోటెక్ హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు 20 నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.



సోమవారం ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న గౌలా నది

# 16లోగా అఫిడవిట్లు దాఖలు చేయండి

>> పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం వంటి అంశాలను అఫిడవిట్ల రూపంలో ఇవ్వాలని జస్టిస్ కోరారు. పంపుహౌజ్‌లు మునిగినప్పుడు ఉత్పన్నమైన పరిస్థితులు కూడా వారిని నుంచి విచారణ సందర్భంగా తెలుసుకున్నారు. పంపుహౌజ్‌లు మునగడానికి గల కారణాలు భవిష్యత్‌లో వాటిని మునగకుండా ఏదైనా పకడ్బంది నిర్ణయం తీసుకున్నారా తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు దానికి బాధ్యులు ఎవరు అనే అంశాన్ని కూడా ఆయన ఇంజనీర్లను నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లను అడిగారు. పంపులు తయారించిన బిహెచ్‌ఇఎల్ ఈ వర్క్ఆర్డర్ తీసుకున్న సందర్భంగా చేసిన ఆర్థిక లావాదావిలు ఇతర క్విడ్‌కోప్రో వంటి అంశాలపై కూడ జస్టిస్ దృష్టిని సారించినది. కాళేశ్వరం అన్ని ఫైల్స్ రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని కమీషన్ ఆదేశించింది. రెండు వారాలు దీనికి గడువు కూడా పెట్టింది. అఫిడవిట్ల పరిశీలన తరువాత సాక్ష్యాల నమోదు తరువాత బహిరంగ విచారణ చేపట్టాలని నిర్ణయించారు.

# 'విద్య'పై ప్రత్యేక శ్రద్ధ

>> గత ప్రభుత్వం మరిచిపోయింది. టెట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. మే,జూన్ నెలల్లో టెట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. ఇక ఉంచి ప్రతి ఏటా జూన్,డిసెంబర్ నెలల్లో టెట్ నిర్వహిస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

గత ప్రభుత్వం విద్యాశాఖకు సంబంధించి రూ.వందల కోట్ల బకాయిలను పెట్టింది. మధ్యాహ్న భోజన బిల్లులకు సంబంధించి గత రూ.50 కోట్లు బకాయిలు పెట్టగా, వాటిని తమ ప్రజా ప్రభుత్వం విడుదల చేసింది. తర్వాత మరో రూ.50.45 కోట్ల చెల్లింపులను ప్రభుత్వం చెల్లించింది. ఇంకో రూ.52.07 కోట్లు త్వరలోనే విడుదల చేయనున్నారు. కోడిగుడ్ల బిల్లుల బకాయిల చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.13.82 కోట్లను జిల్లా విద్యాశాఖా అధికారులకు విడుదల చేసింది. మరో రూ.8.48 కోట్లు త్వరలోనే విడుదల చేయనుంది. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున జూన్ నెల వరకు చెల్లింపులు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా చెల్లించే రూ.2వేలకు సంబంధించిన బకాయిలలో సుమారు 80 శాతం చెల్లింపులు పూర్తయ్యాయి. గత ప్రభుత్వం ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే ఎన్నికల లబ్ధికోసం హడావుడిగా సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆ పథకానికి పడిన బకాయిలు రూ.3.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.సర్వశిక్షా అభియాన్‌లో ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్ల జీతాలు అందరి ఉద్యోగులతో సమానంగా జూన్ నెల వరకు ప్రభుత్వం చెల్లించింది. ఆధునిక పరిశ్రమల అవసరాలు తీర్చిదిద్దేవిధంగా ఐటీఐలను ఆధునీకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని 65 ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా(ఏటీసి) తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందుకోసం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో (టిటిఎల్) రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం(ఎంఒయు) కుదుర్చుకుంది. ఐటిఐలను ఏటీసీలుగా మార్చడంతో పాటు ఆధునిక కోర్సుల్లో శిక్షణకు అవసరమయ్యే పరికరాలు,శిక్షకులను టిటిఎల్ సమకూర్చనుంది. ఇందుకు టిటిఎల్ రూ.2015 కోట్లు వ్యయం చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.307.96 కోట్లు వ్యయం చేయనుంది. పరిశ్రమలు 4.0 అవసరాలకు తగిన నిపుణలను ఈ ఏటీసీలు అందివ్వనున్నాయి. ఫలితంగా వచ్చే పదేళ్లలో ఏటీసీల నుంచి 4.70 లక్షల మంది వృత్తి నిపుణలు బయటకు రానున్నారు. దేశవిదేశాల్లో నిపుణుల కొరతను తీర్చదిద్దనున్నారు. ముఖ్యమంత్రి ముందు చూపునకు ఏటీసీలు నిదర్శనం.ఏటీసీలకే పరిమితం కాకుండా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. మరో 15 రోజుల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,దాని పరిధిలోని కోర్సులు అన్నింటిపై స్పష్టత రానుంది. ఇలా ప్రాథమిక విద్యపైనే కాకుండా సాంకేతిక,ఉన్నత విద్యపైన ముఖ్యమంత్రి తనదైన ముద్ర వేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ ఉ.6.09
ఆశ్లేష ఉ.7.52
వర్జ్యం రా.9.03-10.48
దు.ఉ.8.24-9.16, 2) రా.12.09-1.01
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.40-6.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపు తారు.

**సింహం:** పనులలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**తుల :** ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల కలయిక. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం:** దూరపు బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించు కొంటారు. నూతన ఉదోగావకాశాలు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** ముఖ్యమైన పనులు నెమ్మదిగా సాగుతాయి. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. బంధువుల నుండి శుభవార్తలు.

**మీనం :** ప్రముఖుల కలయిక. సంఘంలో గౌరవం. విందు, వినో దాలు శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నెగ్గిన హేమంత్ సోరెన్!

>> సమయంలో విపక్షాలు వాకౌట్ చేశాయి. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలై హేమంత్.. 5 నెలల తర్వాత నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ఆ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటిముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. అనంతరం చంపయీ రాజీనామా చేయడంతో, హేమంత్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. తర్వాత ఆయన అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. అధికార కూటమిలో జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడి భాగస్వామ్య పక్షాలు ఉన్నాయి. విపక్ష కూటమికి 30 మంది సభ్యులున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పలువురు ఎమ్మెల్యేలు ఎంపీ స్థానాలకు పోటీ చేయడంతో అసెంబ్లీ సంఖ్యాబలం 76కు పడిపోయింది. దాంతో మెజార్టీ మార్కు 39ని దాటి, సోరెన్‌కు అనుకూలంగా 45 ఓట్లు వచ్చాయి. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇకకేబినెట్ విస్తరణలో భాగంగా మాజీ సీఎం చంపైసోరెన్‌కు మంత్రివర్గంలో స్థానం లభించింది. మరో పదిమంది జెఎంఎం ఆధ్వర్యంలోనికూటమి ఎమ్మెల్యేలు మంత్రులుగా మళ్లీప్రమాణస్వీకారంచేసారు. జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అందరిచేత ప్రమాణాలుచేయించారు.

# 22 నుంచి ఎపి అసెంబ్లీ!

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఆర్థిక ప్రణాళిక సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆరంభమవుతాయంటున్నారు.పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఆర్థిక శాఖ కసరత్తు చేస్తుంది.అయితే ఇది సాధ్యమయ్యేటట్లు కన్పించడం లేదు.ఈ క్రమంలో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయి ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెట్టబడం కష్టం కాబట్టి ఓటాన్ అకౌంట్ మరో నాలుగు నెలలు పాటు కొనసాగేలా ఆర్డినెన్స్ తేవాలని ఆర్థికశాఖ భావిస్తోన్నట్లు సమాచారం. కొంచెం ఆర్థిక వెసులు బాటు వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుంది.వాటిపై స్పష్టత వచ్చిన తరువాత సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనలో ఆర్థిక శాఖ ఉందంటున్నరు.ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:08/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NE 707712
2nd Prize Rs.1000000/- 367894
3rd Prize Rs.7000/- 44766
4th Prize Rs.3500/-
20759 29263 32591 54821 68425
74575 81482 91873 92146 98049
5th Prize Rs.200/-
2757 3842 3920 5262 5636
5926 6227 7723 9641 9695
6th Prize Rs.100/-
0051 1701 3056 3997 4788
6154 7239 8272 8832 9048
7th Prize Rs.50/-
002 116 217 379 413
562 630 707 823 965
8st Prize Rs.100000/- 707712
9st Prize Rs. 50000/- 07712
10st Prize Rs. 30000/- 7712
11st Prize Rs. 1000/- 712
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SH 138758
2nd Prize Rs.1000000/- 794219
3rd Prize Rs.7000/- 85662
4th Prize Rs.3500/-
07832 08195 14498 24952 37122
43246 46724 52660 58491 77899
5th Prize Rs.200/-
0643 1248 4015 6176 7452
7804 9024 9121 9392 9890
6th Prize Rs.100/-
0007 0011 0518 0594 1584
4987 5807 5924 7290 7436
7th Prize Rs.50/-
008 178 297 375 418
596 627 760 895 976
8st Prize Rs.100000/- 138758
9st Prize Rs. 50000/- 38758
10st Prize Rs. 30000/- 8758
11st Prize Rs. 1000/- 758
12st Prize Rs. 100/- 58
13st Prize Rs. 10/- 8

DrawDate on:08/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LD 502072
2nd Prize Rs.1000000/- 342103
3rd Prize Rs.7000/- 19109
4th Prize Rs.3500/-
03686 26069 43169 45784 54672
55218 87044 94926 95092 97656
5th Prize Rs.200/-
0416 0583 1778 2285 2640
4785 5736 6180 6733 9232
6th Prize Rs.100/-
2132 2413 3583 4610 6721
6745 7258 8435 8737 9840
7th Prize Rs.50/-
016 147 284 302 424
524 653 759 831 950
8st Prize Rs.100000/- 502072
9st Prize Rs. 50000/- 02072
10st Prize Rs. 30000/- 2072
11st Prize Rs. 1000/- 072
12st Prize Rs. 100/- 72
13st Prize Rs. 10/- 2

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 423147
2nd Prize Rs.1000000/- 261661
3rd Prize Rs.7000/- 59899
4th Prize Rs.3500/-
01240 08393 12304 21605 42087
49080 78022 81136 93767 97895
5th Prize Rs.200/-
0120 0677 1559 4235 5062
6294 6629 6898 9634 9998
6th Prize Rs.100/-
1287 2456 2754 3615 5180
7380 7554 9021 9332 9570
7th Prize Rs.50/-
020 181 242 357 448
584 604 793 863 954
8st Prize Rs.100000/- 423147
9st Prize Rs. 50000/- 23147
10st Prize Rs. 30000/- 3147
11st Prize Rs. 1000/- 147
12st Prize Rs. 100/- 47
13st Prize Rs. 10/- 7

DrawDate on:08/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- AC 316217
2nd Prize Rs.1000000/- 613348
3rd Prize Rs.7000/- 39530
4th Prize Rs.3500/-
03996 07073 45729 49922 58350
59377 64360 69438 95876 96024
5th Prize Rs.200/-
0945 0975 1823 3821 4773
5077 6053 8087 8174 9318
6th Prize Rs.100/-
1315 1415 1532 2232 2872
5653 6261 6774 8274 9089
7th Prize Rs.50/-
008 167 228 391 400
598 631 768 811 931
8st Prize Rs.100000/- 316217
9st Prize Rs. 50000/- 16217
10st Prize Rs. 30000/- 6217
11st Prize Rs. 1000/- 217
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- EK 279581
2nd Prize Rs.1000000/- 155745
3rd Prize Rs.7000/- 41215
4th Prize Rs.3500/-
00944 15149 20633 26098 52133
54490 60454 68029 76138 98506
5th Prize Rs.200/-
0069 4218 4637 5171 5421
6293 6822 7256 8553 9283
6th Prize Rs.100/-
1161 1464 1778 1937 2639
2838 3690 5677 5959 8239
7th Prize Rs.50/-
062 145 297 323 427
599 658 793 879 987
8st Prize Rs.100000/- 279581
9st Prize Rs. 50000/- 79581
10st Prize Rs. 30000/- 9581
11st Prize Rs. 1000/- 581
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:08/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 985535
2nd Prize Rs.7000/- 62666
3rd Prize Rs.3500/-
06935 15851 35370 56145 62228
72930 74547 75812 81193 98945
4th Prize Rs.200/-
0951 2333 2708 4108 5506
5900 6781 6912 7771 9832
5th Prize Rs.100/-
1730 2024 3026 5747 8015
8251 8337 8444 9416 9704
6th Prize Rs.50/-
007 186 202 364 414
557 664 752 858 922

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 833416
2nd Prize Rs.7000/- 24341
3rd Prize Rs.3500/-
11265 24631 59597 61835 62514
62809 70511 78572 90618 92951
4th Prize Rs.200/-
2647 3156 3638 4185 4326
4917 7134 7624 9486 9516
5th Prize Rs.100/-
0174 1708 2224 2720 6713
7853 8016 9363 9524 9845
6th Prize Rs.50/-
062 175 229 365 477
573 672 799 802 905

DrawDate on:08/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 754848
2nd Prize Rs.7000/- 42627
3rd Prize Rs.3500/-
21653 23054 31302 54571 63024
72305 78043 80774 81788 82942
4th Prize Rs.200/-
1539 1561 2094 4265 4797
5207 5407 6679 7413 8269
5th Prize Rs.100/-
0589 0673 1055 2930 3343
3595 3714 5626 8906 9654
6th Prize Rs.50/-
035 112 215 344 463
522 622 768 819 912

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 483432
2nd Prize Rs.7000/- 64734
3rd Prize Rs.3500/-
12686 25065 25132 25681 37500
49037 81669 83864 90611 98105
4th Prize Rs.200/-
0819 1642 3127 3135 3830
6230 7180 8631 8965 9486
5th Prize Rs.100/-
0250 0511 0749 4163 5143
7122 7235 8752 8776 9015
6th Prize Rs.50/-
048 102 206 384 425
591 671 700 897 988

DrawDate on:08/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 824627
2nd Prize Rs.7000/- 13723
3rd Prize Rs.3500/-
24318 35172 46611 46779 57326
68363 79778 81701 81870 92693
4th Prize Rs.200/-
1425 2465 2550 4270 4298
5217 5475 7101 7511 7606
5th Prize Rs.100/-
1836 2088 3641 4165 4962
5451 6133 7396 8775 8984
6th Prize Rs.50/-
049 169 260 313 450
543 695 776 818 989

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 178121
2nd Prize Rs.7000/- 89517
3rd Prize Rs.3500/-
12608 23846 34953 45581 45706
56854 67996 78697 89718 91759
4th Prize Rs.200/-
3562 4073 4155 4182 4388
5313 5492 6316 7331 8915
5th Prize Rs.100/-
0088 1328 2122 2468 2732
2916 4990 5218 5311 6101
6th Prize Rs.50/-
025 158 278 390 431
521 624 744 827 934

# ధన్వంతరి ఫౌండేషన్ సంస్థ గోల్‌మాల్‌పై విచారణ

## ఆ సంస్థ ఆస్తులను జప్తు చేస్తాం.. బాధితులకు న్యాయం చేస్తాం

### సిసిఎస్ డిసిపి శ్వేత వెల్లడి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** బ్రాహ్మణ సామాజిక వర్గంలో బీద, మధ్య తరగతి వారిని టార్గెట్ చేసుకుని అధిక వడ్డీ, తక్కువ ధరకు భూముల కొనుగోలు పేరిట 514 కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తేసిన ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ (డిఎఫ్ఐ) సంస్థ గోల్‌మాల్ వ్యవహారాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని సిసిఎస్ డిసిపి ఎన్.శ్వేత తెలిపారు. ఈ కేసులో విచారణ పారదర్శకంగా జరుగుతోందని, బాధితులకు న్యాయం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. బషీర్‌బాగ్‌లోని సిసి ఎస్ కార్యాలయంలో సోమవారం ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ బాధితులతో శ్వేత మాట్లాడారు. ఈ సందర్భంగా బాధితులు మొదట ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ తమను ఎలా మోసం చేసిందని డిసిపికి వివరించారు. ఈ సంస్థ అధిపతి అయిన డాక్టర్ పి. కమలాకర్ శర్మతో పా టు ఆయన సహచరులు తమ చేత అధిక వడ్డీ ఆశచూపి ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థలో తక్కువ ధరకు భూముల కొనుగోలు పేరిట పెట్టుబడులు పెట్టిం చడంతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయించారని వాపోయారు. తమను నిండా ముంచి 514 కోట్ల రూపాయలను ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ దోచుకుం దని వారు ఆవేదన చెందారు. కాగా బాధితుల గోడుపై స్పందించిన డిసిపి శ్వేత ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ మోసాలపై సిసిఎస్‌లోని ఆర్థిక నేరాల విభా గం ఇప్పటికే కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ సంస్థ ఛైర్మన్ కమలాకర్ శర్మను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఎసిపి స్థాయి అధికారి ఈ కేసును విచా రిస్తున్నారని, ఇప్పటి వరకు ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థకు అంబర్‌పేట్, అనకాపల్లి, అన్నవరం, సిద్దిపేట్, మిడ్జిల్‌లలో ఆసుపత్రులు వున్నాయని, దీంతో పాటు పలుచోట్ల 450 ఎకరాల పొలం వుందని, హైదరాబాద్‌లో ఖరీదైన ప్రాంతంలో మూడు వేల చదరపు గజాల స్థలం వుందని, వీటిలో కొన్నింటిని ఇప్పటికే జ ప్తు చేయగా మిగతా వాటిని కూడా జప్తు చేసేందుకు సర్కారుకు లేఖ రాశామని ఆమె తెలిపారు. డిపాజిటర్ల సంరక్షణ చట్టం కింద ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ ఆస్తులన్నింటిని జప్తు చేసి, వాటిని వేలం వేసి బాధితులకు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. దీంతో పాటు ఈ సంస్థకు సంబంధించి 30 బ్యాంకు ఖాతాలను జప్తు చేశామని ఆమె తెలిపారు. త్వరలోనే ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ బాధితులకు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ అధికారులు కూడా పాల్గొన్నారు.



ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ బాధితులతో మాట్లాడుతున్న సిసిఎస్ డిసిపి శ్వేత

## కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్, సిబిఐ ఛార్జిషీట్‌పై విచారణ వాయిదా

### ఢిల్లీ లిక్కర్ స్కాం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ ప్రత్యేక కోర్టులో సోమవారం కవిత వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కవిత దాఖలు చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌తో పాటు ఆమె పాత్రపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ విచారణను శుక్రవా రం నాటికి వాయిదా వేశారు. లిక్కర్ స్కాంలో బెయిల్ పొందేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత కొత్తగా సిబిఐ కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కవిత తరపున ఆమె న్యాయవాది సోమవారం మధ్యాహ్నం ఈ బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తూ తన వాదనలు వినిపించారు . లిక్కర్ స్కాంలో జూన్ ఏడవ తేదీన సిబిఐ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ల అనేక తప్పులు వున్నాయని, ఈ నేపథ్యంలో కవితకు వెంటనే డిఫాల్ట్ బెయిల్ మంజూ రు చేసి విడుదల చేయాలని ఆయన న్యాయమూర్తి కావేరి బవేజను కోరారు. ఇదే సమయంలో సిబిఐ రీఫైలింగ్ చేసిన ఛార్జిషీట్‌లోనూ తప్పిదాలున్నాయని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు.

నిర్ణీత వ్యవధిలో లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై విచారణను సిబిఐ, ఈడీ విభాగాలు విచారణను పూర్తి చేయలేక పోయాయని న్యాయవాది వాదించారు. సిఆర్‌పిసి 167 (2) ప్రకారం ఏదైనా ఒక కేసులో దర్యాప్తు సంస్థలు నిర్దిష్ట గడువులో విచారణ పూర్తిచేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయకుంటే నిందితులకు డిఫా ల్ట్ బెయిల్ పొందే హక్కు వుంటుందని ఆయన తెలిపారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి వచ్చే గురువారంలోగా పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సిబి ఐ అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. దీనిపై శుక్రవారం నాటికి విచార ణను వాయిదా వేశారు. ఇదే సమయంలో లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై సోమవారం నాడు విచారణ జరగాల్సి వుండగా ఇందులో తప్పులు వున్నాయని కవిత తరపు న్యాయవాది వాదించ డంతో దీనిపైనా న్యాయమూర్తి వి చారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

## భారత్ జోడో యాత్రకు వైఎస్ పాదయాత్ర స్ఫూర్తి

### వైఎస్సార్ వారసత్వం షర్మిల కొనసాగిస్తారని ఆశాభావం

### ఎక్స్ వేదికపై రాహుల్ విడియో సందేశం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** భారత్‌జోడో యాత్ర చేపట్టడానికి ఒకరకంగా స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర నాకుస్ఫూర్తి నిచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎక్స్‌వేదికపై అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఎక్స్‌వేదికపై రాహుల్ ట్వీట్ చేసినవీడియో సందేశం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బ్రతికిఉంటే ఆంధ్రప్రదేశ్ స్వరూపం మరోలా ఉండేదని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడం వల్లే రాష్ట్రప్రజలకు తీరని లోటు ఏర్పడిందని అన్నారు. వైఎస్‌ఆర్ వారసత్వంను షర్మిల కొనసాగిస్తుందని సమగ్ర ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలనే ఆయన ఆశయసాధకోసం ఆయన కూతురు షర్మిల కొనసాగిస్తుందని ఆశాభావంను వ్యక్తంచేశారు. ప్రజానికానికి కావాల్సి న అవసరాలను గుర్తించి వాటిని ఆచరణలో పెట్టే మంచి పాలనా నైపుణ్యం ఉన్న నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని రాహుల్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్,భారతదేశం ప్రజల అభ్యున్నతి సాధికారత పట్ల ఆయన అంకిత భావం,నిబద్ధత చాలామందికి మార్గదర్శకం అనిఆయన అన్నారు. వ్యక్తిగతంగాఆయన నుంచి చాలా నేర్చుకొన్నాననిఆయన తెలిపారు. ఎల్లప్పుడు ప్రజా జీవితానికి ప్రాధాన్యత ఇచ్చారని మహానాయకుడు అని అన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు తెలిపారు.

## నాకు మంత్రి పదవి పక్కా

### సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడాను

### మీడియాతో చిట్‌చాట్‌లో బీర్ల ఐలయ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 8:** తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలపగా ఆయన సానుకూలంగా స్పందించారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొనారు. గొల్ల కుర్మలకు మంత్రి పదవి ఇవ్వాలని సిఎం,డిప్యూటీ సిఎం,మిగతా మంత్రులను కూడా కలిశానిన చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారని,ఉత్తమ్,కోమటిరెడ్డి మంత్రులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఒక్కరు కూడా మంత్రులుగా లేరని, భువనగిరి పార్లమెంట్ పరిదిలో తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సోమవారం అసెంబ్లీలోని సిఎల్పీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తూ పలు విషయాలను పంచుకున్నారు. ఎన్నడూ గొల్లకుర్మలు లేకుండా మంత్రివర్గం లేదని, రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కుర్మలకు ప్రతినిధిగా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

మొదటిసారిగా గొల్లకుర్మలకు మంత్రివర్గంలో ఎవరూ లేరని ఆయన వెల్లడించారు. ఆంధ్రలో ముగ్గురికి మంత్రివర్గంలో ఛాన్స్ ఇచ్చారని, ఇక్కడ కూడా మంత్రివర్గంలో చోటు కల్పించడతో పాటు ఎమ్మెల్సీ,ఒక అడ్వయిజర్ పోస్ట్, ఐదు కార్పొరేషన్లు, పీసీసి చీఫ్ పోస్ట్, పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్, రెండు సిఎం పిఆర్‌ఓ పోస్టులు కావాలన్నారు. 50లక్షల పైచిలుకు జనాభా ఉన్న గొల్మకుర్లకు ప్రభుత్వంలో పద వులు ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరు వచ్చినా పార్టీలో చేర్చుకుంటామని బీర్ల ఐలయ్య చొప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు నమ్మకం ఉందని, కచ్చితంగా తనకు మంత్ర పదవి ఇస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రె స్‌ను ఆదుకున్నది గొల్ల కురుమలోనన్న ఐలయ్య,కెసిఆర్ గొర్లుబర్లు ఇస్తే ఒడగొట్టినట్లు వివరించారు.

## జగన్ ఆస్తుల కేసులో నిమ్మగడ్డ ప్రసాద్‌కు చుక్కెదురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 8:** జగన్ అక్రమాస్తుల కేసు నిందితుడు,పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ చార్జిషీట్ నిందితుల నుంచి నిమ్మగడ్డ ప్రసాద్‌ను తొలగించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ మేరకు ఆయన వేసిన క్వాష్ పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. కేసు నుంచి తొలగించాలంటూ కోరుతూ సిబిఐ కోర్టులో డిశ్చార్జి పిటీషన్ వేసుకోవడానికి అనుమతిచ్చింది. నిమ్మగడ్డ డిశ్చార్జి పిటీషన్ వేస్తే ఈ తీర్పునను పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని సిబిఐ కోర్టుకు హైకోర్టు సూచించింది

## 11 నుంచి డిఎస్సీ పరీక్షల హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

### 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు

### రెండు సెషన్‌లలో కొనసాగింపు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ-2024 పరీక్షలకి సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 11 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు పాఠశాల విద్య డైరక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న సాయంత్రం నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. డీఎస్సీ-2024 పరీక్షలను ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ డీఎస్ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహిస్తుండగా.. ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి.

20న ఎస్జిటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్,స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు.. ఈ నెల 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ,మరాఠీ పరీక్షలు, ఈ నెల 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. డీఎస్సీ పరీక్షల కోసం 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు ఈనెల 11 సాయంత్రం నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

## రేపు డిఇఇ సెట్-2024 పరీక్ష

### రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్‌లో నిర్వహణ

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐ. ఈడీ), డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే డీఈఈ సెట్-2024 పరీక్షను రేపు(బుధ వారం జులై 10న) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డీఈఈ సెట్-2024 కన్వీనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 బ్యాచ్‌కి సంబంధించి అడ్మిషన్లు తీసుకోవడానికి పరీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షను బుధవారం రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు తెలుగు మీడియం వారికి.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంగ్లీష్ మీడియంతోపాటు ఉర్దూ మీడియం వారికి పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థులను అనుమతించనున్నట్టు కన్వీనర్ స్పష్టం చేశారు. అలాగే పరీక్షకి 15 నిమిషాల ముందే గేట్లను మూసివేయనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జూన్ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించారు. డీఈఈ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు 17 సంవత్సరాలు పూర్తయి ఉండాలి. సూచించారు. రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో 2024-26 సంవత్సరాలకి సంబంధించిన కోర్సుల్లో చేరడానికి డీఈఈసెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.


IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, RANAGA REDDY DISTRICT AT: L.B. NAGAR
I.A.No. 702 OF 2023
IN
O.S.No. 1196 OF 2022

BETWEEN:
Sri V. Kota Reddy ...Petitioner/Plaintiff and
Sri Yelugani Papaiah & 5 others ...Respondents/Defendants

NOTICE

R-7. Sujatha Mukkavela, W/o. Bala Narasimha Mukkavela, aged about 49 years, R/o. 6-3-252/41-1, Erramanzil Colony, Panjagutta, Nampally, Hyderabad, Somajiguda, Hyderabad. (Proposed Respondent No.7)
R- 8. Murali goud,S/o. Laxmi Narayana, aged about 42 years, R/o. 12-2-707/V/73, Vombay colony, Gudimalkapurm, Mehidipatnam, Hyderabad. (Proposed Respondent No. 8)
R-9. Thunki Anuradha, W/o. Thunki Ramalimgam, aged about 40, R/o.2-2-100, Upparipally Santosh Nagar, Rajendranagar, Ranga Reddy District. (Proposed Respondent No. 9).

Please take notice that the petitioner/plaintiff filed a suit for specific **performance of the Memorandum of Understanding (Agreement of Sale) dated 27-11-2003** against the Respondents/ Defendants the Hon'ble court has posted said matter to 24.07.2024 for your appearance (i.e., proposed respondents No. 7, 8 & 9) Please appear at 10.30 am before the above mentioned Hon'ble court on 24.07.2024 either personally or through a counsel, failing to do so, the matter will be heard and decided in your absence.

//By order of the Hon'ble court //
**B. SHANKARAIAH, G. PEDDA BABU,**
#3-4-526/2, Barkatpura, Opp. Bank of Baroda, Hyderabad - 500 027.
Cell 9701453735

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, RANAGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.No. 849 OF 2023
IN
O.S.No. 1196 OF 2022

BETWEEN:
Sri V. Kota Reddy ...Petitioner/Plaintiff
and
Sri Yelugani Papaiah & 5 others ...Respondents/ Defendants

NOTICE

R-7. Sujatha Mukkavela, W/o. Bala Narasimha Mukkavela, aged about 49 years, R/o. 6-3-252/41-1, Erramanzil Colony, panjagutta, Nampally, Hyderabad, Somajiguda, Hyderabad. (Proposed Respondent No.7)
R- 8. Murali goud,S/o. LaxmiNarayana , aged about 42 years, R/o. 12-2-707/V /73, Vombay colony, Gudimalkapurm, Mehidipatnam, Hyderabad. Proposed Respondent No. 8)
R-9. Thunki Anuradha, W/o. Thunki Ramalimgam, aged about 40, R/o. 2-2-100, Upparipally Santosh Nagar, Rajendranagar, Ranga Reddy District. (Proposed Respondent No. 9)

Please take notice that the petitioner/plaintiff filed a suit for specific performance of the Memorandum of Understanding (Agreement of Sale) dated 27-11-2003 against the Respondents/Defendants the Hon'ble court has posted said matter to 24.07.2024 for your appearance (i.e., proposed respondents No. 7, 8 & 9) Please appear at 10.30 am before the above mentioned Hon'ble court on 24.07.2024 either personally or through a counsel, failing to do so, the matter will be heard and decided in your absence.

// By Order of the Hon'ble Court//
**B. SHANKARAIAH G. PEDDA BABU,**
#3-4-526/2, Barkatpura, Opp. Bank of Baroda, Hyderabad - 500 027.
Cell: 9701453735


## నేడు కాంగ్రెస్‌లోకి అలంపూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరులోని రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. 14 అసెంబ్లీ స్థానాలకు కేవలం రెండు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అయితే వారిలో ఇటీవలె గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే మిగిలిన అలంపూర్ ఒక్క ఎమ్మెల్యే విజయుడు సహా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి హస్తం గూటికి చేరనున్నట్లు తెలిసింది. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు,విద్యా, వైద్యం సమీక్షలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రానున్నారు. సమావేశం అనంతరం మహబూబ్‌నగర్‌లో పార్టీ ప్రధాన నాయకులతో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నారు. అయితే ఇదే సమావేశంలో ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు కూడా హస్తం గూటికి చేరనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే ఉమ్మడి పాలమూరులో బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది. గతంలో 2018లో ఉమ్మడి జిల్లాలో 13స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా ఒక్క కొల్లాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపొందారు. అయన కూడా కొంత కాలానికి బీఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ ఖాళీ అయిన పరిస్థితి నెలకొన్నది. అయితే ప్రస్తుతం కూడా అదే సీన్ రిపీట్ కానున్నట్లు తెలుస్తున్నది.

## పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికై శిక్షణకు వెళ్లని అభ్యర్థులకు మరో అవకాశం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికై శిక్షణకు వెళ్లలేని వారు, అనివా ర్యకారణాలతో శిక్షణను మానేసిన అభ్యర్థులకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. వీరందరికి ఈ నెల 22వ తేదీ నుంచి శిక్షణ మొదలు పెట్టనున్నట్లు పోలీసు శిక్షణా విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 500 మంది వరకు నిరుద్యోగులకు ప్రయోజనం కలిగే వీలుందని తెలుస్తోంది. పోలీసు కానిస్టేబుల్ కొలువులకు ఎం పికైన వారిలో పలువురు అనేక కారణాల వల్ల సర్కారు ప్రకటించిన తేదీలలో శిక్షణకు హాజరుకాలేక పోగా, మరికొందరు అనారోగ్యం, కుటుంబ కారణాల వల్ల శిక్షణ ను మధ్యలోనే మానేశారు. సర్కారు తీసుకున్న నిర్ణయం వీరందరికి మేలు చేకూరుస్తుంది.

## మావోయిస్టు నేత అరెస్ట్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గత రెండు నెలల నుండి మావోయిస్టు బావాజలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశం, సికాస పునర్నిర్మాణం కొరకు మావోయిస్టుపార్టీ సానుభూతి పరులు కోల్‌బెల్ట్ ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని దీనిపై పూర్తిస్థాయి విచారణ కొరకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎగ్గడి భాస్కర్ డిసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఈరోజు కొందరు వ్యక్తులు సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి రామకృష్ణాపూర్ ఏరియాలో తిరుగుతున్నారన్న సమాచారంతో సిఐ మంద మర్రి, ఎస్సై ఆర్‌కెపి, ఆర్‌కె-1 మెయిన్‌రోడ్డు ప్రాంతంలో పెట్రోలింగ్ చేయుచుండగా ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపిం చగా అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడి నుండి పారిపోతుండగా అతనిని ఆపి పట్టుకొని అతని వద్ద బ్యాగును చెక్ చేయగా ఆ బ్యాగులో మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్‌పోస్టర్స్, కరపత్రాలు బ్యాగులో ఉన్నాయి. వెంటనే మందమర్రి సిఐ, బెల్లంపల్లి ఏసిపికి సమాచారం ఇవ్వగా బెల్లంపల్లి ఏసిపి వచ్చి అతన్ని విచారించగా తన పేరు మహ్మద్ హుస్సేన్ అండ్ సుధాకర్ అండ్ రమాకాంత్ మావోయిస్టును అని నేను జమ్మికుంటకు చెందినవాడని చెప్పాడు.

## మాయమాటలతో బాలికను గర్భవతిని చేసిన కామాంధుడు

### పోలీసులను ఆశ్రయించిన బాధితురాలి కుటుంబసభ్యులు

**చంద్రుగొండ, జులై 8, ప్రభాతవార్త:** మండలంలోని దారుణం చోటుచేసుకుంది. మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఓ మైనర్ బాలికను గర్భవతిని చేసినట్లు విశ్వసనీయ సమాచారం. తల్లిదండ్రులు కూలిపనులు కోసం వెళ్తున్న సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై ఇంటి దగ్గరలో ఉన్న ఓ కామాంధుడు కన్నేసి ఇంట్లో జొరబడి మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి కామకోర్కెలు తీర్చుకోవడం కొన్ని నెలలుగా సాగుతున్నట్లు సమాచారం. కొన్ని రోజుల నుంచి ఆ బాలిక నీరసంగా ఉండటంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెల్లి వైద్య పరీక్షలు చేయించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతానికి బాలిక రెండు నెలలు గర్భం అంటూ వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురై బాలికను గట్టిగా నిలదీయగా వాళ్ల ఇంటికి దగ్గరలోని వారి సామాజిక వర్గానికి చెందిన సుమారు 25 ఏళ్ల పెళ్లికాని యువకుడు పేరును తెలుపుతూ తనకు మాయమాటలు చెప్పి బలవంతం పెట్టి మైనర్ తీరిన వెంటనే పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాతో శారీరకంగా కలిసినట్లు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. కుటుంబ సభ్యులకు కొందరు పెద్దల ద్వారా ఆ యువకుని, అతని తల్లిదండ్రులను అడిగినట్లు తెలుస్తుంది. ఆ యువకుడు ముఖం చాటేస్తే ఆమెకి నాకు ఎలాంటి సంబంధం లేదని అంటూ తెలపడంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసినట్లు మండలంలో బహిరంగంగానే కొందరు చర్చించుకుంటున్నారు.



## పదేళ్ల సహజీవనం తర్వాత అత్యాచారం ఏమిటి?

### మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు

**భోపాల్, జులై 8:** ఇష్టపూర్వకంగా స్వేచ్ఛగా పదేళ్లపాటు శారీరక సంబంధాన్ని కొనసాగించిన తర్వాత ఆమెను పెళ్లిచేసుకునేందుకు నిరాకరించ డంతో ఆ మహిళపెట్టిన అత్యాచారంకేసును మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన రీతిలో కొట్టివేసింది. పదేళ్లకుపైగా స్వేచ్ఛగా శారీరక సంబంధం కొనసాగించారని, పిటిషనర్‌పై అత్యాచారం కేసునమోదుచేయడం సమర్థనీయం కాదని కోర్టు స్పష్టంచేసింది. ఈ కేసు చట్టప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నట్లుగా ఉందని జస్టిస్ సంజయ్ ద్వివేది వ్యాఖ్యానించారు. ఈమేరకు పిటిషనర్‌పై కేసు కొట్టివేయాలంటూ జులై2న కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఐపిసి, సిఆర్‌పిసి 164 కింద ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఐపిసి సెక్షన్ 375 కింద రేప్‌కేసుగా పరిగణించలేమని ఈ కేసు విచారణ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు కనిపిస్తోందని జస్టిస్ సంజయ్ ద్వివేది అన్నారు. స్త్రీపురుషుడు ఇద్దరూ బాగా చదువుకున్న వ్యక్తులు అని ఏకాభిప్రాయంతో ఇద్దరూ పదేళ్లకుపైగా శారీరక సంబంధం కొనసాగించారని తేలిందని కోర్టు పేర్కొన్నది. పెళ్లిచేసుకోనని నిరాకరించడంతో ఇద్దరి మధ్య బంధం తెగిపోయిందని, పురుషుడిపై అత్యాచారం కేసునమోదుచేయడం సబబు కాదని కోర్టు వ్యాఖ్యానించింది. స్త్రీని బలవంతంగానైనా పెళ్లిచేసుకోవాల్సిందేనంటూ కూడా పురుషుడిపై కేసుపెట్టలేమని ఐపిసి సెక్షన్ 366 స్పష్టంచేసిందని కోర్టు తెలిపింది. అందువల్ల పురుషుడిపై తర్వాత కాలంలో ఐపిసి సెక్షన్ 366 కింద పెట్టిన కేసును కూడా రద్దు చేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత తనిఖీలకు ఫ్లయింగ్ స్క్వాడ్

### మహిళా, శిశు సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో క్వాలిటీ చెకింగ్ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. సచివాలయంలో సోమవారం జరిగిన



సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత లేని సరుకులు, గుడ్లను తీసుకోకుండా వెనక్కి పంపించాలని స్పష్టం చేశారు. లేని పక్షంలో సంబధిత అంగన్వాడీ కార్యకర్తను, స్థానిక అధికారులను బాధ్యులను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు నాసి రకం గుడ్లు సరఫరా అవుతున్నాయనే వార్తల నేపథ్యంలో వాటిపై నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత లేని గుడ్లు పంపిణీ చేయడం వల్ల వాటిని తిన్న చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఈనేపథ్యంలో అంగన్వాడీలకు నాణ్యమైన ఆహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంగ న్వాడీ కేంద్రాలకు వస్తువుల సరఫరాకు సంబంధించి కాం ట్రాక్టులను గత ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించడం వల్ల కొందరు కాంట్రాక్టర్లు ఇష్టాను సారంగా వ్యవహరి స్తున్నారన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీలకు సరుకులు, గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ల గడువును తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలియచేశారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.

OA. No.895 of 2023

Between: Kotak Mahindra Bank Ltd. ...Applicant
And
Mr. M Nageshwara Rao & Ors ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**4. Mr. Manchal Vashmi Krishna,** Aged Major, Occ: Business, R/o. Flat No.501 & 502, 4th Floor, Akshat Residency, Plot No.32, H.No.10-2-28, West Maredpally, Secunderabad-500026. **(Defendant No.4)**
**5. Mr. M Mohan Krishna,** Aged Major, Occ: Business, R/o. Flat No.501 & 502, 4th Floor, Akshat Residency, Plot No.32, H.No.10-2-28, West Maredpally, Secunderabad-500026. **(Defendant No.5)**

Please take the summons in the abvoe **O.A. No.895/2023** filed by the applicant for recovery of money of **Rs.58,42,365.25** against you. The **Hon'ble Tribunal** ordered summons to you by way of paper publication and posted the matter to **07.08.2024.**
In accordance with Sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under.
**(i)** To show cause within **thirty days** of the service of summons as to why relief prayed for should not be granted;
**(ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
**(iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application pending hearing and disposal of of the application for attachment or properties.
**(iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is crated and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
**(v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assests.
You are hereby required to show cause on **07.08.2024 at 10.30 A.M.** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 5th day of July, 2024.**
(By order of the Court)
Singature of the Officer Authorized to issue summons

వార్త

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండటం అదృష్టం. అసలుస్నేహితులు అవసరం రాకపోవడం ఇంకా అదృష్టం.

-ఆస్కార్ వైల్డ్

# విషసంస్కృతుల విలయం

ఆటపాటల్లో, సాంకేతిక వైద్యవిద్యతోపాటు అన్ని రంగాల్లోనూ భారత్ యువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి ప్రపంచంలోనే తమ కంటూ ఒకస్థానాన్ని ఏర్పర్చుకుంటున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇటీవల బయటపడుతున్న మద్యం, మాదకద్రవ్యాలతో జరుగుతున్న అనర్థాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నా ఈ మహమ్మారి అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవై యేళ్లలోపు పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. పాలకులు ఉక్కుపాదంతో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని, వినియోగాన్ని అణచి వేస్తామని అరిచికేకలు పెడుతున్నా, హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి మాదకద్రవ్యాల్లో తిరుగులేని పోరాటం చేస్తామని ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని ఎన్నోసార్లు హెచ్చరికలు చేశారు. హైదరాబాద్ నగరంలో శనివారం రాత్రి ఐటి కారిడార్ పరిధిలోని కాజాగూడలో పోలీసులు జరిపిన దాడుల్లో రెండు డజన్ల మందికిపైగా డ్రగ్స్ సేవించినట్లు బయటపడింది. ఇటీవల కాలంలో దేశంలోని అనేక నగరాలతోపాటు హైదరాబాద్‌లో కూడా 'సైకడలిక్ పార్టీ' అంటూ కొత్తరకం విన్యాసాలకు శ్రీకారం చుట్టారు. ఈ పార్టీల కోసం ఆన్‌లైన్ సోషల్ మీడియా వేదికగా ప్రచారంచేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. అం దులో భాగంగా శనివారంరాత్రి జరిగిన పార్టీలో పాల్గొన్న యాభైఐదు మందికి పరీక్షలు నిర్వహించగా అందులో ఇరవైఐదు మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో వారందరిని అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులు అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయనున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా పట్టుబడటం మొదటిదికాదు చివరిది కూడా కాకపోవచ్చు. భారతదేశంలో పట్టుబడుతున్న సరఫరాల వెనుక ముఖ్యంగా నైజీరియా వంటి ఆఫ్రికా దేశాల పాత్రఉంది. గతంలో హైదరాబాద్‌లో పట్టుబడిన వ్యవహారంలో కీలకసూత్రధారి నైజీరియా నుంచి వచ్చి భారత్‌లో ఉంటున్న పేరుమోసిన అంతర్జాతీయ స్మగ్లర్ టోనీ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. గోవాలో లక్షలాది రూపాయల విలువైన ఎండిఎంఎ మత్తుపదార్థాలతో ఒక నైజీరియన్ పట్టుబడ్డాడు. వీసాగడువు ముగిసిన తర్వాత కూడా భారత్‌లో తిష్టవేస్తున్నవారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయి. టోనీ విషయంలో కూడా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం మూడు నెలల వీసాతో భారత్‌కు వచ్చిన టోనీ తొమ్మిదేళ్లకుపైగా దేశంలో ఉన్నా పట్టించుకోలేదు, పసికట్టలేకపోయారు. అంతేకాదు తెలంగాణ సహకార బ్యాంకులో దాదాపు రెండు కోట్ల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా దోచుకున్న నైజీరియన్ ముఠా రెండేళ్లుగా హైదరాబాద్‌లో మకాంవేసినా కనుగొనలేకపోయారు. అంతకుముందు హైదరాబాద్ పోలీసులకు పట్టుబడిన క్లెమిట్ ఎగ్గిల్ కూడా నైజీరియన్ వాసుడే. మొత్తంమీద మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో చాపకింద నీరులా విస్తరిస్తున్నది. గంజాయి సాగు యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాలతోపాటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, తదితర జిల్లాల్లో గంజాయి సాగు విస్తారంగానే జరుగుతున్నది. గతంలో కొకైన్, బ్రౌన్‌షుగర్, చరస్‌వంటి మాదకద్రవ్యాల వినియోగం చాలా పరిమితంగా ఉండేది. ఎక్కడో మూలనో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జైళ్లలోనే తమ జీవితం మగ్గిపోవాల్సి ఉందన్నట్లుగా భయపడేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు లేవు. పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో లొసుగులతో తప్పించుకోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహంప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు. మొత్తం ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవల కాలంలో ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న అన్నెంపున్నెం ఎరుగని విద్యార్థులను కూడా ఒక పథకం ప్రకారం ఈ విషవలయంలో దించుతున్నారు. తమ పెట్టుబడులకు రెట్టింపుస్థాయిలో లాభాలు రాబట్టేందుకు కొన్ని నక్షత్ర హోటళ్లు, క్లబ్‌లు, పబ్బుల యాజమాన్యాలు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. దీనికితోడు ఈ పబ్బులకు వెళ్లడం, నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగిపోతున్నారు. ఈ విషవ్యాపారం తల్లిదండ్రుల కలలనే కాదు దేశభవిష్యత్తును కూడా ప్రశ్నార్థకం చేస్తుంది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఆదాయమే లక్ష్యంగా ఆలోచించకుండా పెరుగుతున్న విషసంస్కృతిలో సమిధలైపోతున్న యువతగూర్చి మనసుపెట్టి ఆలోచించాలి.

> విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.
>
> డబ్ల్యు ఎమర్సన్



> సజ్జనుడి జీవితం ఎలా ఉత్తమమవుతుందీ అంటే ప్రేమతో, దయాగుణంతో అతను చేసే చిన్నచిన్న పనుల వల్లనే.
>
> గ్లిబ్బర్



## ప్రజావాక్కు



### కేంద్రమే పరిష్కరించాలి

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిష్కారం కాని విభజనసమస్యలపై దృష్టిసారించడం అభినందనీయం. అయితేఇందులో భావోద్వేగాలు, రాజకీయాలు ముడిపడి ఉండటంతో సమస్య పరిష్కారం అంత సులభం కాదు. అసలు మెజారిటీ ప్రజలు విభజనను కోరుకోలేదు. విభజన అంతా అశాస్త్రీయంగా గందరగోళంగా చేశారు. ఇప్పుడు ఇరువురు ముఖ్యమంత్రులు పెద్ద మనసుతో ఒక అడుగు తగ్గిముందుకు వచ్చినా ప్రజలను రెచ్చగొట్టడానికి పనికిమాలిన, పనిలేని రాజకీయ నాయకులకు రెండు రాష్ట్రాల్లోనూ కొదవలేదు. వాళ్లకు తోడుమేధావుల ముసుగులో ఈకలు పీకేవాళ్లు ఇప్పటికే తంపులు పెట్టే పనిలో పడ్డారు. ఇంకా చెప్పాలంటే ఈసమస్యలపై దృష్టి పెట్టడం కొరివితో తలగోక్కోవడమే. ఈనేపథ్యంలో రాష్ట్రాన్ని ఏకపక్షంగా విభజించిన కేంద్రమే శాశ్వతపరిష్కారానికి చొరవ చూపాలి. అది కేవలం కేంద్రం బాధ్యత మాత్రమే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆన్‌లైన్ ద్వారా కేసులు నమోదు!

వినియోగదారుల హక్కులను పరిరక్షించడంకోసం వినియోగదారులఫోరంలలో కేసులునమోదు చేసుకోవచ్చు. కానీ ఇటీవలనే వినియోగదారుల ఫోరమ్‌లో ఈ అధాలత్‌లో కేసులు ఢిల్లీలో నమోదు చేస్తున్నారు. అలాగే మనతెలంగాణ రాష్ట్రంలో వినియోగదారుల ఫోరమ్‌లలో ఈ అధాలత్ ద్వారా కేసులు నమోదుచేసుకోవచ్చు అనేనమ్మకం వినియోగదారులకు వెల్లడించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈరోజుల్లో ప్రతి ఒక్కరి వద్ద ఫోన్‌లు ఉండడంతో దానితో కేసులు నమోదు చేసేలా సౌకర్యం కల్పించాలి.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ఆత్మపరిశీలన అవసరం

మన రాష్ట్రంలో అనేకసంఘటనల్లో అత్యున్నత అధికారస్థాయిలో ఉన్నవారు అవినీతి అభియోగాలపై సిబిఐకి చిక్కారు. వారికి దొరక్కుండా ఇంతకన్నా అవినీతిపరులు ఉన్నారు. దీనికి మూల కారణం విపరీతమైన వస్తువులు, ఆస్తి, హోదా. తోటి స్వార్థపరులతో పోలిక చేసుకోవడం, పరిపాలనలో అన్నిస్థాయిలలో పారదర్శకత లోపించడం, రుజువైన వాటికి శిక్ష పడిన, ధనం వెచ్చించి వాటి నుండి తప్పుకునేఅతితెలివి. ప్రతి వ్యక్తిఆత్మపరిశీలన చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ప్లాస్టిక్‌పై నిషేధం అమలయ్యేదెప్పుడు?

వాతావరణానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని మాటలతో చెప్పడం సాధ్యంకాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్‌చేస్తోంది అని ఐక్యరాజ్యసమితి రెండు దశాబ్దాలక్రితమే మానవాళిని హెచ్చరించింది. అయినా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రపంచ దేశాలు చేపడుతున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గతవారం ప్లాస్టిక్ వినియోగంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఎలాంటి కార్యాచరణ పథకంపై ఉమ్మడి కార్యాచరణ కుదరలేదు. 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజులపాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, కనీసం ఉత్పత్తులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. దానితో ఈ సమస్యపై ప్రపంచ దేశాలన్నీ ఉత్తుత్తిపై కబుర్లే అని తేటతెల్లమైపోయింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యావంతులకు న్యాయం చేయాలి

యూనివర్సిటీలలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం నెట్, సెట్ పరీక్షలు. ఉపాధ్యాయుల పోస్టులకు టెట్ పరీక్షలను ప్రభుత్వం ప్రతిసంవత్సరం జూన్, డిసెంబర్ నెలలో తప్పకుండా నిర్వహించాలి. నిరుద్యోగ పట్టభద్రులకు టిటిసి, బిఇడి, పోస్టు గ్రాడ్యుయేషన్ వంటి ఉన్నత విద్యలను అభ్యసించిన వారికి అవకాశాలు ఉంటాయి. కనుక తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఈపరీక్షలను రెండు నిర్వహించబోతున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. అదేవిధంగా ఉపాధ్యాయుల పోస్టులను, యూనివర్సిటీలలో ఖాళీగాఉన్న బోధన సిబ్బందికి సంబంధించిన పోస్టులను కూడా ప్రతి సంవత్సరం జూన్, డిసెంబర్ నెలలో గుర్తించి పరీక్షలు నిర్వహించి ఫలితాలను వెలువరించి పట్టభద్రులకు, ఉన్నత విద్యావంతులకు న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి


ఏపి మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకంలో చేర్చాలి. హెల్త్‌కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియ నుపూర్తి చేసి అమలు చేయాలి. ఏపిజిఎల్ఐ గ్రూపు ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తి చేయాలి.

-బి.సురేష్, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గ్రామీణ భారతాన్ని బలోపేతం చేయాలి

**పెరుగుతున్న జనాభాకు అదే నిష్పత్తిలో ఉద్యోగాలు కల్పించేస్థాయిలో ప్రభుత్వాలులేవు. ఇది ప్రపంచ వ్యాప్త సమస్య. దీనిని అధిగమించాలనే ఉద్దేశ్యంతో అంతర్జాతీయ సమాజం నడుం బిగించింది. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరుచుకోవాలి. కేవలం ఒకేరంగం మీద ఆధారపడి జీవించే రోజులు పోవాలి. ప్రతిభతో స్వయం ఉపాధి చేపట్టాలి. పల్లెల్లో అనేక ఆదాయమార్గాలున్నాయి. వీటిని విస్మరించి, నగరాలకు వలసపోయి, జీవించాలనే ధోరణి మానుకోవాలి. యువత సాఫ్ట్‌వేర్ రంగంవైపు ఆకర్షితమవుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సమస్యలను కూడా గమనించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచంలోని దేశాల్లో జనాభా విపరీతంగా పెరుగుతున్నది. మరికొన్ని దేశాల్లో జనాభా గణనీయంగా తగ్గుముఖం పడుతున్నది. భారతదేశ జనాభా కూడా 144 కోట్లకు చేరుకున్నట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. నగరాల్లో జన సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. జనాభా విపరీతంగా పెరిగినా, అనుకున్న స్థాయికంటే తగ్గినా రెండూ ప్రమాదమే. పెరిగిన వైద్య, సాంకేతిక పరిజ్ఞానం వలన అనేక వ్యాధులను అరికట్టగలుగుతున్నాం. ఔషధాలు, నూతన చికిత్సల వలన ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడినవారి ఆయుః ప్రమాణాన్ని పెంచగలుగుతున్నాం. అర్థాంతర మరణాలను ఆపగలుగుతున్నాం. మరి కొన్నేళ్ల పాటు జీవించగలిగే పరిస్థితులను కల్పించగలుగుతున్నాం. ఇది వైద్యశాస్త్ర పరిజ్ఞానం తెచ్చిన విప్లవాత్మకమైన మార్పు. ఆయుఃప్రమాణం పెరిగినా వయోబేధం లేకుండా పెద్దల నుండి పిల్లలవరకు అనేకమంది నిత్యం అనేక రోగాలతో సతమతమవుతున్నారు. ఆస్పత్రులు లేని ఊరంటూ లేదు. రోగులు లేని ఇల్లంటూ లేదు. రోగాలు నయం చేసుకోవడం కోసం ఆస్పత్రులకు తిరిగే స్థాయి ప్రజలందరికీ లేదు. ఆర్థిక స్థోమత కలిగిన వారికే తప్ప మిగతా వారికి వైద్యం ఎంతో దూరంలో ఉంది. ప్రభుత్వ వైద్యం సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాలు ఉచితంగా వైద్యం అందిస్తే తప్ప సామాన్యులు జీవించే పరిస్థితులు లేనినేపథ్యంలో ప్రభుత్వాలు నాణ్యమైన ఉచిత వైద్యం ప్రజలకు అందేలా చేయగలగాలి. ఆర్థిక ఒడిదుడుకులతో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు మాదిరిగా భారంగా నెట్టుకొస్తున్న ప్రభుత్వాలు నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించగలవా? కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలను అందించడం వలన ప్రజలకు కావలసిన శాశ్వతమైన సౌకర్యాల కల్పన మరుగునపడిపోతున్నది. ప్రజలు కూడా ఉచిత పథకాల వైపు మొగ్గుచూపుతూ, విద్య, వైద్య ఉపాధి అవకాశాలను కాలదన్నుకుంటున్నారని కొంత మంది విశ్లేషకుల భావన. ప్రస్తుతమున్న పరిస్థితులను ఇప్పటికిప్పుడే మార్చడం వీలు కాదు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణాలను పెంచగలిగితే, ప్రజలే తమ అవసరాలను తాము సమకూర్చుకునే స్థాయిఏర్పడుతుంది. అందరికీ విద్య అందుబాటులోకి తీసుకురావాలి. చదువుకున్న యువతకు ప్రతిభనుబట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. యువశక్తిని సానబట్టాలి. యువతరాన్ని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలి. యువతకు తమ బాధ్యతను గుర్తుచేయాలి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రభుత్వాలు తగిన కృషి చేయాలి. పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులను నెలకొల్పాలి. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి తగిన శిక్షణ ఇవ్వాలి. ప్రస్తుతం అంతా సాఫ్ట్‌వేర్ రంగంవైపు దృష్టి కేంద్రీకరించి, మిగిలిన రంగాలను నిర్లక్ష్యంచేస్తున్నారు. పెరుగుట విరుగుట కొరకేనన్న నానుడి సత్యదూరం కాదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్‌రంగంపై కమ్ముకుంటున్న కారుమబ్బులను గూర్చి అవగతం చేసుకుని, చాలీచాలని జీతాలతో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న యువత



వేరే ఉపాధి రంగాలను ఎన్నుకోవడం అవసరం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడినశిక్షణతో, నైపుణ్యాన్ని అలవరుచుకుని, సొంతంగా ఉపాధి అవకాశాలను కల్పించుకుని, తమతోటి వారికికూడా ఉపాధికల్పించగల స్థాయిలో యువత తయారుకావాలి. సరైన ఉపాధి అవకాశాలు లేకుండా దేశం బాగుపడాలంటే సాధ్యంకాదు. ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల స్థాయి కల్పించడమే నిజమైన అభివృద్ధి. ఏ మాత్రం జీవనాధారంలేని ప్రజలకు సంక్షేమ పథకాలను అంది స్తూనే, యువశక్తిని సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధిని పరుగులు పెట్టించాలి. ఉపాధి అవకాశాలు కల్పించకుండా బతుకు తెరువు కష్టతరమవుతుంది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ ఛార్జీలను, ఇంధన భారాన్ని మోయగలవా? గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులు కొంతవరకు మెరుగ్గాఉన్నప్పటికీ ఇంకా చాలామంది ప్రజలు కూటికి, గూటికి, గుడ్డకు తాగునీటికి దూరంగా ఉన్నారు. సరైన విద్యావకాశాలు లభించడం లేదు. నాణ్యమైన విద్య లభించకపోతే ఉపాధి అవకాశాలు పొందడం కష్టసాధ్యం. ప్రజలకు బతుకుతెరువు చూపకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు. మనం ఎప్పుడూ పట్టణాలకు, నగరాలకు, అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకరి స్తున్నాం. నగరాలన్నీ సరికొత్త రంగులతో వినూత్న శైలిని సంతరించుకుంటున్నాయి. వివిధ రకాల పరిశ్రమలు ఇబ్బడి ముబ్బడిగా వచ్చిచేరుతున్నాయి. అనేక విద్యాసంస్థలు, ఆస్ప త్రులు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సంస్థలతో పాటు అనేక రకాలైన ఆర్థికవ్యవస్థలు ఏర్పడుతున్నాయి. వీటివలన ప్రభుత్వాలకు ఆదాయం విపరీతంగా వచ్చి చేరుతుంది. ఇది కాదనలేని సత్యం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి నగరాలు ఏర్పడాలి. ప్రభుత్వాల ఆదాయం పెరగాలి. తద్వారా దేశ జిడిపిలో వృద్ధి రేటు కనిపిస్తుంది. అయితే ఇదే సందర్భంలో మనం కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. నగరాలకు వలసపోయి జీవిస్తున్న అల్పాదాయ వర్గాలు పెరిగిన ఇంటి అద్దెలను, విద్యుత్ బిల్లులను కట్టలేక సతమతమవుతున్నారు. పెరిగిన ధరలను పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. నగరాలు ఒక స్థాయి దాటి పెరగడం వలన జనసాంద్రత విపరీతంగా పెరుగుతున్నది. నగరాలు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోతున్నాయి. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమై ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. వర్షాలు పడకపోతే తాగునీటి సమస్య, వర్షాలుపడితే ముంపు సమస్య ఏర్పడుతుంది. కావున గ్రామీణ ప్రాంతాల్లోనే చిన్నచిన్న ఆర్థికవ్యవస్థలను నిర్మించి, గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కనీసం మండలానికో సాఫ్ట్‌వేర్ సంస్థవచ్చేలా చేస్తే, వంద లాదిమంది విద్యావంతులు అక్కడే స్థిరపడి ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుంది. నగరాల్లో అద్దెభవనాల్లో నివసిస్తూ అద్దెలు చెల్లించడానికి, నిత్యావసర వస్తువులు కొనడానికి, ఆస్పత్రులకు తమ జీతం సరిపోకపోతే ఇక జీవితాలకు ఆర్థికభద్రత ఎలా దొరుకుతుంది? ఎల్‌కెజి పిల్లలకే లక్షల్లో డబ్బుపోసి చదివించే స్తోమత ఎలా లభిస్తుంది? అదే పల్లెల్లో అయితే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కావు. గ్రామీణ ప్రాంతాలే దేశానికి వెన్నుముక. అలాంటి గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి. నగరాలకు వలసలను నివారించాలి. 24సంవత్సరాల లోపు వయస్సున్న యువతలో నిరుద్యోగం ప్రబలంగాఉంది. ఇచ్చే దశాబ్దకాలంలో ఈ నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పెరుగుతున్న జనాభాకు అదే నిష్పత్తిలో ఉద్యోగాలు కల్పించేస్థాయిలో ప్రభుత్వాలులేవు. ఇది ప్రపంచ వ్యాప్త సమస్య. దీనిని అధిగమించాలనే ఉద్దేశ్యంతో అంతర్జాతీయ సమాజం నడుం బిగించింది. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరుచుకోవాలి. కేవలం ఒకేరంగం మీద ఆధారపడి జీవించే రోజులు పోవాలి. ప్రతిభతో స్వయం ఉపాధి చేపట్టాలి. పల్లెల్లో అనేక ఆదాయమార్గాలున్నాయి. వీటిని విస్మరించి, నగరాలకు వలసపోయి, జీవించాలనే ధోరణి మానుకోవాలి. యువత సాఫ్ట్‌వేర్ రంగంవైపు ఆకర్షితమవుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సమస్యలను కూడా గమనించాలి. ●

# పోలీసుల తీరు మారితేనే సత్ఫలితాలు!


శ్రీకాంత్ పార్థే

ఐపిసి, సిఆర్పీసి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్రప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియంను జులై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చింది. వీటిలో వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చారు. వీటి ద్వారా సత్ఫలితాలు అందాలంటే ముందుగా పోలీసుల పనితీరు మారాల్సిన అవసరమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కొత్త చట్టాలు పోలీసులకు కాస్త 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చాయనే అభిప్రాయం ఉండగా, వీటిని సద్వినియోగం చేసుకొని నేర నియంత్రణతోపాటు శాంతిభద్రతలను పరిరక్షించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందనే చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా పోలీసులు నిందితులుగా మారుతుండడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేకదృష్టి సారించాల్సిన అవసరమున్నది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయని గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. వీటికితోడు హైదరాబాద్‌లో థార్, చుడీదార్, భవారియా, గ్యాంగులు యధేచ్ఛగా దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు చేస్తున్నా వాటిని నిలువరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందనే చర్చ జరుగుతున్నది. ఇంకా సైబర్ నేరాలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు రూ. కోట్లలోనే సొమ్మును దోచుకుంటున్నారు. వీటికితోడు వైట్‌కాలర్ మోసాలు, రియల్‌ఎస్టేట్, చీటీల మోసాలు సాధారణం అయిపోయాయి. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఈయేడాది ఎసిబి అధికారులు దాదాపు 20మంది పోలీసులపై కేసులు నమోదుచేశారు. లంచాలు తీసుకుంటూ పలువురిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఖాకీలు మహిళలపై లైంగికదాడి చేసిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. వివిధ కారణాలతో30మందికిపైగా సిఐలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. పలువురిని అటాచ్ చేశారు. దీనికి రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఎఎస్ఐలపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో కీలకమైన హాక్ఐ, టిఎస్‌కాప్, ఎస్ఎంఎస్ వ్యవస్థలను హ్యాకర్లు హ్యాక్ చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం పోలీసులు తలదూర్చడం ఆందోళన కలిగిస్తున్నది. కొత్త చట్టాల్లో పోలీసులకు కొన్ని ఎక్కువ అధికారాలను ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారిప్రాథమిక దర్యాప్తు చేయవచ్చు. ఇంకా వివిధ రకాల పవర్స్ వారికి ఇచ్చారు. దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. అయితే దీనిపై డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు సమాజహితం కోసం ఇలాంటి అధికారాలను ఉపయోగిస్తే ఎంతోమేలు జరిగే అవకాశముంటుంది. దీనికితోడు కొన్నిచట్టాల్లో మార్పులు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించింది. ఈ చట్టాలను సమీక్షించి ప్రజలకు మంచి జరిగేలా మార్చుకునేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. దీనికంటే ముందు రాష్ట్రానికి హోంమినిస్టర్‌ను నియమించాలనే అభిప్రాయం కూడా ఉంది. పోలీసుశాఖపై ప్రత్యేక దృష్టిసారించి ప్రక్షాళన చేయాలనే డిమాండ్ కూడా ఉన్నది. వివిధ రకాల ఆరోపణలు ఉన్న పోలీసులను తప్పించి, వారి స్థానంలో సత్ప్రవర్తన కలిగిన అధికారులను నియమించాల్సిన అవసరమున్నది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి, చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసి శాంతిభద్రతలను పరిరక్షించగలిగితేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించే అవకాశమున్నది. ●

# అభివృద్ధిపై విశ్వాసంతోనే చంద్రబాబుకు ఓటు!

అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే తిరిగి అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతోపాటు అసలు అరాచక పాలనకు అంతమొందించాలనే కసి ప్రజలలో స్పష్టంగా కనిపించింది. జగన్మోహన్ రెడ్డి పులివెందుల, బెంగళూరు నివాసం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్తలే నిరసన తెలపడం అందుకు నిదర్శనం. తన పార్టీకి చెందిన కార్యకర్తలు, తన ప్రభుత్వానికి చెందిన శాసనసభ్యులు, మంత్రులు జుగుప్సాకరంగా మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి తప్పని నివారించకపోగా ముసిముసి నవ్వులు నవ్వడం వంటి దృశ్యాలు సామాన్య ప్రజలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆపార్టీ నాయకుడు జగన్ పట్ల ప్రజలలో కసినిపెంచింది. అభివృద్ధి సంగతి తర్వాత చూద్దం ముందు ప్రజాకంతక పాలన తొలగించాలనే భావన ప్రజలలో స్పష్టంగా కనిపించింది. ఓటమి అనంతరం విలేకరులతో మాట్లాడిన జగన్ అవ్వాతాతలకు ఇచ్చిన పింఛన్లు ఏమయ్యాయి, అమ్మఒడి, జగనన్న ఆసరా ఏమైంది? ప్రతినెల బటన్ నొక్కానే నాకు ఎందుకు ప్రజలు బటన్ నొక్కలేదు అని ఆవేదన చెందారు. బటన్ నొక్కుడు కంటే పెరిగిన నిత్యవసర ధరలు, విద్యుత్ ధరలు, ఇంటి పన్నులు, పొరుగు రాష్ట్రాల కంటే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉండటం, రోడ్లపై నడుస్తున్న ప్రయాణిస్తున్న ప్రతిసారి జగన్ పాలన దుర్మార్గాన్ని సామాన్య ప్రజలకు రహదారులు గుర్తుచేశాయి. అన్నింటికి మించి బటన్ నొక్కుడు పేరిట జరిగిన అరాచకాన్ని, అవినీతిని ప్రజలు గుర్తించారు. స్థూలంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీకే ప్రజలు ఎందుకు ఓటు వేశారోననడానికి మూడు అంశాలు ప్రధాన కారణంగా చెప్పాల్సి ఉంటుంది. ఇందులో మొదటి అంశం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించకలిగిన సత్తా చంద్రబాబు నాయుడికే ఉందని ప్రజలు విశ్వసించడం. రెండవది జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలకు పూర్తిగా విశ్వాసం తగ్గిపోవడం. మూడవది జగన్ ప్రభుత్వ విధానాల కారణంగా పెరిగిన ధరలు, పన్నులతో ప్రజల జీవనం దుర్భరంగా మారడం. మొదటి విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధి చేసిన విషయంలో చంద్రబాబు నాయుడు పాత్రను అందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన విషయం నిజం. రాష్ట్ర విభజనప్పుడు హైదరాబాద్ తమది కాదనే భావన తెలుగువారిని తీవ్రంగా బాధించింది. ఆ బాధ నుంచే తాము కోల్పోయిన హైదరాబాద్ నగరానికి దీటుగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ప్రజలు మొదటిసారి చంద్రబాబును ఎన్నుకొన్నారు. అయితే తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను వేడుకున్న జగన్‌కు ఒకసారి అవకాశం ఇస్తే బాగుంటుందనే భావనతో రెండో పర్యాయం ఆయనకు అధికారం ఇచ్చారు. కానీ అందుకు విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన వెంటనే నూతన సెక్రటేరియట్‌కు సమీపం రాజధాని అమరావతికి ప్రతీకగా ఉన్నప్రజావేదికను కూల్చివేశారు. గడిచిన ఐదేళ్లకాలం కూల్చివేతలు, ధ్వంసం చేయడం మినహా



ఒక్క నిర్మాణం కూడా జరగలేదు. ఈఅనుభవం నేపథ్యంలో తాము ఎంత పెద్ద తప్పుచేశామో తెలుసుకున్న ప్రజలు హైదరాబాద్ తరహాలో నూతనరాజధాని నగరాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా తెలుగుదేశం పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షునికి మాత్రమే ఉందని గుర్తించి అధికారం కట్టబెట్టారు. రెండో విషయానికి వస్తే విశ్వసనీయత తమకే సొంతమనే తరహాలో జగన్ స్వయంగా చెప్పడమే కాకుండా అనుచరులు ప్రచారం చేసుకొన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే మీ జీవితాలలో మార్పు తీసుకువస్తానంటూ నమ్మబలికారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వ్యవహరించిన తీరు అందకు పూర్తిభిన్నంగా ఉంది. ప్రతిక్షాల పరిస్థితి ఎలావున్నప్పటికీ సొంత కుటుంబానికి చెందిన చెల్లెలు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రవర్తన, అహంకార ధోరణితోపాటు ప్రభుత్వంలోని కొంత మంది శాసనసభ్యులు, మంత్రుల ప్రవర్తన కారణంగానే ఘోరంగా ఓటమికి గురికావలసి వచ్చిందని వైఎస్ఆర్‌సిపి అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ జగన్మోహన్ రెడ్డిపై, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పై మూఢమైన అభిమానంతో ఉన్న కార్యకర్తలు జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా నిరసనవ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో అంశానికి వస్తే చంద్రబాబు విజయానికి మరో కీలకమైన విషయం ఓటర్ల చైతన్యంపై జరిగిన ప్రచారం. గతంలో ఎన్నడూ జరగని స్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగం గురించి తీవ్రస్థాయిలో ప్రచారం జరిగింది. దాంతో దేశవ్యాప్తంగా దాదాపు రెండు కోట్లమంది కొత్తగా ఓటర్లు చేరడమే కాకుండా పోలింగ్‌లో కూడా విస్తృతంగా పాల్గొన్నారు. కొత్తగా ఓటర్లు చేరిన వారందరూ యువతి, యువకులు కావడంతో వారి దృష్టిఅంతా కరియర్ అభివృద్ధిపై ఉంది. రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి చంద్రబాబు కారణమనే భావన ఉండటం, రేపు కొత్త రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ రంగంతోపాటు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయగల సామర్థ్యం ఆయనకేఉందనే విశ్వాసంతో కొత్త ఓటర్లలో అత్యధికులు తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమికి ఓటువేశారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మతతత్వపార్టీగా పేరుపొందిన బిజెపితో పొత్తుపెట్టుకోవడం నష్టం కలిగిస్తుందని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు సమయంలో ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో బిజెపితో పొత్తు అనవసరం అనే భావన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో కూడా స్పష్టమైంది. బిజెపితో పొత్తు విషయమే కాకుండా పవన్ కళ్యాణ్ మద్దతు విషయంలో కూడా చంద్రబాబు ఒక మెట్టుదిగారనే అభిప్రాయం వ్యక్తమైంది. బిజెపితో పొత్తువల్ల మైనారిటీలు దూరమవుతారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందారు. కానీ ఆచరణ విషయానికి వస్తే ఓటర్లు కులమతాలకు అతీతంగా అరాచక పాలనను తుదముట్టించాలన్న ఏకైక లక్ష్యంతో ఓటువేశారు. ఇదే సమ యంలో ఓటింగ్ సరళి, గెలిచిన అభ్యర్థులకు లభించిన మెజారిటీలను బట్టి మూడు పార్టీల కూటమిని ప్రజలు ఆమోదించారని స్పష్టమైంది. ఈ కారణంగానే శాసనసభ్యుల విషయంలో క్రాస్ ఓటింగ్ జరగలేదు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు మనస్ఫూర్తిగా కూటమి అభ్యర్థులకు ఓటు వేశారు. పవన్‌తో పొత్తువల్ల కాపు సామాజిక వర్గానికి చెందిన యువత తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారనే అభిప్రాయం కూడావ్యక్తమైంది. ఇటువంటి అనేక అంశాలకు సార్వత్రిక ఎన్నికల ఫలితాలు అద్దంపట్టాయని చెప్పవచ్చు. ●



సోమవారం ఉధృతంగా కురిసిన వర్షానికి మహారాష్ట్రలోని పలు ప్రాంతాలు నీటమునిగిన దృశ్యం

# ముంబయిలో కుండపోత

### 50 విమానాల దారి మళ్లింపు

### ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సిఎం షిండే సూచన

**ముంబయి, జులై 8 :** ముంబయిలో వర్షాలు ఎయిర్‌పోర్టు కార్యకలాలపాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దాదాపు50 విమానాలను దారి మళ్లించారు. ముంబయిలో భారీ వర్షాల ప్రభావం ఎయిర్‌పోర్టుపై తీవ్రంగా ఉంది. కొద్దిసేపు రన్‌వే కార్యకలాపాలను సస్పెండ్ చేయ గా మొత్తం 27 విమానాలను దారి మళ్లిం చారు. ఇవి హైదరాబాద్, అహ్మదాబాద్, ఇండోర్ వంటి ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. ఇక రన్‌వేపై కార్యకలా పాలను నిలిపివేశారు. తాము అరైవల్స్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. దీని ప్రకారం దారి మళ్లించిన విమానాలకు, డిపర్చర్లలో ఆలస్యమైతే



అవసరమైన ఏర్పాట్లు చేయడంపైనా దృష్టి పెడతామన్నారు. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. బయల్దేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను చెక్ చేసుకోవాలని ముంబయి విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. 'ప్రతికూల వాతావరణం, అతి భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు తమ విమాన సర్వీసులు అప్‌డేట్‌ను సంబంధిత ఎయి ర్‌లైన్స్ నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ప్రయాణానికి కొద్దిసేపు ముందు విమానాశ్రయానికి చేరుకోవాలి' అని సీఎస్‌ఓఎం ఏ ఎయిర్‌పోర్టు ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. సోమవారం ఉదయం 7గంటల వరకు ముంబయి వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దీంతో 300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గోవండి ప్రాంతంలో 315 మి.మి., పోవాయ్‌లో 314 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షం కారణంగా సెంట్రల్ రైల్వే సబ్బరన్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు మునిపోవడంతో చాలా లోకల్ రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. రైల్వేస్టేషన్లలో నిలిచిన నీటిని తొలగించేందుకు శక్తివంతమైన మోటార్లను ఏర్పాటు చేశారు. కుర్లా వద్ద భారీవర్షాల కారణంగా రాష్ట్రమంత్రి అనిల్ పటేల్ సహా 15 మంది ప్రజాప్రతినిధులు ఒక రైలులో చిక్కుకుపోయారు. ముంబైని భారీ వర్షం ముంచెత్తడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అప్రమత్తమయ్యారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్లనుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏకధాటిగా కేవలం ఏడుగంటల వ్యవధిలోనే సుమారు 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో నగరం మొత్తం జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. రోడ్లన్ని నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కార్లు, బైక్‌లు నీటిపై తేలాడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరుచేరింది. దీంతో నగరంలో జనజీవనం స్తంభించిపోయింది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ అప్రమత్తమయ్యారు.





# అసోంను ముంచెత్తిన వరదలు

### కంజిరంగ పార్కులోని వన్యప్రాణులు మృత్యువాత

**గౌహాటి, జులై 8:** వరదలు అస్సాంను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. ఈ వరదల వల్ల అక్కడి కంజిరంగ నేషనల్ పార్క్‌లోని 131 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లు అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బంది పడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గమృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయి' అని శర్మ తన పోస్ట్ పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వరదల కారణంగా ఇప్పటి వరకు 6ఖడ్గమృగాలు, 117హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 131 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, 2 ఖడ్గమృగాలు, సాంబార్ సహా 97 వన్యప్రాణులను రక్షించారు. 25 జంతువులు వైద్యసంరక్షణలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో 52 జంతువులను చికిత్స తర్వాత సురక్షిత ప్రాంతంలో వదిలినట్లు పేర్కొన్నారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణాలు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షమంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉపనదులు ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. కామరూప్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుఫానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

## 27న ప్రధాని మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 9వ పాలక మండలి సమావేశం



**న్యూఢిల్లీ, జులై 8:** నీతి ఆయోగ్ తొమ్మిదవ పాలక మండలి సమావేశం ఈ నెల 27న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దాలన్న సంకల్పంతో ఉద్దేశించిన వికసిత్ భారత్-2047పై చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. నీతి ఆయోగ్ పాలకమండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు ఉంటారు. ఈ పాలకమండలి సమావేశానికి ముందుగా.. ఈ నెల 23న జరిగే బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వికసిత్ భారత్ దృష్టి కోణం, కార్యాచరణపై సంగ్రహంగా విశదీకరించే అవకాశముందని ఆయన అన్నారు. 2047వ సంవత్సరం నాటికి, అంటే నూరవ స్వాతంత్ర్య దినోత్సం వరకు 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందేలా ఓ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. 2023లో నిర్వహించిన నీతి ఆయోగ్ సదస్సులో 2047 వికసిత్ భారత్ సాధన నేపథ్యంలో దేశంలోని కీలకమైన పది రంగాలను ఏకీకృతం చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అందులో భాగంగా దేశ ఆర్థిక ప్రగతి, సామాజిక ప్రగతి, సుపరిపాలన, పర్యావరణ సమతుల్యత వంటి వివిధ అంశాలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు.

# నెపోలియన్ తుపాకుల వేలం

### 1.69 మిలియన్ యూరోలకు అమ్ముడైన వైనం

**ప్యారిస్, జులై 8:** ఐరోపా చరిత్రపై తిరుగులేని ముద్రవేసిన ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనాపార్టేకు చెందిన అరుదైన వస్తువులు వేలం వేశారు. వీటిల్లో రెండు పిస్తోళ్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటి తన ఆత్మహత్యకు వినియోగించాలని నెపోలియన్ భావించాడు. వీటిని వేలం వేయగా 1.69మిలియన్ యూరోలకు అవి అమ్ముడుపోయాయి. భారత కరెన్సీ ప్రకారం రూ. 15 కోట్లు పైమాటే. బ్లూఫౌంటేన్ ప్యాలెన్ పక్కనే ఉన్న ఓసెనాట్ ఆక్షన్‌హౌస్‌లో ఆదివారం వీటి వేలం జరిగింది. అదే ప్యాలెస్‌లో 1814 ఏప్రిల్ 12వతేదీన నెపోలియన్ ఆత్మహత్య చేసుకోవాలని భావించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. నెపోలియన్ వాడిన తుపాకులను లూయిస్ మెరైన్ గోస్సెట్ అనే కంపెనీ తయారుచేసింది.




ఆ కంపెనీ ఆశించిన మొత్తం కంటే ఎక్కువే ఈ వేలంలో లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఈ తుపాకులను జాతీయ సంపదగా ఇటీవలే ప్రకటించింది. ఆ తర్వాతే ఈ వేలం వేయడం గమనార్హం. కొత్త నిబంధనల ప్రకారం ఈ వస్తువులను ఎగుమతి చేయడంపై నిషేధం అమలులోకి రానుంది.

అదే సమయం లో ఇవి ఎవరి వద్ద ఉంటే వారి నుంచి 30 నెలల్లోపు ఫ్రాన్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ తుపాకుల తయారీలో బంగారం, వెండి విని యోగించారు. అవి నెపోలియన్ సైనికాధికారి కుటుంబానికి వారసత్వంగా లభించాయి. ఈ వేలంలో తుపాకులు, వాటి బాక్స్, పౌడర్ హార్న్ ఇతర యాక్సెసరీస్‌లు కూడా వేలంలో పెట్టారు. గతంలో నెపోలియన్‌కు చెందిన ట్రైకార్న్ హ్యాట్‌ను వేలం వేయగా 1.9 మిలియన్ డాలర్లు లభించాయి.

1815లో ప్రవాసం నుంచి అధి.కారం చేపట్టిన నెపోలియన్ బ్యాటిల్ ఆఫ్ వాట ర్‌లూలో ఓటమి పాలయ్యారు. 1821లో ఆయన మరణించారు.

# నెలసరి సెలవులు మంచిదే కానీ..

### పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై8 :** మహిళల ప్రయోజనాల కోసం కొన్ని సార్లు మనం చేసే ప్రయత్నాలు వారికి ప్రతికూలంగా మారొచ్చని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నెలసరి సెలవుల అంశంపై కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. నెలసరి సెలవులు మంచి నిర్ణయమే అయినప్పటికీ దాని వల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలకు దూరం కావొచ్చని అభిప్రాయపడింది. ప్రస్తుతం దేశంలో రెండు రాష్ట్రాలు మహిళలకు నెలసరి సెలవులు ఇస్తున్నాయని, మిగతా రాష్ట్రాల్లోనూ దీన్ని పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. 'మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాలు చేసేందుకు ప్రోత్సహించినట్లు అవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయొచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# ఆయుష్మాన్ భారత్ బీమా కవరేజీ పెంపు

**న్యూఢిల్లీ, జులై 8:** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్ 2024లో ప్రతిపాదనలు వెలువడే అవకాశం ఉన్నట్లు అధికారికి వర్గాలు తెలిపాయి. వచ్చే మూడేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆయుష్మాన్ భారత్ ద్వారా అందించే వార్షిక కవరేజీని రూ. 5లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలనే ప్రతిపాదన ఉంది. ఈ పథకాన్ని 70 ఏళ్ల పైబడిన వారికి విస్తరించాలని యోచిస్తున్నారు. వచ్చే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని కేంద్రంపరిశీలిస్తోంది. దీనిపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన



తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్రం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను 12 కోట్ల కుటుంబాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా కేటాయింపులు రూ. 7,200 కోట్లకు పెంచింది. మరో రూ. 646 కోట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు కేటాయించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో కొత్త ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే నేషనల్ హెల్త్ అథారిటీ రూపొందించిన అంచనాల ప్రకారం కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ. 12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. బడ్జెట్‌రూపొందించడానికి ముందు ప్రభుత్వం వివిధ పరిశ్రమల వర్గాలను సంప్రదించింది. అందులో బడ్జెట్‌లో ఆర్థిక వనరులను పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆరోగ్యంపై ప్రభుత్వం తక్కువ ఖర్చు చేస్తుదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో ఐఎంఎ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా దేశ జిడిపిలో 1.1 శాతం నుంచి 1.6 శాతం మాత్రమే ఆరోగ్య సంక్షేమానికి కేటాయింపులు ఉన్నాయని తెలిపింది. వీక్షిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడానికి ఆరోగ్య రంగాన్ని ప్రోత్సహించాలని చెప్పింది. పరిశ్రమలు, విద్య, వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగంగా ఆరోగ్య రంగాన్ని మార్చాలని సూచించింది.

## బాయ్‌ఫ్రెండ్ కోసం ఎయిర్ పోర్టుకు బాంబు బెదరింపు కాల్

**బెంగళూరు, జులై 8:** తన ప్రియుడిని విడిచి ఉండలేక ఒక ఆకతాయి యువతి చేసినపని ఆమెను కటకటాల్లోకి నెట్టింది. తన ప్రేమికుడు విమానం ఎక్కకుండా ఆపేందుకు ఆ యువతి చేసినపని ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. పూణెకు చెందిన ఇంద్రా రాజ్వర్(29) అనే యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ప్రయాణాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపుకాల్ చేసింది. బెంగళూరు నుంచి ముంబయి వెళుతున్న తన ప్రియుడు మీర్‌రజా మెహదీ తన లగేజిలో బాంబు పెట్టుకుని ఉన్నాడని రాజ్వర్ ఎయిర్‌పోర్టు అధికారులకు తప్పుడు సమాచారం అందించింది. వెంటనే ఎయిర్‌పోర్టు పోలీసులు మీర్‌రజాను క్షుణ్ణంగా తనిఖీచేసారు. కానీ ఆతడి వద్ద ఎలాంటిపేలుడు పదార్థాలు లభించలేదు. అది బూటకపు బాంబు బెదిరింపు కాల్ అని నిర్ధారించారు. తర్వాత ఇంద్రా రాజ్వర్ మీర్‌రజా మెహదీ ఆ సాయంత్రం విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించారు. ఆ బూటకపు కాల్ చేయడానికి ముందు డిపార్చర్ లాంజ్‌లో ఇద్దరూ మాట్లాడుకోవడం కనిపించింది. ఇద్దరూ వేర్వేరు విమానాల్లో వేర్వేరుగా ముంబయికి వెళుతున్నారు.

ఈక్రమంలో తన ప్రియుడిని ఆపాలని భావించిన ఇంద్రా అధికారులకు ఫేక్ కాల్ చేసింది. దాంతో రాజ్వర్‌ను కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అక్కడ ఆమె తనబాయ్ ఫ్రెండ్‌ను విడిచి పెట్టడం ఇష్టం లేకనే భూటకపు కాల్‌చేసినట్లు అంగీక రించింది. పోలీసులు ఆమపై ఐపిసి సెక్షన్ 505(1)(బి) కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ సంఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఆర్మీ వాహనాలపైనే ఉగ్రమూకల టార్గెట్

**శ్రీనగర్,జులై 8:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఆర్మీ వాహనాలే లక్ష్యంగా దాడులకు దిగుతున్నారు. ఈవారం లోనే రెండోసారి ఇలా దాడులు జరిగాయి. జమ్ము కాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ వాహనాలపై జరిగిన దాడిలో ఒక సైనికుడు చనిపోయాడు. ప్రస్తుతం ఈ దాడిపై ప్రతిదాడికి దిగారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగు తున్నాయి. రాష్ట్రంలోగడచిన 24 గంటల్లో ఆరు గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టు బెట్టాయి. జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో జరిగిన వేరువేరు ఎన్‌కౌంటర్లల్లో ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు సైని కులు కూడా చనిపోయారు. ఒక పారాట్రూపర్‌తో పాటు మరో సైనికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మొట్టమొదటి ఎన్‌కౌంటర్ మోదర్‌గామ్ గ్రామంలో జరిగింది. సిఆర్‌పిఎఫ్ ఆర్మీ, స్థానిక పోలీసులు గాలింపు చర్యలుచేపట్టారు. దీనితో ఉగ్రవాదులు ఎదురుపడి కాల్పులు ప్రారంభించారు. ఈ కాల్పుల్లో ఒక పారాట్రూపర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీనితో ఆపరేషన్‌ను ఉధృతం చేసారు. ఒక ఇంటిలో నక్కి ఉన్నారని తెలుసుకున్న దళాలు ఆ ఇంటిని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో తీవ్రస్థాయి ఎదురు కాల్పులు కుల్గాంలోని ఫ్రిసాల్‌ప్రాంతంలో జరిగింది. డ్రోన్ పుటేజిని పరిశీలిస్తే నలుగురు ఉగ్రవాదుల శరీరాలు కనిపించాయి. ఒకసైనికుడు కూడా చనిపోయాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.


# మణిపూర్ హింసబాధితులను పరామర్శించిన రాహుల్



**ఇంఫాల్, జులై 8:** లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ మణిపూర్‌లోని చుర్‌చాంద్ పూర్‌జిల్లాలోని పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న బాధితులను పరామర్శించారు. అక్కడి వారితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి శిబిరంలో తెగలవైరంతో సర్వం కోల్పోయిన బాధితులే ఉంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో ఇంకెంతకాలం తాముండాలని, తమతమ ఇళ్లను ధ్వంసంచేసారని, తమకు జీవనాధారం లేకుండా చేసారని బాధితులు రాహుల్ ఎదుట వాపోయారు. సీనియర్‌కాంగ్రెస్ నేతలతో కలిసి రాహుల్ ఈశిబిరంలో బాధితులను పరామర్శించారు. క్షేత్రస్థాయిలో మణిపూర్‌పరిస్థితిని అంచనావేసేందుకే రాహుల్ ఇంపాల్ పర్యటనకు వచ్చారని పార్టీ నాయకులు ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్ర మాట్లాడుతూ ఇటీవలి జాతుల వైరంలో నష్టపోయిన ప్రజలకు పూర్తి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. అదేవిధంగా జిరిబామ్‌జిల్లాలో ఉన్న మరొక పునరావాసశిబిరాన్ని కూడా సందర్శించారు. మైయిటీ, కుకీ తెగలమధ్య గత ఏడాది మేనెలనుంచి హింస రావణకాష్టంలా రగులుతున్న సంగతి తెలిసిందే. సుమారుగా 200 మందికిపైగా ఈ హింసకు బలయిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

అంతకుముందు రాహుల్‌గాంధీ అస్సాంలోని వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులను కూడా కలుసుకున్నారు. అస్సాం ప్రజలసైనికుడిగానే తాను వారి సమస్యలను పార్లమెంటులో నినదిస్తానని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం పూర్తి వరదలతో నిండిపోయి సతమతం అవుతున్న అస్సాంకు పూర్తిసాయం అందించేవిధంగా కృషిచేస్తానన్నారు. అస్సాంలోని కచార్‌జిల్లాలో ఫులేర్టల్‌లో ఉన్న వరద శిబిరంలో బాధితులను పరామర్శించి అనంతరం మాట్లాడారు. పునరావాసం, పరిహారం అనేది తాత్కాలికమేనని ఈశాన్య ప్రాంత రాష్ట్రాలన్నింటికీ ఒకే జలవనరుల నిర్వ హణ అథారిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈసంస్థ ఏర్పాటుతోనే వరదల నియంత్రణకు సమన్వయంతో కూడిన కృషి జరుగుతుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.


## హిందూత్వంపై రాహుల్ వ్యాఖ్యలకు మఠాధిపతి మద్దతు



**న్యూఢిల్లీ,జులై 8:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగానికి 46వ శంకరాచార్య జ్యోతిర్‌మఠ్ అధిపతి మద్దతుగా నిలిచారు. స్వామి అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మొత్తంప్రసంగాన్ని విన్నామని హిందూత్వం హింసను తిరస్కరిస్తుందని నిష్కర్షగా చెప్పారన్నారు. సోషల్‌మీడియాలో ఈ మఠాధిపతి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాహుల్‌గాంధీ ప్రసంగంలో కొంతభాగాన్ని ఎంపికచేసి ప్రచారంచేసారని, రాహుల్‌గాంధీ ప్రసంగంలోని కొన్ని ముక్కలను తీసి సోషల్‌మీడియాలో ప్రచారంచేసారని, ఇలాంటి చర్యలు అనైతికమని వీటికి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటులో రాహుల్‌గాంధీ చేసినప్రసంగంపై మోడీసైతం స్పందించి రాహుల్ మొత్తం హిందూమతాన్నే హింసాత్మక మతమని చెపుతున్నారని ఆరోపించారు. దీనిపై వాడివేడి వాదనలు కూడా జరిగాయి. చివరకు స్పీకర్ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించారు. రాహుల్‌ప్రసంగాన్ని తాము మొత్తం విన్నామని, తమకు అనువుగా ఉన్న కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని ప్రచారంచేయడం హిందూ ధర్మానికి వ్యతిరేకమని అన్నారు.

## ఒక్క పావుగంటలో మంత్రిగా రెండుసార్లు ప్రమాణం

**భోపాల్,జులై 8:** ఒక ఎమ్మెల్యే 15 నిమిషాల్లో రెండుసార్లు మంత్రి అయ్యారు. రొటీన్‌కు భిన్నంగా మంత్రిగా రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ అసాధారణ, విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీలో చేరిన కాంగ్రెస్ విజయపూర్ ఎమ్మెల్యే రాంనివాస్‌ను సీఎం మోహన్ యాదవ్ తన మంత్రివర్గంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. గవర్నర్ మంగూభాయ్ సి.పటేల్.. రామ్ నివాస్‌రావత్ చేత ఉదయం 9గం.ల 3నిమిషాలకు మంత్రిగా ప్రమాణం చేయించారు. అయితే కేబినెట్ మంత్రి బదులు సహాయ మంత్రిగా ఆయన పొరపాటున ప్రమాణ స్వీకారం పూర్తిచేశారు. చివరకు జరిగిన పొరపాటును గుర్తించి 15 నిమిషాల తర్వాత కేబినెట్ మంత్రిగా మరోసారి ఆయన ప్రమాణం చేశారు. కానీ ఈ కార్యక్రమం నిర్వహణా లోపాలను బయటపెట్టింది. మంత్రిగా ప్రమాణం చేసి రావత్ మరో వెరైటీ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వంలో మంత్రి అయిన తొలివ్యక్తిగా నిలిచారు. ఎందుకంటే.. ఆయన ఇంకా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు.



## బంగారు గనిలో ప్రమాదం.. 11 మంది మృతి

**జకార్తా, జులై8:** ఇండోనేషియాలోని ఓ బంగారు కొండచరియలు విరిగిపడడంతో 11 మంది కార్మికులు మృతి చెందారు. ఇండోనేషియా, సులవేసి ద్వీపంలోని ఓ బంగారు గనిలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గనిలో కొండ చరియలు విరిగిపడడంతో 11 మంది కార్మికులు మృతి చెందినట్లుగా అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ వార్తా సంస్థల కథనం ప్రకారం గోరంటాలో ప్రావిన్స్‌లోని రిమోట్ బోన్ బొలాంగో ప్రాంతలో కొందరు బంగారు గనిని అక్రమంగా నిర్వహిస్తున్నారు. సుమారు 33 మంది గ్రామస్థులు బంగారు గని పనులు చేస్తుండగా భారీ వర్షాల కారణంగా కొండచరియలు ఒక్కసారిగా విరిగి వారిపై పడినట్లు గోరంటా సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజన్సీ ప్రతినిధి ఆఫీఫుద్దీన్ ఇలాహుడే తెలిపారు. కాగా రక్షణ బృందాలు సహాయక చర్యల్లో భాగంగా ఒకరిని రక్షించారు. మిగిలిన వారంతా గనిలో చిక్కుకుపోయారు. సోమవారం 11 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు పేర్కొన్నారు. గల్లంతైన మరో 20 మంది కోసం గాలిస్తున్నామన్నారు. అయితే ఇండోనేషియాలో ఇటువంటి అనధికార మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడం సర్వసాధారణంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాంతంలో కుండపోతగా వర్షాలు కురుస్తున్నట్లు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహీరీ తెలిపారు. ఈ వర్షాలకు ఓ కట్ట కూడా విరిగిందని దీంతో బోన్ బొలాంగోలోని ఐదు గ్రామాలను వరదలు ముంచెత్తినట్లు పేర్కొ న్నారు. ఈ వరదలకు దాదాపు 300 ఇళ్ల ప్రభావితమయ్యాయి. 1,000 మందికి పైగా ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని వివరించారు.

# నేడు మహబూబ్‌నగర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి

## ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాలపై సమీక్ష
## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ఫోకస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 8, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. సీఎం సొంత జిల్లా కావడంతో పాలమూరు అభివృద్ధికి ఫోకస్ పెంచారు. ఇందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరుగుతున్న మొదటి సమీక్ష సమావేశం కావడంతో ప్రజాప్రతినిధులే కాదు నాయకులు, ప్రజల్లోనూ ఉత్సాహం నెలకొన్నది. ఉమ్మడి జిల్లాలోని 14నియోజకవర్గాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి తయారు చేశారు. ప్రధానంగా ప్రాజెక్టులు, విద్యా, వైద్యం అనే అంశాలపై సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి సాగు,తాగు నీరు అందించేందుక చర్యలు చేపట్టారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లాకు సాగునీటి, తాగునీటి కోసం ఉద్దేశించి రూ.35200కోట్ల భారీ అంచనా వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుంచి నీటి తోడి ఆరు ఎత్తిపోతల పథకాలకు అంజనగిరి, వీరాంజనేయ, వెంకటాద్రి, కురుమూర్తి రాయ,ఉదండాపూర్, లక్ష్మీదేవిపల్లి జలాశయాలకు నీటి ఎత్తిపోయండం ఉద్దేశం. రోజుకు 1.5టీఎంసీల చొప్పున 90 టీఎంసీలు ఎత్తిపోయాలన్నదే ప్రాజెక్టు లక్ష్యం. 2023 సెప్టెంబర్ 3న నార్లాపూర్ పంప్‌హౌజ్ వద్ద చేపట్టిన మొదటి పంప్ డ్రైరన్ విజయవంతమైంది. తొమ్మిది మోటార్లకు గానూ మొదటి మోటారు డ్రైరన్ ఇంజినీర్లు విజయవంతంగా పూర్తి చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొంద ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్,నల్గొండ జిల్లాలోని 71మండలాలకు 1226 గ్రామాలకు తాగునీరు, 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించేందుకు డిజైన్ చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు వేగవంతం చేసే దిశగా సర్కారు అడుగులు వేయనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు మంగళవారం సిఎం ప్రాజెక్టు విషయంపై ప్రధానంగా సమీక్షించనున్నట్లు తెలిసింది.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు**

మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి మహబూబ్‌నగర్‌కు హెలీక్యాప్టర్‌లో బయలు దేరారు. 12.30గంటలకు మహబూబ్‌నగర్‌కు చేరుకుంటారు. 12.45గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నూతన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. 1.45గంటల నుంచి 4.45గంటల వరకు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లతో సమీక్ష. 4.45గంటలకు కలెక్టరేట్ నుంచి ఏఎస్ఎన్ గార్డెన్‌కు బయలుదేరుతారు. 5 గంటల నుంచి 5.45 గంటల వరకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమీక్ష. సాయంత్రం 6గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా తిరిగి బేగంపేటకు బయలుదేరి 6.30 గంటలకు చేరుకుంటారు.



ఇఎన్‌సి అడ్మిన్‌కు ఫోన్‌చేసి నీటిపారుదలలో బదలీలకు సన్నాహాలు చేప ట్టాలని ఆదేశిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# నీటిపారుదల శాఖ ఉద్యోగుల బదలీలకు సన్నాహాలు చేపట్టండి

## ఇఎన్‌సికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోన్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ ఉద్యోగులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధశాఖల జనరల్ బదలీ ప్రక్రియలోనే కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా బదలీ చేసేందుకు సన్నాహాలు చేపట్టాలని ఇఎన్‌సి అడ్మిన్‌కు ఫోన్ చేసి తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జలసౌధలో సాగునీటి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్షచేసి బయటకు వస్తుండగా ఒక్కసారిగా ఆ శాఖలో పనిచేసే సాంకేతికసిబ్బందితోపాటు మినిస్టిరియల్ స్టాఫ్ ఆయనకు అడ్డుపడి తమకు జనరల్ బదలీలో అవకాశం కల్పించాలని కోరారు. ఉత్తమ్‌కుమార్ తమ సిబ్బందికి ప్రస్తుత ఆర్డర్ వర్తించదని తెలుసుకొని ఆయన ఆశ్చర్యపోయారు. ఉద్యోగులు చాలామంది మారుమూల ప్రాంతాల్లో ఒకేచోట పనిచేస్తున్నారని వారిలో ఉద్యోగతృప్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్నామని కొంతమంది ఎఇఇలు కూడా తెలిపారని వీలైనంత తొందరలోనే డిపిసి వేసి పదోన్నతులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ ఎఇఇ అసోసియేషన్ బండి శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎల్ నాగరాజు మంత్రితో మాట్లాడుతూ టిఎ బిల్లు, పెండింగ్‌లో ఉన్న డిఎలు మంజూరు చేయాలని పెరుగుతున్న ధరల కారణంగా జీవనవ్యయాలు పెరిగిపోతున్నాయని వారు తెలిపారు.

# సినీ పరిశ్రమలో దోపిడి

## ఆదుకోవాలని జూనియర్ ఆర్టిస్టుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమలో ఆర్థిక దోపిడీ ఒక మహమ్మారిలా వ్యాపించిందని సినీ ఆర్టిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలపై దృష్టి సారించాలని తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్టుల యూనియన్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చిత్ర పరిశ్రమలో ప్రధానంగా జూనియర్ ఆర్టిస్టులు అడుగడుగునా సమస్యలు, వంచనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సభ్యత్వం లేని వారిని షూటింగ్‌లకు పంపుతూ కొందరు ఏజెంట్లు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించింది. దీంతో అసలైన ఆర్టిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ఏజెంట్ల వ్యవహారంలో వేలాది మంది జూనియర్ ఆర్టిస్టులు పూట గడవని దుస్థితిలో కాలం గడుపుతున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకుని వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.

# మానవీయతకు చిహ్నాలు బోనాల పండుగ

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి




గురువు కరాటే కళ్యాణిని సత్కరిస్తున్న కోలేటి దామోదర్‌గుప్తా, దైవజ్ఞశర్మ, లలితారావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 8, ప్రభాతవార్త :** తెలంగాణలో బోనాలు, బతుకమ్మ సామాజిక దృక్పథంలో మానవీతను కూడుకున్నవని, తరతరాలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారని రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మికతలకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అద్భుత ప్రదర్శినలిచ్చిన కళాకారులను అభినందించారు. మన తల్లి అమ్మవారికి ప్రతీక.. ఆమెను ప్రేమాభిమానాలతో గౌరవించుకొని, పూజించికొని ఆశీస్సులు పొందుదాయమని చిన్నారులకు సూచించారు. సమస్త జీవరాసికి మూలభూతమైన అమ్మవారిని ఘనంగా పూజించడం ఆనవాయితీ అని భారతీయతను, సంస్కృతిని, గోవును ప్రేమిద్దాం, అభిమానిద్దాం, పాటించి దైవానికి దగ్గరగా ధన్యులమౌదామని దైవజ్ఞశర్మ అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రాష్ట్ర పండుగగా జరుపుకొనే బోనాల జాతర కళాకారులను ప్రదర్శనలతో వేదికను ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, ప్రత్యేక ఆహ్వానితులు బహుముఖ ప్రజ్ఞాశీలి కరాటే కళ్యాణి, దైవజ్ఞశర్మ, సంస్థ అధ్యక్షురాలు లలితరావు తదితరులతో కలిసి వివిధ కళల 18మంది గురువులను ఘనంగా సత్కరించి, కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.



విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరుద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# డిఎస్సీ కింద 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి


## కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగుల అరెస్టు

## సిఎం జోక్యం చేసుకోవాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డిఎస్సీ కింద 25 వేల టీచర్ పోస్టులు పెంచి భర్తీ చేయాలని, పరీక్షలకు 3 నెలలు సమయం కేటాయించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు, విద్యార్థులు సోమవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారు రోడ్డు మీద బైఠాయించారు. కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్ళడానికి ప్రయత్నించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ఆనేక మంది నిరుద్యోగులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పిఆర్‌సి కమిటీ రిపోర్టులో పేర్కొందని, సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని టీచర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పగిళ్ళ సతీష్, రాందేవ్, నిఖిల్, ప్రీతమ్, స్వాతి, శశి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజమే వైద్యుల ధ్యేయం కావాలి

## రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు




వైద్యరత్న అవార్డుగ్రహీతలతో వకుళాభరణం, చిన్నారెడ్డి, పద్మరాజు, మల్లికార్జున్‌రావు, దైవజ్ఞశర్మ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 8, ప్రభాతవార్త :** సమాజహితం కోసం నిబద్ధత, వైద్యవృత్తిని అంకిత భావంతో పనిచేస్తున్న వైద్యోనారాయణ హరి .... వైద్యులు దైవంతో సమానమని, ఆరోగ్య సమాజమే వైద్యుల ధ్యేయం కావాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అందుకునే పురస్కారం ఒక మనిషికి ఆక్సిజన్ వంటిదని, మన సేవాధర్మాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ప్రజలకు తద్వారా సమాజానికి తమకు వీలైనంత ఎక్కువగా సముచిత సేవలందించాలని వకుళాభరణం వైద్యులను కోరారు. డాక్టర్లు ఆయా విభాగాల్లో అత్యున్నత ప్రమాణాలు, సేవానిరతి, నైపుణ్యత, ప్రజాసేవలను గుర్తించి జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని మథర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున రావు నిర్వహణలో వైద్యరత్న-2024 అవార్డులతో సత్కరించడం ఎంతో సబబుగా ఉందని వారి సేవలను అభినందించారు. మథర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరం ఏపి ప్రభుత్వ మాజీ విప్ రుద్రరాజు పద్మనాభరాజు సభాధ్యక్షతన జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసి డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, తెలం గాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ డా. జి.చిన్నారెడ్డిలు విశిష్ట అతిథులు ప్రొఫెసర్ డి.కె.రెడ్డి, దైవజ్ఞశర్మ, సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయి నాథ్, సాయి కుమార్ తదితరులతో కలిసి వైద్యరంగంలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులను ఘనంగా సత్కరించి వైద్యరత్న పురస్కారాలను ప్రదానం శుభాభినందనలు తెలిపారు.

# బదలీ అయిన ఉపాధ్యాయుల విడుదలకు చర్యలు తీసుకోవాలి

## విద్యా శాఖ ముఖ్య కార్యదర్శికి యుఎస్‌పిసి, జాక్టో నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల బదలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను విడుదల చేసి పాఠశాలల్లో అవసరాలకి అనుగుణంగా సర్దుబాటు చేయాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ), జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్(జాక్టో) నేతలు సోమవారం సచివాలయంలో బుర్రా వెంకటేశంని కలిసి సమస్యలను వివరించారు. పలు అవాంతరాలను అధిగమించి ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను సజావుగా పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యా శాఖ అధికారులకి యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు అభినందనలు తెలిపారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియలో సమయాభావం, సాంకేతిక సమస్యల వలన కొందరు ఉపాధ్యాయులు నష్టపోయారని.. ఎస్‌జీటీ వెబ్ ఆప్షన్స్ సందర్భంలో అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేస్తూ ఖాళీలను బ్లాక్ చేయటం, సమయం తక్కువగా ఇవ్వటం, బదలీ అయిన అందరినీ రిలీవ్ చేయకపోవడం వలన పలువురు ఉపాధ్యాయులకి నష్టం కలిగిందన్నారు. పదోన్నతుల్లో నాన్ జాయినింగ్ లెఫ్ట్ ఓవర్ ఖాళీలకి రెండవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని, మల్టీజోన్-1, 1లలో ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని కోరగా.. అందుకు సంబంధించి నిర్ణయం తీసుకున్నామని త్వరలోనే షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారని యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు జంగయ్య,చావ రవి, సదానందంగౌడ్, అశోక్ కుమార్, నాగిరెడ్డి, లింగారెడ్డి, పోచ్య తదితరులు తెలిపారు.

# ఎసిబి అధికారులమంటూ ఎంపిడిఒకు టోకరా!

## రూ. 5లక్షలు వసూలు చేసిన కేటుగాళ్లు
## పోలీసులకు బాధితుడి ఫిర్యాదుతో
## నిందితులను పట్టుకున్న పోలీసులు
## వివరాలు వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

**తాండూరు, జులై 8, ప్రభాతవార్త :** ఏసీబీ అధికారుల మంటూ ముగ్గురు కేటుగాళ్ళు ఏకంగా ఎంపీడీఓకే టోకరా పెట్టారు. మీపై ఏసీబీకి ఫిర్యాదు వచ్చిందంటూ రూ.5లక్షలను వసూళ్ల చేశారు. తేరుకున్న బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చాకచక్యంగా నిందితులను గుర్తించి కటకటాలకు తరలించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పోలీస్టేషన్‌లో వెలుగులోకి వచ్చింది. ఇందకు సంబందించిన వివరాలను సోమవారం తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి మీడియాకు వెల్లడించారు. తాండూరు పట్టణం ముత్యాలగల్లికి చెందిన బండి లక్ష్మప్ప సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో ఎంపీడీఓగా పనిచేస్తున్నారు. గత నెల 18న గుర్తు తెలియని వ్యక్తులు లక్ష్మప్పకు ఫోన్ చేసి.. ఏసీబీ డిఎస్పీ అధికారులమంటూ.. మీపై ఏసీబీకి ఫిర్యాదు వచ్చిందని.. మీకు సంబందించిన పూర్తి సమాచారం మావద్ద ఉందని..నిందితులు సదరు అధికారికి రూ. 5లక్షలను డిమాండ్ చేశారు.
డబ్బులు ఇవ్వకుంటే మీపై కేసు నమోదు చేస్తామని బెదిరాంచారు. దీంతో భయపడిన ఎంపీడీఓ నిందితులు ఇచ్చిన 5 వేర్వేరు నెంబర్లకు ఫోన్ ఫే, గూగుల్ ఫే ద్వార రూ.5లక్షలను పంపించాడు. అనుమానం వచ్చిన ఎంపీడీఓ వెంటనే తాండూరు పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. నిందితులకు డబ్బులను పంపించిన ఫోన్‌పే, గూగుల్ పే నెంబర్ల ద్వార నిందితుల గురించి ఆరా తీశారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్‌కు చెందిన తరుణ్‌గౌడ్, అదే గ్రామానికి చెందిన ముజాహిద్, ఆధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా కొట్టాలపల్లి గ్రామానికి చెందిన నూతేటి జయక్రిష్ణగా పోలీసులు గుర్తించారు. సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు తాండూరు పోలీసులు మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో తరుణ్‌గౌడ్, ముజాహిద్ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు నూతేటి జయక్రిష్ణ పరారీలో ఉన్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులు ఒక్కొక్కరి వద్ద రూ. 50వేల చొప్పున రూ.1లక్ష నగదుతో పాటు రెండు సెల్ ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 31కేసులు, తెలంగాణలో 3కేసులు ఉన్నాయని వెళ్లడించారు. నిదితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహారించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ అంజద్, కానిస్టేబుళ్లు శివ, షబ్బీల్, సాయప్ప, మహేష్‌లను డిఎస్పీ అభినందించి రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

# మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా సదస్సులు

## 17 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ
## రాష్ట్ర వామపక్ష పార్టీల తీర్మానం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదదాడులకి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులను నిర్వహించాలని వామపక్ష పార్టీలు తీర్మానం చేశాయి. రాష్ట్రంలో బీజేపీ ఓట్లు- సీట్లు పెరిగిన నేపథ్యంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు సంబంధించిన సంస్థలు మైనారిటీల మీద దాడులు మరింత విస్తృతంగా చేస్తున్నాయని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. వామపక్ష పార్టీల సమావేశం సోమవారం ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశంలో సీపీఎం తరపున ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున ఈటీ నరసింహా, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నుంచి రమ, రాంచందర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి గోవర్ధన్, ఎంసీపీఐ నుంచి వనం సుధాకర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి ఎం శ్రీనివాస్, ఆకుల పాపయ్య, ఎస్‌యూసీఐ(యూ) నుంచి రవితేజ, ఆర్ఎస్‌పీ నుంచి జానకిరాములు పాల్గొన్నారు. మెదక్ పట్టణంలో 4 గంటలపాటు ఆస్తుల విధ్వంసం చేయడంతోపాటు బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, జనగామ తదితర ప్రాంతాల్లో గోరక్షణ పేరుతో దాడులు చేశారని ఆక్షేపించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## దోమల నివారణ, డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
## మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్



జిహెచ్‌ఎంసి అధికారులతో సమావేశమైన దానకిశోర్,చిత్రంలో కమిషనర్ అమ్రపాలి తదితరులు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు సీజనల్ వ్యాధుల, డెంగ్యూ జ్వరాల భారీన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ అధికరులను అదేశించారు. ఈమేరకు సోమవారం సచివాలయంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి, అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు , డిప్యూటీ కమిషనర్లు, ఆరోగ్యవిభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను పూర్తిస్థాయిలో అరికట్టడం, దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించడం, స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు, నాలాల్లో స్ప్రే ఆపరేషన్స్ చేపట్టడం , స్థానిక ప్రజా ప్రతినిధులు, మీడియా సహకారంతో డెంగ్యూ జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్, ప్రతికాలనీలో వాలంటీర్స్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుని ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలోని 268 బస్తీ దవాఖానాలను ప్రతిరోజు డిప్యూటీ కమిషనర్లు, సహాయక మెడికల్ అధికారులు సందర్శించి రోజువారీగా నమోదువుతున్న డెంగ్యూ జ్వరాల వివరాలను సేకరించి వాటి తీవ్ర పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జూన్ చివరకు 148 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదయ్యాయని గత సంవత్సరంతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఈసంవత్సరం కూడా కేసులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్అండ్‌బి భవన్‌లో సోమవారం మల్‌రెడ్డి రాంరెడ్డి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ కుమార్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్య తదితరులు మల్‌రెడ్డి రాంరెడ్డిని సత్కరించారు. ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్స్ మధుసూదన్‌రెడ్డి, మెహన్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు సమక్షంలో రాంరెడ్డి నియామకపత్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం పరితపించి, ప్రతి పేదోడి గుండెల్లో బతికున్న అమరుడు వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్లను ప్రకటించడం గర్వంగా ఉందన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం మరింత బాధ్యత పెంచిందన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

# డ్రగ్స్ కేసులో 'మా' సపోర్టు కావాలి

## అధ్యక్షుని కలిసి లేఖ సమర్పించిన నటి హేమ

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త :** బెంగళూరు డ్రగ్ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటి హేమపై మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) చర్యలు తీసుకుని అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసింది. బెయిల్‌పై బయటకు వచ్చిన ఆమె తాజాగా మూవీ అధ్యక్షులు మంచు విష్ణువర్ధన్‌కు ఒక లేఖ రాసింది. అంతేకాకుండా విష్ణును కలిసి స్వయంగా లేఖను అందచేసింది. దీంతో పాటు, తన డ్రగ్ పరీక్షకు సంబంధించిన రిపోర్డును కూడా దీంతో జత చేసింది. తాను దాదాపు దశాబ్ద కాలంగా మా అసోసియేషన్‌లో సభ్యురాలిగా ఉన్నానని, బైలా ప్రకారం ఎటువంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా సభ్యత్వం నుండి తొలగించడం సరికాదని లేఖలో పేర్కొంది. ఇటీవల తాను డ్రగ్ పరీక్ష చేయించుకుంటే అందులో నెగిటివ్ వచ్చిందని, త్వంలోనే పోలీసులు జరిపిన పరీక్షల వివరాలు బయటకు వస్తాయని తెలిపింది.

# ఎసిబి వలలో హవేలీ ఘనపూర్ ఎస్ఐ



ఎబిసి చిక్కిన ఎస్ఐ ఆనంద్‌గౌడ్

**హవేలిఘనపూర్, జులై 8, ప్రభాత వార్త:** మెదక్ జిల్లా హవేలీఘనపూర్ ఎస్ఐ ఆనంద్‌గౌడ్ లంచం కేసులో సోమవారం అవినితి నిరోధక శాఖ అధికారులకు పట్టు బడ్డాడు. గత నెల 27న గంగులు అనే వ్యక్తికి చెందిన ఇసుక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అన్ని పత్రాలు ఉన్నా వదిలిపెట్టేందుకు ఎస్ఐ లంచం డిమాండ్ చేశాడు. దీంతో గంగులు ఏసీబీని ఆశ్రయించాడు. ఇవాళ అతడి నుంచి ఎస్ఐ ఎజెంట్ మస్తాన్ రూ.20వేలు లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. ఎస్ఐ ఆదేశం మేరకే తాను డబ్బును తిసుకున్నట్లు మస్తాన్ తెలిపారు. దీంతో ఎస్ఐపై కేసు నమోదైంది. ఇటీవల మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఏసీబికి పట్టుబడిన విషయం తెలిసిందే.

# అప్‌గ్రేడేషన్ తర్వాత పదోన్నతులు పొందని భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

## పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్ఎల్‌టిఎ-టిఎస్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణలో జూన్‌లో జరిగిన భాషా పండితుల అప్‌గ్రేడేషన్ తరువాత పదోన్నతులు పొందని భాషా పండితులకి పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయం సంస్థ-తెలంగాణ రాష్ట్రం (ఎస్ఎల్‌టీఏ- టీఎస్) పాఠశాల విద్య డైరక్టర్‌కి విజ్ఞప్తి చేసింది. ఇందుకి సంబంధించి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గౌరీశంకర్, నాయకులు మర్రిపల్లి రమేష్, కానుగుల భద్రయ్య సోమవారం పాఠశాల విద్య డైరక్టర్‌ని సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 8630 తెలుగు, హింధీ, ఉర్ధూ భాషా పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్‌గా ఉన్నతీకరించే క్రమంలో జిల్లాల వారీగా ఎదురైన వివిధ సమస్యలను పరిశీలించాలని కోరారు. 317 జీవో, స్పౌజ్ కేటగిరీ, వీడో కేటగిరీ, ముచ్యూవల్ ట్రాన్స్‌ఫర్స్, రోస్టర్ పాయింట్స్ మొదలగు అంశాలను పరిశీలించి, క్రోడీకరించడంలో ఏర్పడిన అసంతులనం వలన పండితుల పదోన్నతులలో కొందరు పదోన్నతి పొందలేకపోయారని తెలిపారు. కావున జిల్లాల వారీగా తుది జాబితాలో జరిగిన లోపాలను గుర్తించి, పరిశీలించి సరిదిద్ది పదోన్నతి కోల్పోయిన వారికి సత్వర న్యాయం చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో పదోన్నతులు పొందని భాషా పండితులు ఎందరు ఉన్నారో వారికి సరిపడ స్కూల్ అసిస్టెట్ భాషల ఖాళీలు ఆయా జిల్లాల్లో ఉన్నాయన్నారు.

# ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

### మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి రష్యా మొదటి డిప్యూటీ ప్రధాని డెనిస్ మాంతురోవ్ ఘనస్వాగతం

### నేడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోడీ ద్వైపాక్షిక చర్చలు



సోమవారం రష్యా ఎయిర్‌పోర్టులో సాయుధబలగాల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రధాని మోడీ

**మాస్కో, జులై 8:** ప్రధానమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి విదేశీ పర్యటనగా ప్రధాని మోడీ రష్యాకు చేరుకున్నారు. మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో రష్యా మొదటి డిప్యూటీ ప్రధాని డెనిస్ మాంతురోవ్ ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోనే మోడీ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత ప్రత్యేక వాహనాల్లో అధ్యక్షభవనంవైపు తరలివెళ్లారు. మంగళవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రెండుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం మరింత ముందుకువెళుతుందని ఆశిస్తున్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం వెల్లడించారు. అలాగే మోడీ తన పర్యటనలో రష్యాలో ఉన్న భారతీయ సంతతి కుటుంబాలతో కూడా ముఖాముఖి నిర్వహిస్తారని విదేశాంగశాఖప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. పాశ్చాత్య ఆంక్షలున్నప్పటికీ రష్యాతో సుదీర్ఘకాలంగా భారత్ స్నేహబంధం కొనసాగిస్తోంది.ద్వైపాక్షిక సహకారంమరింతగా వృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందని మోడీ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కాగానే తన వ్యాఖ్యలుగా సోషల్‌మీడియాలో విదేశాంగశాఖ పోస్టు చేసింది. శాంతియుత సుస్థిర ప్రాంతంగా కొనసాగేందుకే రెండుదేశాలు సమన్వయంతో పని చేస్తాయని మోడీ అన్నారు. భారత్‌కు ముడిచమురు, ఆయుధ సరఫరాల్లో కీలక భాగస్వామిగా రష్యా కొనసాగుతోంది. 2019లోనే ప్రధానిమోడీ రష్యాలో పర్యటించారు. ఆ తర్వాత పుతిన్ ఢిల్లీలో రష్యా భారత్ ద్వైవార్షిక సదస్సుకు వచ్చారు. కోల్డ్‌వార్ సమయంనుంచి కూడా భారత్ రష్యా సుదీర్ఘసంబంధాలు కనొసాగిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రపట్ల భారత్ ఆచితూచి వ్యవహరించింది. అంతేకాకుండా భారత్ మధ్యవర్తిత్వంకోసం ప్రపంచదేశాలు కూడా ఒత్తిడి చేసాయి. భారత్ దౌత్యపరంగా వ్యవహరిస్తూ చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఈసమస్యకు పరిష్కారం లభిస్తుందని, యుద్ధాలయుగం ముగిసిందని శాంతిచర్చలే ఇపుడు కీలకమని భారత్ వెల్లడించిందికూడా. ఇదే అంశాన్ని గతంలో కూడా పదేపదే ప్రకటిస్తూ వచ్చింది. అలాగే సుదీర్ఘకాలంగా రష్యా భారత్‌కు ఆయుధ సరఫరాదారుగా నిలిచింది. ఇటీవలికాలంలో ఆయుధ దిగుమతి తగ్గించినా రష్యాచమురును భారీస్థాయిలో భారత్ కొనుగోలు చేసింది. అంతేకాకుండా యూరోప్‌లోని కొనుగోలు దారులనుంచినిలిపివేసి ఇంధన సరఫరా రష్యానుంచే కొనసాగించింది. రష్యానుంచి భారత్‌కు నెలనెలా వస్తున్న ముడిచమురు ధరలను రాయితీకే ఇచ్చింది. గతేడాది జూలై నుంచి పరిశీలనచేస్తే ఈఏడాది మేనెలలో ఎనిమిదిశాతం ఎక్కువ కొనుగోలుచేసింది. రష్యానుంచి మోడీ పొరుగునే ఉన్న ఆస్ట్రియా దేశానికి వెళతారు. రాజధాని వియన్నాలో ఆదేశ ప్రధాన మంత్రితోపాటు భారత సంతతి కుటుంబాలనుకూడా కలుసుకుంటారు.1983లో ఇందిరా గాంధీ పర్యటన తర్వాత ఆస్ట్రియాలో మొట్టమొదటిసారి భారతప్రధాని పర్యటిస్తున్నారు.

## అప్పుల బాధతో ముగ్గురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, జూలై 8, ప్రభాతవార్త:** పంటలు కలసి రాక, చేసిన అప్పులు తీరే మార్గం లేక రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గడచిన 24 గంటల్లో వీరు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలు రాష్ట్రంలోని కొత్తగూడెం, వరంగల్, జనగామ జిల్లాల్లో చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లా వర్ధనపేట్ ప్రాంతంలోని బానోత్ రాందాస్, కమలమ్మ దంపతులు 9 ఎకరాలను కౌలుకుతీసుకుని అప్పులు చేసి పెట్టుబడిపెట్టి పత్తి సాగు చేశారు. అయితే రెండు సార్లు పత్తి విత్తులు నాటినా మొలకలు రాలేదు. విత్తనాలు సరిగా మొలకెత్తకపోవడంతో పాటు, అప్పులు మీద పడటతో వాటిని తీర్చే పరిస్థితి లేకపోగా, కుటుంబ పోషణ భారంగా మారడంతో కమలమ్మ (35) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అలాగే కొత్తగూడెం జిల్లా జానకీపురానికి చెందిన రైతు పిట్టల లక్ష్మయ్య (40) తనకు 3 ఎకరాలతో పాటు, మరికొంత భూమిని కౌలుకు తీసుకుని, వరి, పత్తి, మిర్చి సాగు చేస్తున్నారు. పెట్టుబడి నిమిత్తం కొంత అప్పులు చేశారు. అయితే పంటల దిగుబడి రాకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. దీనికి తోడు కుటుంబ సభ్యుల అనారోగ్యం, పిల్లల చదువుల కోసం మరిన్ని అప్పులు చేయడంతో సాగు దెబ్బతిని అవి తీరే మార్గం కనిపించక పొలంలో పురుగులమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇక జనగామ జిల్లా రఘునాథపల్లె మండలంలోని కెతావత్ సంతోష్, సరోజ దంపతులు తమకున్న నాలుగున్నర ఎకరాల భూమిలో పంటలు సాగు చేస్తున్నారు. పంటలు సరిగా పండగ, దిగుబడి రాక అప్పులు తీరేనఅవకాశం లేక భర్తతో గొడవ పడి మనస్థాపానికి గురైన సరోజ పురుగుల మందు తాగి బలవంతంగా ప్రాణాలు తీసుకుంది.

# పూరీ బీచ్‌లో రాష్ట్రపతి మార్నింగ్ వాక్



**భువనేశ్వర్, జులై 8:** ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం పూరీ బీచ్‌లో మార్నింగ్ వాక్‌తో తన దినచర్యను మొదలుపెట్టారు. సాధారణంగా ఎప్పుడూ చీరకట్టులో కనిపించే ద్రౌపది ముర్ము వాకింగ్‌కు వీలుగా ఉండేలా పంజాబీ డ్రెస్ ధరించారు. అలాగే వాకింగ్ షూస్ ధరించి బీచ్‌లో కలియదిరిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి భవన్ కార్యాలయం రాష్ట్రపతి ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము భావోద్వేగపూరితమైన పోస్టను నెటిజన్లతో పంచుకున్నారు. 'మానవాళి జీవిత సారాంశాన్ని తెలియజెప్పడంతో పాటు మనం ప్రకృతిలో భాగమని గుర్తుచేసే కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. పర్వతాలు, అడవులు, నదులు, సముద్ర తీరాలు మనకు అంతర్లీనంగా ఏదో చెబుతుంటాయి. ఈ రోజు తీరం వెంబడి నడిచినప్పుడు అక్కడి పరిసరాల్లో వీస్తున్న పిల్లగాలులు, అలల హోరు, అనంత సముద్ర జలాలతో కలిసి ఒకే రకమైన అనుభూతిని చెందాను. ఇదో ధ్యాన అనుభూతి. ఇది నాలో అంతర్లీనంగా గాఢమైన శాంతిని కలిగించింది. ఇలాంటి అనుభూతిని నేనేమీ ఒంటరిగా పొందలేదు. మన జీవితాలను అర్థవంతంగా మార్చే, మనల్ని నిలబెట్టే మనకన్నా ఎన్నో రెట్లు పెద్దదైనది ఎదురైనప్పుడు మనమంతా ఇదే అనుభూతి చెందుతాం అని రాష్ట్రపతి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రోజువారి ఉరుకుల పరుగుల జీవితంలో మనం ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని కోల్పోతున్నాం. ప్రకృతిని జయించామని భావిస్తూ స్వల్పకాలిక ప్రయోజనాల కోసం ప్రకృతిని నాశనం చేస్తున్నాం. దాని ఫలితాన్ని మనమంతా ఇప్పుడు అనుభవిస్తున్నాం. ఈ యేడాది వేసవిలో దేశమంతా వడగాల్పులతో అల్లాడింది, కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా భారీ వాతావరణ మార్పులు సాధారణం అయిపోయాయి. వచ్చే కొన్ని దశాబ్దాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారబోతోంది అంటూ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. భూమిపై 70 శాతానికిపైగా మహాసముద్రమే విస్తరించింది. గ్లోబల్ వార్మింగ్ వల్ల నిరంతరం సముద్రమట్టాలు పెరుగుతున్నాయి. ఇది తీర ప్రాంతాలకు ముప్పుగా మారుతోంది. మరోవైపు వివిధ రకాల కాలుష్యాల కారణంగా సముద్రాలు, అందులోని మొక్కలు, జీవజాలం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతి ఒడిలో నివసించే వారు అనుసరించే సంప్రదాయాలు మన ఈ సమస్యల పరిష్కారానికి దారి చూపుతాయి. ప్రభుత్వ స్థాయిలో పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడంతోపాటు ప్రజలంతా ప్రకృతి పరిరక్షణకు చిన్న చిన్న అడుగులు వేస్తే మనం ఈ సమస్యల నుంచి బయటపడతాం. భద్రమైన భవిత కోసం మనమంతా వ్యక్తులుగా ఏం చేయగలమో చేద్దామని ప్రతి'జ్ఞ చేద్దాం. భావి తరాల కోసం మనం ఈ పని చేయాలి' అని ముర్ము మరో పోస్ట్‌లో కోరారు.



## 9కార్ప్స్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి

### నలుగురు సైనికులు దుర్మరణం, ఆరుగురికి తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ,జులై 8:** జమ్ముకాశ్మీర్‌లోని కతువాజిల్లాలో ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రమూకలు చేసిన దాడిలో నలుగురు సైనికులు చనిపోగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇండియన్ ఆర్మీ 9కార్ప్స్‌కు చెందిన కాన్వాయ్ ఆప్రాంతంలో గస్తీకి వెళుతుండగా ముష్కరులు నక్కినక్కి కాల్పులుజరిపినట్లు తెలుస్తోంది. ఇందుకు ప్రతిగా ఆర్మీ కాన్వాయ్ సిబ్బంది కూడా ప్రతిదాడులు చేసారు. కతువాజిల్లాలోని మాచేడి ప్రాంతంలో ఈ దాడిజరిగింది. ఈప్రాంతం మొత్తం భారత సైన్యం 9కార్ప్స్ పరిధిలోనే ఉంటుంది. గడచిన కొన్ని నెలలుగా జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులు పెరిగిపోయాయి. ఆర్మీ కాన్వాయ్, ఆర్మీ వాహనాలే లక్ష్యంగా దాడులుచేస్తున్నారు. ముష్కరులకోసం అన్ని పోలీస్ దళాలు కలిసి ఉమ్మడి గాలింపుచర్యలుచేపట్టాయి. రాజౌరి జిల్లాలోని మాజెకోట్ మిలిటరీ స్థావరంపై దాడిలో ఒక సైనికుడికి తీవ్ర గాయాలు అయిన తర్వాత ఆప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసుల సంయుక్త గాలింపు చర్యలు ముమ్మరం అయ్యాయి. ఎదురుపడిన చోటల్లా సైనికులపై ముష్కరులు కాల్పులకు తెగబడుతున్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై హైకోర్టులో విచారణ

### వాదనల తదుపరి గురువారానికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై8:** బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సోమవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. వారిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. దానం నాగేందర్,కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుతో సహా ఆర డజన్ మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దానం,కడియం, వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బిఆర్ఎస్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కోరింది. అనంతరం ఆయన చర్యలు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదు చేయడంతో పాటు ఆ ముగ్గురునీ అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కేపి వివేకానంద, హుజురాబాద్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి కొద్దిరోజుల క్రితం వేర్వేరుగా హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలోనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదంటూ పిటిషన్ల తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 3 నెలల్లో అనర్హత వేయాలన్న సుప్రీంకోర్టు తీర్పులను స్పీకర్ అమలు చేయడం లేదనే విషయాన్ని తెలంగాణ హైకోర్టు దృష్టికితీసుకెళ్లారు.వారి వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్

### ఆయన జ్ఞాపకాలు శాశ్వతం: సిఎం రేవంత్

### ఎపిపిసిసి చీఫ్ షర్మిల నేతత్వంలో మంగళగిరిలో ఘనంగా వైఎస్ 75వ జయంతి వేడుకలు

### హాజరైన కెవిపి, డి.సిఎం భట్టి తదితరులు



సోమవారం మంగళగిరిలో జరిగిన వైఎస్ జయంతి కార్యక్రమానికి హాజరైన సిఎం రేవంత్. చిత్రంలో ఎపి పిసిసి చీఫ్ షర్మిల, కెవిపి, తెలంగాణ మంత్రులు మంత్రులు భట్టి, పొన్నం, పొంగులేటి తదితరులు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ జ్ఞాపకాలు మనకు శాశ్వతం అని, ఆయన సంక్షేమ పథకాల సృష్టికర్త అని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మన కుటుంబంలో వైఎస్సార్ ఒకరని అన్నారు. వైఎస్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదవాళ్ల గుండెల్లో బలపడు తున్నాయనిచెప్పారు. సోమవారం ఏపిలోని మంగళగిరిలోని సికె కన్వెన్షన్ సెంటర్‌లో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ, వైఎస్సార్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదల గుండెల్లో బలపడుతున్నాయని తెలిపారు. ఆయన లేని లోటు మనకు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు. ఇక్కడ పార్టీ బలహీనంగా ఉన్నా అభిమానులకు కొదవ లేదన్నారు. వైఎస్సార్‌తో తనకు భిన్నమైన అభిప్రాయం ఉందని అన్నారు. మొదటిసారి శాసన మండలిలో తాను అడుగుపెట్టా నని, వైఎస్సార్ దృష్టిలో పడాలని మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిడని అని అన్నారు. పిల్లవాడు అనే కాకుండా, మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిని అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా వైఎస్సార్ తీరు మనకు ఆదర్శమని తెలిపారు. ఎవరు వినతి పత్రం ఇచ్చినా.. అందరికీ సమయం ఇచ్చేవారని అన్నారు. ప్రజాదర్బార్‌లో అన్ని వినతులు స్వీకరించేవారిని తెలిపారు. ప్రతిపక్ష హోదానుంచి 2004లోకాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందన్నారు. 1999 స్ఫూర్తిని వైఎస్ షర్మిల ఎపిలో కొనసాగిస్తున్నారని అన్నారు. ఎపిలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్ షర్మిలనే అని అన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్,పవన్ అని అన్నారు. ఇక్కడ అంతా పాలక పక్షమే అని అన్నారు. అంతా బిజెపి పక్షమే అని పేర్కొన్నారు. ఇవాళ ఎపిలో నప్రజల పక్షం వైఎస్ షర్మిల మాత్రమే అని అన్నారు.షర్మిల మాత్రమే ప్రజా సమస్యల మీద కొట్లాడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులకు వారసత్వం రావటం కాదని, ఆయన ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన నాయ కులు అని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన వారసులుఅన్నారు. వైఎస్సార్ ఆశాయాలను కొనసాగించటం కోసమే షర్మిల బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఎపిలో కాంగ్రెస్ పారీన బల పడేందుకు మేం అండగా ఉంటామన్నారు. ఇవాళ మంత్రి వర్గాన్ని మొత్తం తీసుకు రావటం ఇందుకు నిదర్శమని అన్నారు. కడపకు ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారని, నిజంగా ఉప ఎన్నికలు వస్తే కడపల్లో గల్లి గల్లి తిరిగేబాధ్యత నేను తీసుకుంటా నని అన్నారు. ఎక్కడ పోగట్టుకున్నాం... అక్కడ నుంచే గెలుపు సాధిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి రాహుల్‌గాంధీ రావాల్సి ఉందని, మణిపూర్‌లన ఉన్న పరిస్థితులు కార ణంగా రాలేకపోయారన్నారు. కాగా రాహుల్ ఆదేశాలతోన ఆయన వ్యక్తిగా తాను ఇవాళ ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, వైఎస్సార్ అంటే ముఖం నిండా చిరునవ్వు అని అన్నారు. ఎంతో మంది నిరుపేదల జీవితం ప్రసాదించే అవకాశం ఇచ్చారన్నారు. వైఎస్సార్ పాలన ఒక చెరగని ముద్ర అని తెలంగాణ సిఎం పేర్కొన్నారు. ఎపిలో ఇవాళ ప్రత్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. చేవెళ్లనుంచి ఇచ్ఛాపురం వరకు 1400 కి,మీ పాదయాత్ర చేశారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నాడు ఎపిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు.

## నేడు ఇందిరా పార్కు వద్ద బిజెపి ధర్నా

**హైదరాబాద్,నజూలై 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బిజెపి నేతలు ధర్నా చేపట్టనున్నారు. కానరానీ మహిళా గ్యారంటీలు కదం తొక్కిన మహిళలు అనే నినాదంతో తెలంగాణ బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం ధర్నాచౌక్ ఇందిరా పార్కు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నాం 1గంటల వరకు బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ధర్నా కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

## ఎన్‌డియే హయాంలో పదిరెట్లు ఎక్కువ ఉపాధి అవకాశాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,నజూలై 8 ప్రభాతవార్త:** యుపిఏ పది సంవత్సరాల హయాంతో పోలిస్తే, ఎన్‌డిఏ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో పదిరెట్లు ఎక్కువ ఉపాధి కల్పన జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భారతీయ రిజర్వుబ్యాంక్ తన వెబ్‌సైట్‌లో మెజరింగ్ ప్రొడక్టివిటీ ఎట్ ది ఇం డస్ట్రిలెవల్ ది ఇండియా కెఎల్‌ఈఎంఎస్(కె-కేపిటల్, ఎల్ లేబర్, ఈ ఎనర్జీ, ఎం- మెటిరియల్, ఎస్ సర్వీసెస్) డేటాబేస్‌ను విడుదల చేసింది. 1980-81 నుంచి 2022-23 వరకు మొత్తం 27 పరిశ్రమల ఉత్పత్తికి సంబంధించి సమగ్ర సమాచారం ఈ డేటాబేస్‌లో ఉంది.



సోమవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఈటల

## ప్రజల సమస్యలపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్ ప్రభుత్వం: ఈటల

**హైదరాబాద్,నజూలై 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. ఫిర్జాదిగూడ నగర పాలక సంస్థలోని పర్వాతాపూర్ గ్రామంలో 350 ఎకరాల్లో సాలార్‌జంగ్ కంచెతో కూడిన భూమి ఉంది. సాయిప్రియా ఎన్‌క్లేవ్‌లో చిన్నచిన్న ఉద్యోగులు, నిరుపేదలు 40 సంవత్సరాల కింద భూములు కొనుగోలు చేశారు. ఇక్కడ భూములను జిహెచ్‌ఎంసి అనుమతి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్కడున్న నిర్మాణాలను అకారణంగా కూల్చివేస్తున్నారు. ఫిర్జాదిగూడలోని పేదల ఇళ్లను కూల్చేయడం దారుణం, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని అడ్డుకుంటామన్నారు. ఈ సమస్యలపై మాట్లాడేందుకు అధికారులకు, మంత్రులకు ఫోన్ చేస్తే వారి నుంచి స్పందన లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్ల క్రమబద్ధీకరణకు శాశ్వత పరిష్కారం చూపుతూ జిఓను 118ని విడుదల చేసిందన్నారు. ఆ జిఓను సక్రమంగా అమలు చేయకుండా ఇష్టానురీతిగా అధికారులు, పోలీసులను అడ్డుపెట్టుకుని ఇండ్లను కూల్చడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమగ్రమైన విచారణ జరిపించాలని, బాధిత పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో నిధుల కొరత, పడకేసిన పారిశుధ్యం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్

**హైదరాబాద్,నజూలై 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయ తీలకు నిధుల కొరత వేధిస్తోందని, పారిశుధ్య పడకేసిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు నిధులు లేవు అన్నారు. కనీసం కార్మికులకు గత నాలుగైందు నెలలుగా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు.గత ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.36వేల కోట్ల అప్పులు చేసింది. కనీసం 40శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఫండ్స్ ఇవ్వలేని పరిస్థితి ఎదురైంది. రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ సొంత నియోజకవర్గంలో కొడంగల్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో మాత్రమే అభివృద్ధి పనులు నిధుల విడుదల చేయడం తప్పితే, రాష్ట్రంలో మిగతా నియోజకవర్గాలను గాలికొదిలేస్తోందన్నారు.

# హైదరాబాద్ పబ్‌లలో 'బ్యాడ్ కల్చర్'ను దాటేసిన డ్రగ్స్ కల్చర్

### మద్యంతో పాటు మాదకద్రవ్యాల వాడకం

### మొన్న లిస్బన్ పబ్, నిన్న ఫుడింగ్ అండ్ మింక్, నేడు ది కేఫ్ పబ్



**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** జంట నగరాలలో వున్న పబ్‌లలో డ్రగ్స్ కల్చర్ పెచ్చరిల్లుతోంది. ఇక్కడ కొనసాగుతున్న అసాంఘీక కార్యకలాపాలపై పోలీసుల నిఘా పూర్తిగా కొరవడింది. ఆయా ప్రాంతాల పబ్‌లలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలతో పాటు మాదకద్రవ్యాల వాడకంపై శాంతి భద్రతల పోలీసులతో పాటు అ బ్కారీ పోలీసులు చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఎక్కువవుతున్నాయి. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ లేదా ఎస్‌ఓటి, టి.నాబ్ అధికారులు దా డులు చేసినపుడు కానీ ఈ చీకటి కార్యకలాపాలు బయటపడడం లేదు. రెండేళ్ల క్రితం బేగంపేట్ లిబ్బన్ పబ్‌లో వెలుగుచూసిన అశ్లీల వ్యవహారం అనంతరం వెలుగు చూసిన బంజారాహిల్స్‌లోని ఫుడింగ్ అండ్ మింక్ పబ్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో రట్టయిన అక్రమ దందా తాజాగా మణికొండలో ది కేఫ్ పబ్‌లో డ్రగ్స్ వా డకం వ్యవహారం అన్ని వర్గాలను షాక్‌కు గురిచేసింది. మణికొండలోని ది కేఫ్ పబ్‌లో ఏకంగా 25 మంది యువతీ యువకులు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలడం సంచలనం రేపింది. హైదరాబాద్‌లో ఓ పబ్‌పై పోలీసుల దాడిలో ఇంత మంది డ్రగ్స్ తీసుకుని దొరికిపోవడం ఇదే తొలిసారి.

హైదరాబాద్‌లో పబ్ కల్చర్ బ్యాడ్ కల్చర్ మార్క్‌ను కూడా దాటేసింది. 1990 దశకంలో నగరంలో అడుగిడిన పబ్ కల్చర్ 2000 తరువాతే పుంజుకుంది. ఆ స మయంలోనే ఐటి పరిశ్రమ హైదరాబాద్‌లో వేళ్లానుకోవడం, లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగాలు లభించడంతో పబ్ కల్చర్‌కు మరింత ఊతం లభించింది. ఇదే స మయంలో రియల్ ఎస్టేట్ రంగంతో పాటు మరికొన్ని రంగాలు బలపడిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని పశ్చిమ మండలం, సైబరాబాద్‌లోని మాదాపూర్ జోన్‌లో వేల సంఖ్యలో సంపన్న కుటుంబాలు, అంతే సంఖ్యలో లక్షలాది రూపాయలు జీతం అందుకునే ఉద్యోగులు స్థిరపడడం, ఇందులో చాలా మంది వారంతర సెలవుల్లో పబ్‌లకు వెళ్లి కొద్దిసేపు సంతోషంగా గడపడం, మద్యం సేవించి సేదదీరడం సాధారణంగా మారింది. ఈ క్రమంలోనే పబ్‌ల సంఖ్య కూడా పెరిగింది. ఒకప్పుడు పదిలో పే వున్న పబ్‌లు నేడు హైదరాబాద్‌లో 40 వరకు వుండగా మాదాపూర్‌లోనే మరో పది వరకు వున్నాయి. పబ్‌లకు రెగ్యులర్‌గా వచ్చే కస్టమర్లకు నిర్వాహకులు రహస్యంగా డ్రగ్స్ అందిస్తున్నారనే అభియోగాలు వున్నాయి. ఏడాదిన్నర క్రితం బంజారాహిల్స్‌లోని ఫుడింగ్ అండ్ మింక్ పబ్‌లో నిర్వాహకులు కొందరు కస్టమర్లకు కొకైన్ సరఫరా చేయడాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా పబ్‌లో ఐదు గ్రాముల కొకైన్ పట్టుబడడంతో ఇక్కడకు వచ్చిన వారిలో కొందరు మాదకద్రవ్యాలు వాడివుంటారని పోలీసులు అనుమానించి కొందరిని విచారించారు. నగరంలో తొలిసారిగా ఫుడింగ్ అండ్ మింక్ పబ్‌లో కొకైన్ లభ్యమయ్యింది. దీంతో నగరంలోని ఇతర పబ్‌లలో కూడా మాదకద్రవ్యాలను వాడుతున్నట్లు నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఆ తరువాత వరుసగా పబ్‌లపై దాడులు చేయసాగారు. ఈ క్రమంలోనే శనివారం మణికొండలోని ది కేఫ్ పబ్‌పై దాడిచేయగా ఆ సమయంలో అక్కడ 50 మంది వరకు మ ద్యం మత్తులో తూలుతూ వున్నారు. వీరిని పరీక్షించగా 25 మంది డ్రగ్స్ సేవించినట్లు తేలింది. వీరంతా ఆయా రంగాలకు చెందిన నిపుణులు కావడం గమనార్హం.

### పబ్‌లలో ఇష్టారాజ్య పరిస్థితులు...పోలీసులు, అబ్కారీ అధికారులకు దండిగా మామూళ్లు

ఇదిలావుండగా హైదరాబాద్‌లోని పబ్‌లలో ఇష్టారాజ్య పరిస్థితులు వున్నాయనే ఆరోపణలు బలంగా వున్నాయి. ఇక్కడకు జంటలుగా వస్తున్న వారు చిత్తం వచ్చినట్లుగా అశ్లీలకరంగా వ్యవహరించే వీలు కల్పిస్తున్నారనే అభియోగాలూ వున్నాయి. మూడేళ్ల క్రితం అమ్నీషియా పబ్‌లో రొమేనియాకు చెందిన మైనర్ బాలిక పార్టీ కోసం తన స్నేహితులతో కలిసి వస్తే కొందరు మైనర్లు, ఇంకొందరు యువకులు కలిసి ఆ బాలికను బలవంతంగా ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడడం అప్పట్లో సంచలనం రేపింది. ఈ ఘటనలో నిందితులందరు అరెస్టవడం, కేసు విచారణలో వుండడం కొసమెరుపు. ఆ ఘటన తరువాత పబ్‌లపై నిఘా వుంచుతామని పోలీసులు చెబుతున్నా ది కేఫ్ పబ్‌లో వెలుగు చూసిన డ్రగ్స్ దందా అంతా ఒట్టిదేనని రుజువు చేసింది. పబ్‌లలో ఇటీవల కాలంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని ఆరోప ణలు వున్నా పోలీసుల తనిఖీ నాంకే వాస్తేగా వుందని విమర్శలు వున్నాయి. మరోవైపు పబ్‌లకు సమీపంలో వున్న బస్తీల ప్రజలకు ఇక్కడి కార్యకలాపాల వల్ల నిత్యం సమస్య లు తప్పడం లేదు. ఈ ప్రాంతాలలో అనధికార పార్కింగ్ ఎక్కువవడం, పబ్‌ల నుంచి చిత్తుగా మద్యం సేవించి బయటకు వస్తున్న యువతీ, యువకులు బ యట రోడ్డుపై హంగామా చేస్తున్న ఉదంతాలు అనేకమార్లు వెలుగు చూశాయి. ఇటీవల కొన్నిచోట్ల పబ్‌ల సమీపంలోని రోడ్లపై మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు దొరికిపోయిన యువతీ యువకులు చాలా మంది వుండడం ఇందుకో ఉదాహరణగా చెప్పాలి. మొత్తం మీద నగరంలోని పబ్‌లు అశ్లీల, అసాంఘీక కార్య కలాపాలకు కేరాఫ్‌గా మారాయని చెప్పాలి.

# 'కలి' టీజర్ విడుదల

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో 'రుద్ర క్రియేషన్స్' సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. కలి మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ నాగ్ అశ్విన్. కలి మూవీ టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను డైరెక్టర్ శివశేషు తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నట్లు టీజర్‌తో తెలుస్తోందని ఆయన అన్నారు. కలి మూవీ టీమ్‌కు నాగ్ అశ్విన్ బెస్ట్ విషెస్ అందచేశారు.

చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, కలి మూవీ టీజర్‌ను డైరెక్టర్ నాగ్ అశ్విన్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. కలి పాత్ర నేపథ్యంలో సాగే ఇంట్రెస్టింగ్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే కలి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు. ఈ చిత్ర నిర్మాత లీలా గౌతం వర్మ మాట్లాడుతూ, నాగ్ అశ్విన్ గారు ఎంతో బిజీగా ఉన్నా మాకు టైమ్ ఇచ్చి కలి మూవీ టీజర్‌ను లాంచ్ చేసినందుకు ఆయనకు థాంక్స్ అన్నారు. కలి మూవీ టీజర్ రిలీజ్ కార్యక్రమంలో క్రియేటివ్ ప్రొడ్యూసర్స్ రాధాకృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. కలి మూవీ టీజర్ ఎలా ఉందో చూస్తే స్వార్థం నిండిన ఈ లోకంలో బతకలేక ఆత్మహత్య



చేసుకునేందుకు సిద్ధమవుతాడు శివరామ్. ఉరి వేసుకునే సమయానికి అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. శివరామ్ జీవితంలో జరిగిన విషయాలన్నీ ఆ వ్యక్తి చెబుతుంటాడు. తన జీవితంలో జరిగిన ఘటనలు ఆ అపరిచితుడికి ఎలా తెలిశాయని ఆశ్చర్యపోతాడు శివరామ్. పెళ్లి చేసుకుని సంతోషంగా భార్యతో ఉన్న శివరామ్ ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు? అతని ఇంటికి వచ్చిన అపరిచితుడు ఎవరు? అతనికి శివరామ్ జీవితంలో విషయాలన్నీ ఎలా తెలిశాయి? కళ్ల ముందే శివరామ్ ఉంటే అతని పోలిక ఉన్న డెడ్ బాడీ ఎలా వచ్చింది? ఇలాంటి ఆసక్తికర అంశాలతో కలి టీజర్ క్యూరియాసిటీ క్రియేట్‌చేస్తోంది. నటీనటులు: ప్రిన్స్, నరేష్‌అగస్త్య, నేహా కృష్ణన్, గౌతం రాజు, గుండు సుదర్శన్, కేదార్ శంకర్, మని చందన, మధుమణి తది తరులు. సంగీతం: జీవన్ బాబు, ఎడిటర్: విజయ్ కట్స్, సినిమాటోగ్రఫీ- నిషాంత్ కటారి, రమణ జాగర్లమూడి, పాటలు: సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రాధాకృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఫణీంద్ర, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా, సమర్పణ: కె.రాఘవేంద్ర రెడ్డి, నిర్మాత: లీలా గౌతమ్ వర్మ, రచన, దర్శకత్వం: శివ శేషు.

# ఈ నెల 12న 'భారతీయుడు2' రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీభాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి.



ఇక ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఇటీవల ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్ మాట్లాడుతూ..'నేను చెప్పాల్సిన మాటలన్నీ నా వాయిస్‌లో బ్రహ్మానందం చెప్పేశారు. 52 ఏళ్లక్రితం టెక్నీషియన్‌గా నా ప్రయాణం మొదలైంది. ఇన్నేళ్లుగా నాకు తోడుగా ఉన్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. మూడుతరాలు నన్ను ప్రేమిస్తూ, ప్రోత్సహిస్తూ ఇక్కడివరకు తీసుకొచ్చారు. భారతీయుడు రిలీజ్ అయినప్పుడు ఈ స్వీకెల్ గురించి ఆలోచించలేదు. భారతీయుడు భారీ హిట్ అయింది. 28ఏళ్ల తర్వాత మళ్లీ అదే దర్శకుడు, అదే పాత్ర నాకు రావడం అదృష్టం. ఇన్నేళ్లు నన్ను స్టార్‌గా నిలబెట్టారు. ఈ రుణాన్ని ఈ జన్మలో తీర్చుకోలేను. ప్రతిభను పట్టుకొచ్చి అందరికీ పరిచయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఈ మూవీసెట్‌లో కమల్‌హాసన్ ఎక్కడా కనిపించలేదని అన్నారు. జులై 12 కోసం నేను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నాను' అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ 'భారతీయుడు అయిన తరువాత చాలా సినిమాలు తీశాం. లంచం తీసుకునే వార్తలు చూస్తూనే ఉంటున్నాను. ఆ వాస్తవాలు చూసినప్పుడల్లా నాకు సేనాపతి గుర్తుకు వస్తుంటాడు. కానీ స్టోరీ సెట్ అవ్వలేదు.నేను అనుకున్నది అనుకున్నట్లుగా తీసేలా సహకారం అందించిన లైకా సుభాస్కరణ్, రెడ్ జెయింట్‌లకు థాంక్స్. జులై 12న మా చిత్రం రాబోతోంది. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ '20 యేళ్ల క్రితం బాయ్స్ సినిమా ఆడియో లాంచ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాను. ప్రతీ యూత్‌కి బాయ్స్ సినిమా ఎక్కుతుందని నన్ను హీరోగా పెట్టి శంకర్‌గారు సినిమా తీశారు. మళ్లీ 20ఏళ్ల తర్వాత ప్రతీ భారతీయుడికి ఈ భారతీయుడు2 ఎక్కుతుందని నన్ను మళ్లీ హీరోగా తీసుకొచ్చారు అన్నారు. హీరోయిన్ రకుల్‌ప్రీత్ మాట్లాడుతూ 'శంకర్ గారు, కమల్‌హాసన్ గారి సినిమాలో నటించడం గర్వంగా ఉంది. సిద్ధార్థ్ అద్భుతమైన నటుడు. ఆయనతో మళ్లీ నటించాలని కోరుకుంటున్నాను అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'కమల్‌హాసన్ సర్, శంకర్ కాంబోలోలో వచ్చిన ఈ భారతీయుడు2లో నటించడం ఆనందంగా ఉంది. నేనుచదువుకునే రోజులనుంచీ కమల్‌హాసన్ శరీరంలోని ప్రతీఅణువణువు నటిస్తుందన్నారు.

# 'ఆయ్' నుంచి 'అమ్మలాలో రామ్ భజన..' సాంగ్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈచిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్‌యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాను మంచి అంచనాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి 'అమ్మలాలో రామ్ భజన..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. శ్రీనివాసుడు, పద్మావతి అమ్మవారి మధ్య ప్రేమను తెలియచేసేలా సాగుతోన్న ఈ పాటను మన బుర్రకథ పంథాలో చిత్రీకరించడం వైవిధ్యంగా అనిపిస్తోంది.



మన గొప్ప సంప్రదాయం, సంస్కృతికి హృదయ పూర్వక నివాళిగా నిలుస్తుంది. అది పాటలో స్పష్టంగా చిత్రీకరించబడింది. అజయ్ అరసాడ సంగీతం అందించిన 'అమ్మ లాలో రామ్ భజన..' పాటను దర్శకుడు అంజి కె.మణిపుత్ర చాలాచక్కగా రాశారు. పెంచల్ దాస్ పాటను పాడిన తీరు చాలా సహజసిద్ధంగా ఉంది. ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్) నుంచి రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఆయ్ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌తో నార్నె నితిన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటారు.

# 'సరిపోదా శనివారం' ఫస్ట్ లుక్

పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్ 'సరిపోదా శనివారం'లో నేచురల్ స్టార్ నాని సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్యాంగ్ లీడర్ తర్వాత నానితో ఆమెకిది రెండో సినిమా. మేకర్స్ ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రియాంక మోహన్ చారులత అనే ఇన్నోసెంట్ పోలీసుగా కనిపించింది. అందమైన చిరునవ్వు ఆకట్టుకుంది. ఖాకీ దుస్తులు ధరించి, భుజంపై బ్యాగ్‌తో నడుస్తూ కనిపించింది. సినిమాలో ప్రియాంక పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, టాక్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. మురళి జి డివోపి కాగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళనం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. నటీనటులు: నాని, ప్రియాంక అరుల్ మోషన్, ఎస్‌జె సూర్య, సాయి కుమార్, రచన, దర్శకత్వం: వివేక్ ఆత్రేయ, నిర్మాతలు: డివిడి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డివోపి: మురళి జి. ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పిఆర్వో: వంశీ-శేఖర్. మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్.







# 'బడ్డీ' నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ'



అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహా జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. జులై 26న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'ఫీల్ ఆఫ్ బడ్డీ' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను హిప్ హాప్ తమిళ కంపోజ్ చేసి ఐరా ఉడుపితో కలిసి పాడారు. సాయి హెమంత్ లిరిక్స్ అందించారు. 'చూసాలే ఊసాలే నాలో నీ కలనే..దాచాలే దాచాలే నాలో ఆ కలనే..' అంటూ హార్ట్ టచ్చింగ్‌గా ఈ పాట సాగుతూ ఆకట్టుకుంది. నటీనటులు-అల్లు శిరీష్, గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్‌సింగ్, ముఖేష్ కుమార్, అలా తదితరులు నటిస్తున్నారు. టెక్నికల్ టీమ్: ఎడిటర్-రూబెన్, సినిమాటోగ్రఫీ-కృష్ణన్ వసంత్, ఆర్ట్ డైరెక్టర్- ఆర్ సెంథిల్, మ్యూజిక్-హిప్‌హాప్ తమిళ, బ్యానర్- స్టూడియో గ్రీన్ ఫిలింస్, పీఆర్ఓ- జీఎస్‌కే మీడియా (సరేష్-శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్- నేహా జ్ఞానవేల్‌రాజా, ప్రొడ్యూసర్- కేఈ జ్ఞానవేల్ రాజా, అధన్ జ్ఞానవేల్‌రాజా, రచన, దర్శకత్వం-శామ్ ఆంటోనీ.

# 'బచ్చలమల్లి' డబ్బింగ్ షురూ

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చలమల్లి'లో ఇంటెన్స్‌లో కనిపించబోతున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్‌దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన హీరో నరేష్ మాస్-అప్పీలింగ్ బర్త్‌డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'బచ్చలమల్లి' మూవీని ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ ఇటీవలే ఎనౌన్స్ చేశారు. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్‌ని ప్రారంభించారు. ఈ మూవీస్‌లో నరేష్ ఇంతకుముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్‌ని మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు నరేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, ప్రవీణ్, వైవాహర్ష తదితరులు ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. 'సీతారామం' చిత్రానికి మ్యూజిక్ ఇచ్చిన విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, మానాడు, రంగం, మట్టి, కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం.నాథన్ డీవోపీగా చేస్తున్నారు. చోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. నటినటులు: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరితే, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, మాటలు, దర్శకత్వం- సుబ్బు మంగదేవి, నిర్మాతలు- రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్, స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు, ఎడిషన్ స్క్రీన్‌ప్లే:విశ్వనేత్ర, సంగీతం-విశాల్ చంద్రశేఖర్, డివోపీ-రిచర్డ్ ఎం నాథన్, ఎడిటింగ్-ఛోటా కె.ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్-బ్రహ్మ కడలి, పీఆర్వో-వంశీ, శేఖర్, మార్కెటింగ్ -ఫస్ట్‌షో.



# 'ఆల్ఫా'గర్ల్స్‌గా ఆదిత్యచోప్రా

యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఫస్ట్ ఫీమేల్ లీడ్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆలియాభట్ అరుదైన ఘనత దక్కించుకున్నారు ఆదిత్య చోప్రా. సినీ ఇండస్ట్రీలో రెయిజింగ్ స్టార్, యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్ శార్వరి ఈ చిత్రంలో మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. వారిద్దరూ స్పై యూనివర్స్‌లో సూపర్ ఏజెంట్స్‌గా కనిపించనున్నారు. ఈ స్పెషల్ ప్రాజెక్టులో వాళ్లిద్దరినీ ఆల్ఫాగర్ల్స్‌గా పరిచయం చేయనున్నారు ఆదిత్య చోప్రా.



యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థలో ఆలియా, శార్వరి నటిస్తున్న సినిమాకు 'ఆల్ఫా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఆల్ఫా అనే టైటిల్ మగవారు మాత్రమే కాదు, మహిళలూ అర్హులేఅని సమాజానికి గట్టిగా చాటి చెప్పాలనే ధ్యేయంతో ఈ టైటిల్‌ని ఖరారు చేశారు ఆదిత్య చోప్రా. టైటిల్ రివీల్ వీడియోలో ఆలియా చెప్పిన డైలాగ్‌కి అద్భుతమైన స్పందన వస్తోంది. 'గ్రీక్ ఆల్ఫబెట్‌లో మొదటి అక్షరం, మన ప్రోగ్రామ్ మోటో, అన్నిటికన్నా ముందు, అన్నిటికన్నా వేగం, అన్నిటికన్నా స్థైర్యం.. నిశితంగా గమనించండి.. ప్రతి నగరం ఒక అడవే. ప్రతి అడవినీ ఏలేది.. అల్ఫా! అంటూ ఆలియా చెప్పిన డైలాగ్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. ఫస్ట్ ఫీమేల్ లీడ్ సినిమా ఆల్ఫాను యాక్షన్ స్పెక్టకల్‌గా చేయాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నారు ఆదిత్య చోప్రా. ఆల్ఫా సినిమాను శివ్ రవైల్ తెరకెక్కిస్తున్నారు. గతంలో యష్‌రాజ్ ఫిల్మ్స్‌లో ది రైల్వేమెన్ సినిమాతో పేరు తెచ్చుకున్నారు శివ్ రవైల్. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ స్పై యూనివర్స్ ఐపీగా పేరుంది యష్‌రాజ్ ఫిల్మ్ ఆదిత్య చోప్రాకి. స్పై వెర్స్ చిత్రాలు ఏక్ థా టైగర్ టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్3 ఆయన తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ చిత్రాలే. ప్రస్తుతం ఆలియా - శార్వరి ఆల్ఫాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు ఆదిత్య చోప్రా.

# 'డార్లింగ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో అశ్విన్ రామ్ దర్శకత్వం వహించిన యూనిక్ రోమ్-కామ్ 'డార్లింగ్' హిలేరియస్ టీజర్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత రెండు సూపర్ హిట్ పాటలు అలరించాయి. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. డిఫరెంట్ క్యారెక్టరైజేషన్‌నస ఉన్న ఓ యంగ్ కపుల్ స్టోరీ ఇది. హీరో చాలా అమాయకుడు, జీవితంలో అతని ఏకైక లక్ష్యం ఒక మంచి అమ్మాయిని పెళ్లి చేసుకుని పారిస్‌లో హనీమూన్‌కి తీసుకెళ్లడం. అయితే ఆనంది తన జీవితంలోకి భార్యగా ప్రవేశించడంతో అతని కలలు చెదిరిపోతాయి. అతని డ్రీమ్స్‌ని చెదరగొడుతూ, ప్రతిరోజూ తనకి చుక్కలు చూపిస్తూ, అతన్ని కొడుతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఈ నగరానికి ఏమైయింది టైమ్‌లో నన్ను స్టేజ్ పైకి ఇన్వైట్ చేసి అందరికీ సైకో వివేక్‌గా పరిచయం చేసింది దర్శి. కళామాతల్లికి దర్శి అంటే ఇష్టం అనుకుంటా. బలగం, మల్లేశం లాంటి సినిమాలు అందరికీ పడవు. రాసి పెట్టుండాలి అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, విశ్వక్ ఈ ఈవెంట్‌కి రావడం చాలా హ్యాపీగా ఉంది. ఎప్పుడూ నాతో ఉండే స్నేహితుడు తను. థాంక్ యూ డార్లింగ్. తను ట్రూలీ డార్లింగ్. మా టీం ఎంత గొప్ప వర్క్ చేశారో ఈ సినిమా ద్వారా మీకు తెలుస్తుంది. ఇలాంటి టీం స్నేహితులతో పని చేసినందుకు గర్వపడుతున్నాను. డైరెక్టర్ అశ్విన్ వలనే 'డార్లింగ్'గా మీ ముందు ఉన్నా. అందరూ అద్భుతంగా వర్క్ చేశారు. అందరికీ థాంక్స్ అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ థాంక్స్ విశ్వక్. ఈ నగరానికి ఏమైయింది నా ఫేవరెట్ మూవీ. డార్లింగ్ మూవీ నాకు చాలా స్పెషల్. యాక్సిడెంట్ నుంచి కోలుకున్న తర్వాత ఎలాంటి సినిమాచేయాలని ఆలోచిస్తున్నప్పుడు డార్లింగ్ కథ వచ్చింది. ఇందులో మా కెమిస్ట్రీ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో డిఫరెంట్‌దర్శిని చూస్తారు. డార్లింగ్‌ని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ, డార్లింగ్ మూడేళ్ల జర్నీ. దర్శి గారు, నిరంజన్ గారు, చైతన్య గారికి కథ నచ్చడంతో ప్రాజెక్ట్ మొదలైంది. ట్రైలర్‌లో చూసినట్లుగా డార్లింగ్ చాలా ఫన్ ఫిలిం. నభా, దర్శి ఈ సినిమా యాక్టింగ్ వర్క్ షాప్ చేశారు. టీం అందరికీ థాంక్ యూ. నిర్మాత చైతన్య మాట్లాడుతూ, డార్లింగ్‌లో ఎలాంటి కొత్త ఎలిమెంట్స్ చూపించామో థియేటర్స్‌కి వచ్చి ఆడియన్స్ చెప్పాలని కోరుకుంటున్నాం. ఇది చాలా మంచి ప్రోడక్ట్. కథని నమ్మి తీసిన సినిమా.



# జుట్టూడకుండా జాగ్రత్తలు..



చిన్న వయసులోనే జుట్టూడిపోవడం అన్నది ఈ మధ్య కామన్‌నైపోయింది. ఇందుకు కారణాలెన్నో. అయితే ఎవరికి గత్తలు తీసుకున్నట్లయితే జుట్టూడిపోకుండా కొంతవరకు కాపాడుకోవచ్చు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యానికి పాటించాల్సిన కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందాం..

◆. శరీరానికి హెల్దీ లైఫ్‌స్టైల్ ఎంత అవసరమో..శిరోజాల సంరక్షణకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి ఇందులో భాగంగా మంచినీళ్లు ఎకువకవగా తీసుకోవాలి. దీనివల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరగడమే కాకుండా చరమంలోని మలినాలు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా జుట్టుకూడా ఆరోగ్యాన్ని సంతరించుకుంటుంది. అవసరమైతే వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఇందులోని పోషకాలు జుట్టు ఆరోగ్యంగా ఉండడానికి సహకరిస్తాయి.

◆. జుట్టు బాగా ఆరోగ్యంగా పెరగాలంటే క్రమం తప్పకుండా హెయిర్‌ను ట్రిమ్ చేసుకోవాలి.

◆ తలస్నానానికి బాగా వేడిగా ఉండే నీళ్ల ఉపయోగించడం వల్ల జుట్టు కుదుళ్లను నష్టం కలుగుతుంది. కాబట్టి గోరువెచ్చని నీటినే తలస్నానానికి ఉపయోగించాలి. వెంట్రుకలు దృఢత్వాన్ని సంతరించుకోవాలంటే స్నానం తర్వాత కండిషనర్‌ను రాసుకోవడం తప్పనిసరి.

◆ స్నానం చేసిన తర్వాత సాధ్యమైనంతవరకు జుట్టును సహజంగానే ఆరనివ్వాలి. వేడి కలిగించే హెయిర్ డ్రయర్స్‌ను అధికంగా వాడడం వల్ల కుదుళ్లలో దురద, అలర్జీలు జుట్టు చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే తలస్నానం చేశాక జుట్టును తుడుచుకునేందుకు రెగ్యులర్ టవల్ బదులు మైక్రోఫైబర్ ర్యాపర్స్‌ను వినియోగిస్తే మేలు.

◆. తలస్నానం చేసిన వెంటనే జుట్టును దువ్వకూడదు. అలా చేస్తే వెంట్రుకలు తెగిపోవడం, ఎక్కువ జుట్టు రాలిపోవడం. వంటి సమస్యలొస్తాయి. జుట్టు దువ్వుకోవడానికి కూడా మెత్తటి బ్రిజిల్స్ ఉండే దువ్వెనను ఉపయోగించడం ఉత్తమం.

◆ చల్లటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఉన్నితో



తయారుచేసిన టోపీలతో జుట్టును కవర్ చేయడం ఉత్తమం లేకపోతే చల్లటి గాలులు కురులకు నష్టం కలిగిస్తాయి.

◆. కేశ సౌందర్య సమస్యలన్నింటినీ దూరం చేసుకుని ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసువాలంటే మసాజ్ మించిన సాధనం లేదా కాబట్టి కనీసం వారానికోసారైనా హెయిర్ మసాజ్ చేసుకోవాలి. మసాజ్‌నుమించిన సాధనం లేక ఏమీ లేదు. ◻

# తనయుని విజయం వెనుక తల్లి !




క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లనూ ఆడగల క్రికెటర్! ప్రపంచంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. యార్కర్, బౌన్సర్, ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్.. అంటూ ఈ భారత ఫాస్ట్ బౌలర్ తన అమ్ములపొదిలోని అస్త్రాలతో.. ప్రత్యర్థికి చెమటలు పట్టిస్తాడు. తాజాగా తన సూపర్ బౌలింగ్‌తో టీ20 2024 ప్రపంచకప్ పోటీల్లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు.. జస్‌ప్రీత్ బుమ్రా. అయితే, క్రికెటర్‌గా అతను రాణించడం వెనక.. తల్లి దల్జీత్‌కౌర్ పాత్ర ఎంతో!

పిల్లలు పసివాళ్లుగా ఉన్నప్పుడే భర్త జస్బీర్ సింగ్‌ని కోల్పోయారు దల్జీత్ కౌర్. అహ్మదాబాద్‌లో స్థిరపడిన పంజాబీ సిక్కు కుటుంబం వారిది. భర్తను పోగొట్టుకుని పుట్టెడు బాధలో ఉన్న కోడలిని చేరదీయాల్సిన బుమ్రా తాత సంతోక్ సింగ్ ఊరొదిలి వెళ్లిపోయాడు. దాంతో వారి జీవితం తలకిందులైంది. దల్జీత్ ఆ షాక్ నుంచి చాన్నాళ్లు కోలుకోలేకపోయారు. ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలకు మూడుపూటలా భోజనమూ పెట్టలేని పరిస్థితి. అది గమనించిన దల్జీత్ స్నేహితురాలు దీపల్ నెలరోజులపాటు... బుమ్రా, వాళ్లక్క జుహికా సంరక్షణ బాధ్యతని తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అప్పటివరకూ గృహిణిగా ఉన్న దల్జీత్ గడపదాటి బయటకు రాక తప్పలేదు. కుటుంబ పోషణ కోసం టీచర్‌గా మారారు. కొన్నేళ్లలోనే ప్రిన్సిపల్ హోదానీ అందుకున్నారు. దీంతోపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ.. రోజుకు 16 నుంచి 19 గంటలు కష్టపడేవారు. పిల్లలకి ఏ లోటూ రాకుండా చేసుకుంటూ వాళ్లకి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించారు.

**ఆ శబ్దం విసుగు తెప్పించడంతో...** తల్లి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న స్కూల్లోనే బుమ్రా ప్రాథమిక విద్య సాగింది. జస్‌ప్రీత్‌కి చదువు మీద పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. క్రికెటర్ కావాలని కలలు కనేవాడు. దల్జీత్ కూడా కొడుకు ఇంజినీర్, డాక్టర్ అవ్వాలని ఒత్తిడి తేలేదు. నీ మనసు మాట విను.. కానీ, ఆంగ్ల భాషపై పట్టు సాధించమని మాత్రం చెప్పారట. రెండుమూడు భాషల్లో నైపుణ్యం ఉంటే ఏ వృత్తిలోనైనా ఎదగొచ్చనేది ఆమె నమ్మకం. టీవీలో ఫాస్ట్ బౌలింగ్ చూసి రబ్బరు బంతిని గోడకు కొట్టి బౌలింగ్ సాధన చేసేవాడు బుమ్రా. అయితే,రోజూ ఆ శబ్దం దల్జీత్‌కి విసుగు తెప్పించేదట. దాంతో ఓ రోజు తక్కువ సౌండ్ వచ్చేలా ఆడుకోగలిగితేనే ఇంట్లో ఆడమని బుమ్రాకు చెప్పారట. అలా అమ్మ కోపానికి గురవ్వకుండా ఉండేందుకు కనిపెట్టిన టెక్నిక్కే.. అతడి కెరియర్‌ని మలుపు తిప్పింది. బంతిని ఫ్లోరింగ్, గోడ కలిసే చోట వేసి శబ్దాన్ని నియంత్రిస్తూ నేర్చుకున్న తొలిపాఠంతోనే పార్కర్‌గా యార్కర్లు వేయగలుగుతున్నానంటాడు బుమ్రా.

**అప్పుడు ఎంతగానో బతిమాలాడు...** మొదట్లో క్రికెట్‌లో రాణించగలడో లేదో అని భయపడ్డ. గుజరాత్ అండర్ 16లో ప్రతిభ చూపించినా.. అండర్ 19కి ఎంపిక కాకపోవడం బాధ కలిగించింది. దాంతో ఇక క్రికెట్ వదిలేయమన్నా. తిరిగి చదువుపై దృష్టిపెట్టి ఉద్యోగం సంపాదించమని కోరా. నా మాట కాదనలేకపోయాడు. కొన్నాళ్లు అలానే చేశాడు. కానీ, వాడి మనసు మాత్రం క్రికెట్‌మీదే ఉండేది. అందుకే, తిరిగి నన్ను ఒప్పించాలని పదే పదే ప్రయత్నించేవాడు. నేనూ ఇక వాడి ఆసక్తి చూసి సరేనన్నా. అది మొదలు వాడి దశ తిరిగింది. ముంబై ఇండియన్స్ ఐపీఎల్ జట్టులో సభ్యుడిగా తరవాత మరెన్నో దేశీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో ఫాస్ట్ బౌలర్‌గా తన ప్రతిభ చూపించాడు. అయితే, నన్నో విషయం ఇప్పటికీ బాధపెడుతుంది. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆరంభంలో బుమ్రాకు ఓ నాణ్యమైన క్రికెట్ కిట్‌ని కూడా కొనలేకపోయా. నన్ను అర్థం చేసుకుని ఉన్న ఒక జత షూ, టీషర్టుతోనే ఉతుక్కుని ప్రాక్టీస్ చేసేవాడు. చిన్నప్పటి నుంచి నా



కొడుకు సిగ్గరి. ఏ విషయమైనా నాతో చెప్పనిదే, నా అనుమతి లేనిదే ముందుకెళ్లేవాడు కాదు అంటే తన బిడ్డ గురించి చెప్పి మురిసిపోతారు దల్జీత్. తాజాగా బుమ్రా పసిసి టి 20 ప్రపంచకప్ పోటీల్లో ఆటను మలుపు తిప్పడమే కాదు.. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్నాడు. అమ్మ లేకపోతే క్రికెటర్‌గా నాకు కెరియర్ లేదంటాడు బుమ్రా. 'క్లిష్ట సమయాల్లో స్థితప్రజ్ఞత, సమయ పాలన పాటించడం ఎలానో తల్లి నుంచే నేర్చుకున్నానీ, అమ్మే తన స్ఫూర్తి అని అంటాడు. 'నేనీ స్థితిలో ఉండటానికి నా తల్లి చేసిన త్యాగాలెన్నో. తనకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. జీవితాంతం ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవడం తప్ప..! మ్యాచ్‌కి ముందు వీలైతే అమ్మను కలుసుకోవడం, లేదంటే ఫోన్లో మాట్లాడడం. సెంటిమెంట్ అని చెబుతాడు ఈ టీమిండియా పేసర్. 2021లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ సంజనా గణేశన్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ జంటకు ఒక అబ్బాయి. ◻

# లవంగంతో ఆరోగ్యం ..

లవంగాలు ఆహారంలో భాగం చేసుకుంటే క్యాన్సర్, మధుమేహం, పంటినొప్పి వంటి సమస్యలు నయం అవుతాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ వెల్లడించింది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండి ఫ్రీరాడికల్స్‌తో పోరాడి బరువుని తగ్గిస్తాయి.



- లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఎలాజిక్ ఆమ్లాలు క్యాన్సర్ కణాలను వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- కడుపులో అల్సర్‌తో బాధపడే వారికి లవంగాలు ఉపశమనం కలిగిస్తాయి. వీటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, అల్సర్ వల్ల వచ్చే మంటను తగిస్తాయి.
- . బరువు తగ్గించడంలో లవంగాలు కీలకపాత్ర పోషిస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ ఎ, సి, ఇ,కె విటమిన్లూ, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉండి, కొవ్వులను వేగంగా కరిగించి బరువుని నియంత్రణలో ఉంచుతాయి. ◻


# ఇండక్షన్ స్టౌ వాడేటప్పుడు..

ఇండక్షన్ స్టౌ.. మామూలు స్టౌతో పోలిస్తే దీని వాడకంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఒక్కోసారి కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశముంటుంది. ఈ క్రమంలో ఇండక్షన్ స్టౌ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఓసారి చూద్దాం..



✦ ఇండక్షన్ స్టౌ వాడుతున్నప్పుడు సాధ్యమైనంత వరకు దానికి సరిపోయే పాత్రలనే ఎంచుకోవాలి.

✦. కొందరు ఇండక్షన్ స్టౌని సైతం గ్యాస్ స్టౌ పక్కనే పెడుతుంటారు. దీనివల్ల సాధారణ సమయాల్లో ఎలాంటి నష్టం కలగదు. కానీ ఎప్పుడైనా పొరపాటున గ్యాస్ లీకైతే మాత్రం ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై వేర్వేరు చోట్ల అమర్చుకోవడం తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.



✦ ఇండక్షన్ స్టౌ రేడియోలు, టివిలు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలి. ఎందుకంటే అయస్కాంత క్షేత్ర ప్రభావం వల్ల అవి పాడైపోయే అవకాశాలున్నాయి.

✦ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్‌టెన్షన్ ప్లగ్ బాక్సులకు ఇండక్షన్ స్టౌ ప్లగ్‌ని అనుసందానించకూడదు.

✦. ఇండక్షన్ స్టౌ శుభ్రం చేసే క్రమంలో నీటిని ఉపయోగించకుండా మెత్తని వస్త్రంతో మాత్రమే తుడవాలి.

✦ ఇండక్షన్ స్టౌకి ఉన్న రంధ్రాల్లో దుమ్ము, ధూళి చేరకుండా చేసుకోవాలి.

✦ అలాగే స్టౌ దగ్గర్లో ఎలాంటి లోహ సామగ్రిని ఉంచకూడదు.

✦ ఇండక్షన్ స్టౌ విద్యుత్‌తో పనిచేస్తుంది. కాబట్టి వీలైనంత వరకుదీనిని చెక్క టేబుల్‌పై పెట్టడం మంచిది. అంతే కాకుండా సెరామిక్ టైల్స్, సిమెంట్ ఫ్లోర్ పైన కూడా పెట్టుకోవచ్చు. అయితే ఈ స్టౌ మెటల్ టేబుల్ పైన మాత్రం పెట్ట కూడదు. దీనివల్ల షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ◻

# చిన్నారులకు పోషకాహారం..

ఏడాది నిండుతున్న బుజ్జాయిలకు ఆహారాన్ని అందించడమనేది ప్రతి తల్లికీ ఒక సవాలే. పోషకాలతో చిన్నారుల పొట్టనెలా నింపాలని సతమతమయ్యే తల్లులకు నిపుణులు కొన్ని సూచనలిస్తున్నారు. బుజ్జాయిని ఫుడీగా ఎలా మార్చొచ్చునేదీ వివరిస్తున్నారు. ఆహారంలో ఏదో ఒకటి కాకుండా



ఆరోగ్యానిచ్చేవాటిని పిల్లలతో ఎలాగైనా తినిపించాలనే ప్రయత్నంలో చిన్నారులు అయిష్టపడుతున్నా కూడా తినిపిస్తారు కానీ ఈ పద్ధతి సరైనది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల భోజనంపై పూర్తిగా ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మరికొందరైతే ఆహారాన్ని మెత్తగా చేసి పిల్లలకు బలవంతంగా అందిస్తారు. ఈ విధానం కూడా తప్పే అంటున్నారు. ఇలా చేస్తే నమలడమనే ప్రక్రియ పిల్లలకు పరిచయం కాదు. మింగేస్తుంటారు కొత్తగా దంతాలొస్తున్న ఆ వయసులో చిన్నారులు వాటిని ఉపయోగించక పోవడంన ఆహారంతో లాలా జలం కలవక జీర్ణసమస్య ఎదురవుతుంది. ఇలా మెత్తగా చేసిచ్చే ఆహారంలో పీచు, పోషకాలు అందక, మెరుగైన జీర్ణశక్తిని కోల్పోతారు.

**సహనంతో తినిపించాలి..** పోషకాహారంవైపు చిన్నారులను అడగు వేయించడంలో కాస్తంత సహనాన్ని పాటించాలి. అలాకాకుండా ఆసక్తిగా తింటున్నారని అదే రకమైన ఆహారాన్ని ప్రతి రోజూ అందిస్తే పిల్లలు దానివైపు కన్నెత్తికూడా చూడరు. అప్పుడు మరొక కొత్తరకాన్ని తినిపించడానికి ప్రయత్నించినా అయిష్టత ప్రదర్శిస్తారు. ఈ దశనే వైద్యులు 'నియో ఫోబియో' అంటున్నారు. కొత్త ఆహారాలపై ఉండే ఈ భయాన్ని దాటించడానికి పెద్దవాళ్లు ప్రయత్నింస్తూనే ఉండాలి. సలాడ్స్ చేసేటప్పుడు వారినీ భాగస్వాములను చేయాలి. పండ్లతో రకరకాల ఫుడ్ ఆర్ట్ నేర్పించాలి. చిన్న మొత్తంలో అందించాలి. ఇవన్నీ వాళ్లలో ఆహారంపై ఆసక్తిని పెంచుతాయి.

**రంగులమయంగా కనిపించాలి..** ఆహారంపై ఆసక్తిని పెంచాలంటే వాళ్లెదుట ఉంచే బౌల్ లేదా ప్లేటు ఆకర్షణీయంగా ఉండాలి. భోజనం ప్లేటులో స్ట్రాబెర్రీలు, ఉడికించిన క్యారెట్ వంటివి వాళ్లకు కలర్‌ఫుల్‌గా కనిపిస్తాయి. ప్లేటుతోపాటు చుట్టూ వాతావరణం కూడా ప్రోత్సహించేలా ఉండాలి. కుటుంబసమేతంగా భోజనం చేయాలి. పిల్లలు వాళ్ల తల్లిదండ్రులను ఎక్కువగా అనుకరిస్తుంటారు. అందుకే పెద్దవాళ్లు పోషకాలున్న ఆహారానికి ప్రాధాన్యతనిస్తూ, వాటిని ఆస్వాదిస్తూ తీసుకోవాలి. వాటి రుచిని మాటల్లో చెబుతుండాలి. ఇప్పుడు చిన్నారులను తప్పక ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే ఫుడీగా మారుస్తాయి. ◻

# హనుమ సద్గుణాలు..




**హనుమ మాతృభక్తి పరాయణుడు** మనం ఆ సుగుణాన్ని అలవరచుకుంటే వృద్ధాశ్రమాలే ఉండవు. పావని ప్రభుభక్తిపరుడు. ప్రభువంటే రాజు, యజమాని. హనుమకి ప్రభువు సుగ్రీవుడు. సుగ్రీవాజ్ఞకు తిరుగులేదు. సీతజాడ కనిపెట్టమని ఆదేశించగా.. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి, సీతమ్మ జాడ కనిపెట్టాడు. అటు రామకార్యాన్ని, ఇటు రాజాజ్ఞను నెరవేర్చాడు. ఆ కార్యదీక్షను, ధైర్యసాహసాలను అలవరచుకోవాలి. ఆంజనేయస్వామి-స్వామిభక్తి ప్రపూర్ణుడు. స్వామి అంటే ఎవరు? సాక్షాత్తు శ్రీరాముడు. తన వినయం, విధేయత, భక్తి, సేవలతో స్వామిని అలరించాడు.

ఆంజనేయుడిపట్ల అంత నమ్మకం ఉన్నందునే తన అంగులీయకాన్ని ఇచ్చి పంపాడు రాముడు. అతడే కార్యసాధకుడన్న మహావిశ్వాసం రాముడిది. అడుగడుగునా ఎదురైన ఆటంకాలనిననటినీ అధిగమించాడు. సీతా మహాసాధ్విని కలిసి, ఆనవాలును చూపాడు. ఆ తల్లిని ఓదార్చాడు. తిరిగి రాముని చేరుకుని, ధైర్యం చెప్పి, రావణ సంహారంలో ఎన్నో విధాల సహకరించాడు. సీతారాములను కలిపాడు. అంతేనా! వారిని తన హృదయంలో స్థిరపరచుకున్న భక్తాగ్రేసరుడు అంజనీపుత్రుడు. పరోపకారానికి, లోకశ్రేయస్సుకి మరో రూపం ఆంజనేయుడు. లక్ష్మణుని బతికించడానికి ఏకంగా సంజీవని పర్వతాన్నే పెకలించుకుని వచ్చాడు. దుష్టసంహారం, చేసి, జగత్తుకు ఎనలేని మేలు చేకూర్చాడు. నిత్యం రామనామ స్మరణతో భూలోకాన్నే పునీతం చేశాడు. రామభక్త హనుమంతుని ఆరాధనతో ఇన్ని సద్గుణాలు అలవడతాయి. రామ మందిరం లేని ఊరుండదు,హనుమ లేని రామ మందిరం ఉండదు. రాముడెక్కడ ఉంటే, ఆంజనేయుడు అక్కడే ఉంటాడు మరి. అంతేకాదు, ఆంజనేయుడికి ప్రత్యేక ఆలయాలు కూడా వేలాదిగా ఉన్నాయి. పంచముఖ ఆంజనేయుడు, ప్రసన్నాంజనేయుడు, భక్తాంజనేయుడు, అభయాంజనేయుడు, బడా హనుమాన్, వీరాంజనేయుడు, శయనాంజనేయుడు ఇలా అనేక నామాలు, రూపాలతో మందిరాలున్నాయి. ◻

ఆధ్యాత్మికం

# సైంధవలవణం మంచిది..



**ఉప్పు వీలైనంత తగ్గంచమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్ద పెద్ద చెఫ్‌లు ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయోగించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏమేం లాభాలున్నాయో చూద్దాం.**

పింక్‌సాల్ట్‌లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం,మెగ్నీసియం, మాంగనీస్, కాపర్, జింక్‌లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇదిముందుంటుంది. కడుపునొప్పి,మలబద్ధకం, గుండెమంట, కడుపుబ్బరం లాంటి ఇబ్బందులను నివారిస్తుంది. ◻

# ఉద్యోగం మారాల్సిందేనా?

**నచ్చిని చోట, ఉన్నతి లేని చోట పనిచేయడం కంటే ప్రత్యామ్నాయం వెతుక్కొని కెరీర్‌లో అభివృద్ధిని సాధించడం ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా మంచిదంటున్నారు. మరి, ఇంతకీ పని వాతావరణాన్ని నెగటివ్‌గా ప్రభావితం చేసే కొన్ని అంశాలేంటో తెలుసుకుందాం..**

**మిమ్మల్ని దూరం పెడుతున్నారా? ....** ఒక బృందం ప్రాజెక్ట్ మీద పని చేస్తోందంటే దానికి సంబంధించిన ప్రతి విషయం, ప్రతి అప్‌డేట్ ఆ గ్రూప్‌లో ఉన్న అందరికీ తెలిస్తేనే కలిసికట్టుగా ముందుకెళ్లగలం.. అనుకున్న సమయానికి చక్కటి అవుట్‌పుట్‌ని కంపెనీకి సమర్పించవచ్చు. అయితే బాగా పనిచేసే వాళ్లపై ఇతర కొలీగ్స్‌కి ఉండే అసూయ, సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ లోపం, గ్రూపిజం.. వంటి అంశాలు పని వాతావరణాన్ని దెబ్బతీస్తుంటాయి. ఇలాంటి చోట మీరు పని చేస్తున్నా, చక్కటి నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నా మిమ్మల్ని వేరు చేసి చూడడం, పనికి సంబంధించి మీకు ఎలాంటి అప్‌డేట్ చెప్పకపోవడం..వంటి అంశాలు మీ వ్యక్తిగత పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది క్రమంగా మీ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అంటే



అంతిమంగా మీ కెరీర్ ఉన్నతికి గండి పడ్డటే! కాబట్టి ఇలాంటి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు మీ వెనక జరిగే గ్రూపిజం, ఆఫీస్ రాజకీయాల గురించి మీ తీరు గురించి ముందుగా పై అధికారులకు తెలియజెప్పే ప్రయత్నం చేయండి. అయిన లాభం లేదనుకుంటే అందులోనే వేరే విభాగానికి మారడం లేదంటే వేరే ఉద్యోగం వెతుకోనకవడం వల్ల కెరీర్ ముందుకెళ్లచ్చు.

**ఎంత చేసినా బూడిదలో పోసిన పన్నీరే!.........** వచ్చిన ఉద్యోగం వచ్చింది. ఇక నా పనితనమేంటో చూపిస్తా.. అంటూఎంతో ఉత్సాహంగా తాము కోరుకున్న జాబ్‌లో జాయినవుతుంటారు చాలామంది. అయితే అక్కడికెళ్లి కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేస్తే గానీ తెలియదు ఆ కంపెనీ పని వాతావరణం గురించి! ఈ క్రమంలో ఎంత పని చేసినా సరైన ప్రోత్సాహకాలు లేకపోవడం, కొన్ని కంపెనీల్లోనైతే పనిచేసే వారికంటే చేయని వారికే అధిక ప్రాధాన్యమిస్తూ వారికే పై అధికారుల నుంచి ప్రోత్సాహం లభించడం..వంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇలాంటి వాతావరణం ప్రత్యక్షంగా మనం చేసే పనిపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంటుంది. 'ఛ..ఛ.. ఎంత పని చేసినా బూడిదలో పోసిన పన్నీరే! అన్న భావన కలిగేలా చేస్తుంది. నిజానికి ఆ ఫీలింగ్ వచ్చిందంటే అలాంటి చోట పని చేయలేమని అర్థం. అందుకే అక్కడే రోజులు గడిపేయడం కాకుండా సత్వరమే వేరే ఉద్యోగంలోకి మారిపోవమే మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆ సమయాన్ని వేరే కంపెనీలో కరీర్‌లో ఉన్నతి సాధించడానికి వినియోగించుకోవచ్చు.

**పనిభారమంతా మీదేనా ?...** చేసే ఉద్యోగమేదైనా సరే.. మనకు అప్పగించిన పనికే పరిమితం కాకుండా.. ఫలానా పనిని నేను చేయగలను అన్న ఆత్మవిశ్వాసంతో, యాక్టివ్‌గా ఆ పనిని స్వీకరించాలి. ఈ క్రమంలో మీలోని సృజనాత్మకతను చాటుకుంటే మరి మంచిది అయితే ఈ చురుకుదనం ఒక్కోసారి మన తలపై భారంగా మారే అవకాశాలూ లేకపోలేదు. ఎలాగూ ఈ అమ్మాయి యాక్టివ్‌గా పనిచేస్తుంది కదా అని కొంతమంది అధికారులు సహోద్యోగుల పనిని కూడా వారి నెత్తినేస్తుంటారు. దీనివల్ల మోయలేని భారం మీపై పడడంతో పాటు అంతిమంగా ఇది మీపై ఒత్తిడిని తీసుకొస్తుంది. తద్వారా మీరు చేసే పనిలో నాణ్యత లోపిస్తుంది. అందుకే ఇలా పని విషయంలో మీ తలకు మించిన భారం అనిపిస్తే 'నో' చెప్పడానికి ఎనకాడకూడదని చెబుతున్నారు నిపుణులు. కొలీగ్ రానప్పుడు అత్యవసరంగా చేయాల్సిన పనో, ఏవైనా అరుదైన సందర్భాల్లో అదనపు పనిని తీసుకోవడంలో తప్పులేదు. అంతేకానీ.. అదే నిత్యకృత్యం అయితే నిర్మొహమాటంగా నేనే చేయనని చెప్పడం..ఎంత చెప్పినా వినకుండా మీపై ఒత్తిడి తెస్తే మాత్రం ఆ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. సహోద్యోగులపై చేసే చెడు ప్రచారాలు, పనిచేసే చోట లైంగిక వేధింపులు సెలవు తీసుకున్నా పనిచేయాల్సి రావడం, పై అధికారుల ప్రోత్సాహం కరువవడం.. వంటివి కూడా అటు పని వాతావరణాన్ని, ఇటు ఉద్యోగుల కెరీర్ ఉన్నతిని దెబ్బతీస్తాయి. అందుకే ఇలాంటి విషపూరిత వాతావరణానికి టాటా చెప్పి.. కొంచెం లేటైనా సరే సౌకర్యవంతంగా, అభివృద్ధి ఉన్న చోటికి రెక్కలు కట్టుకొని వాలిపోవడమే అన్ని విధాలా శ్రేయస్కరమని చెబుతున్నారు నిపుణులు. ◻

# ఛాంపియన్ ట్రోఫీకి నో!





## ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

### భారత్ షాక్‌తో టెన్షన్‌లో పాక్

### దాయాది దేశానికి వెళ్లేందుకు ఇష్టపడని కేంద్రం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసింది. ఇప్పుడు ఐసిసి తన తదుపరి టోర్నమెంట్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఐసిసి టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (సిసిబి) ఎలాంటి లోటుపాట్లను అనుమతించ దలుచుకో లేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. దీని కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు షెడ్యూల్ ప్రతిపాదనను కూడా పంపించింది. దీని ప్రకారం ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ 2025 ఫిబ్రవరి 19వ తేదీ నుండి నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య లాహోర్‌లో మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా చేసేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇంతలోనే పాకిస్థాన్‌కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు పెద్ద షాక్ ఇచ్చింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు టెన్షన్‌లో పడినట్లు సమాచారం. క్రికెట్‌లో భారత్ జట్టు అత్యున్నత స్థాయిని కలిగి ఉంది. టోర్నమెంట్‌లో టీమిండియా ఎక్కడ ఆడినా కరెన్సీ వర్షం కురుస్తుంది. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ అవకాశాన్ని వదులుకోవాలను కోవడం లేదు.

అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా తన శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్‌ను ఒప్పించేందుకు ఒకే వేదికలో మ్యాచ్‌లను ఆడించేందుకు ప్లాన్ చేసింది. ఇది ఇలా ఉండగా, టీమిండియాను పాకిస్థాన్‌కు పంపించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సుతారమూ ఇష్టం లేదు. ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్ క్రికెట్ బోర్డుతో ఇంకా ఎటువంటి చర్చలూ జరపలేదు. అయితే అక్కడకు టీమిండియా వెళ్లేందుకు ఆసక్తి లేదనేటట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు భారత్ క్రికెట్ బోర్డు సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం కూడా టీమిండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఎంతమాత్రం కనిపించడం లేదు.

టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడానికి రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలే ప్రధాన కారణం. భారత్, పాకిస్థాన్ మధ్య చాలా కాలంగా వైరం కొనసాగుతోంది. భారత్‌లో తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అన్ని సంబంధాలను రద్దు చేయాలని కేంద్రం గతంలోనే నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా ఆటగాళ్ల భద్రతపై భారత్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. అందువల్లే ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. 2008 నుండి భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. గత 16 ఏళ్లలో రెండు జట్ల మధ్య ఒకే ఒక సిరీస్ జరిగింది.



# పాక్‌లో ముక్కోణపు సిరీస్

## దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ:** వన్డేల్లో ముక్కోణపు సిరీస్ (ట్రై సిరీస్) చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జరగనుంది. టీ 20 క్రికెట్ ఎక్కువైన తర్వాత వన్డేల పైనే ఆసక్తి చూపించడం మానేశారు. దీంతో ట్రై సిరీస్‌ను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ ట్రయాంగిల్ సిరీస్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మళ్లీ శ్రీకారం చుట్టింది. పాక్ వేదికగా 2025లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో ముక్కోణపు రిసీస్‌ను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారికంగా వెల్లడించింది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఫిబ్రవరి నెలలో ఈ సిరీస్ జరగనుంది. ఈ ముక్కోణపు సిరీస్‌కు షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రకటించింది. ఈ సిరీస్‌లో భాగంగా మొత్తం 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన నుండి 14వ తేదీ వరకూ ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లపై ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో పాక్-న్యూజిలాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. అలాగే 10వ తేదీన ముల్తాన్‌లో న్యూజిలాండ్-దక్షిణాఫ్రికాకు మధ్య, 12వ తేదీన పాకిస్థాన్-దక్షిణాఫ్రికాకు మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 14వ తేదీన ఫైనల్ జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రాక్టీస్‌గా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ ముక్కోణపు సిరీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మరోపక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. 2017 తర్వాత మొదటిసారి ఈ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీ నిర్వహించనున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, క్రికెట్ సౌతాఫ్రికా (సిఎస్ఎ) ఛైర్మన్ మిస్టర్ లాసన్ నైడూ, న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జెడ్‌సి) ఛైర్మన్ మిస్టర్ రోజర్ ట్వోస్ కలిసి మార్చి 15వ తేదీన చర్చలు జరిపారు. ఈ చర్చల్లో పాక్ క్రికెట్ బోర్డు ట్రై సిరీస్‌ను ప్రతిపాదించింది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 2008లో బంగ్లాదేశ్‌లో ముక్కోణపు సిరీస్‌లో ఆడింది. ఈ సిరీస్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి.



## పవర్ లిఫ్టింగ్‌లో తెలంగాణ అమ్మాయికి స్వర్ణం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ పోటీల్లో సత్తా చూపిన తెలంగాణ అమ్మాయికి పసిడి పతకం లభించింది. దక్షిణాఫ్రికాలోని పోచఫ్‌స్ట్రోమ్ వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గిరిజన అమ్మాయి తేజావత్ సుకన్యాబాయి స్వర్ణ పతకాన్ని సాధించింది. మహిళల 76 కిలోల విభాగంలో పోటీ పడ్డ సుకన్య భారత్ దేశానికే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది.

## ప్యారిస్ డైమండ్ లీగ్‌లో రికార్డు బద్దలు కొట్టిన అవినాష్



**న్యూఢిల్లీ:** భారత్ స్టీపుల్ ఛేజ్ రన్నర్ అవినాష్ సేబుల్ ప్యారిస్ డైమండ్ లీగ్ బద్దలు కొట్టాడు. పారిస్‌లో జరిగిన పురుషుల 3000 మీటర్ల పందెంలో అవినాశ్ కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనపరిడాడు. ఈ పందెంలో 8 నిముషాల 9.91 సెకన్లలో ఆరవ స్థానంలో నిలిచి తన స్వంత 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ జాతీయ రికార్డును బద్దలుకొట్టాడు. 29 ఏళ్ల అవినాష్ 2022లో తన మునుపటి మార్కు 8:11.20ని దాదాపు ఒకటిన్నర సెకన్ల తేడాతో ఈ సారి మెరుగ్గా చేశాడు. కెన్యాకు చెందిన అమెస్ సెరెమ్ 8:02.36ని ఫొటో ఫినిష్ చేసిన తర్వాత ఇథియోపియాకు చెందిన అబ్రమ్ సిమ్ వ్యక్తిగత సమయం 8:02.36తో మొదటి స్థానంలో నిలిచాడు. మరోకెన్యా, అబ్రహం కిబివోట్ 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మరియు 2022 కామన్‌వెల్త్ గేమ్స్‌లో స్వర్ణ విజేత 8:06.70 సమయంతో మూడోస్థానంలో నిలిచాడు.

## వరల్డ్ ఛాంపియన్‌లో పాక్ జైత్ర యాత్ర

### ఇంగ్లండ్‌పై నాల్గవ విజయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో పాకిస్థాన్ ఛాంపియన్స్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. కాగా పాక్‌కు ఇది వరుసగా నాలుగో విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. పాక్ బ్యాటర్లలో షోయాబ్ మక్సూద్ 64 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, షోయబ్ మాలిక్ 21 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మీకర్ 2 వికెట్లు పడగొట్టగా, మాగ్‌డి, స్కోఫీల్డ్ తలా వికెట్ సాధించారు. ఇక 197 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 117 పరులకే కుప్పకూలింది. పాక్ బౌలర్లలో స్పిన్నర్ అజ్మల్ 4 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాంసించగా, రజాక్ రెండు, సోహైల్ ఖాన్, మాలిక్ తలా వికెట్ సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ఫిల్ మాస్టర్డ్ 30 పరుగులతో అధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు.

## యూరో కప్‌లో సెమీస్ బెర్తులు ఖరారు



**న్యూఢిల్లీ:** జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ-2024లో సెమీ ఫైనల్ బెర్త్‌లు అధికారికంగా ఖరారయ్యాయి. స్విట్జర్లాండ్‌తో ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం సాధించిన ఇంగ్లండ్ మూడో జట్టుగా సెమీస్‌కు అర్హత సాధించింది. అలాగే మరో మ్యాచ్‌లో టర్కీని ఓడించి నెదర్లాండ్స్ నాలుగో జట్టుగా సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇంగ్లండ్-స్విట్జర్లాండ్ మ్యాచ్ నిర్ణీత సమయానికి 1-1తో సమమైంది. కానీ పెనాల్టీ షూటౌట్‌లో ఇంగ్లండ్ 5 గోల్స్ చేయగా, స్విస్ జట్టు 3 గోల్స్‌కే పరిమితమై ఓటమి చవి చూసింది. మరోవైపు నాలుగో క్వార్టర్స్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 2-1తో టర్కీని ఓడించింది. కాగా యూరో కప్ సెమీ ఫైనల్స్‌లో నెదర్లాండ్స్ అడుగు పెట్టడం 20 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇక సెమీ ఫైనల్స్ బెర్త్‌లకు ఇప్పటికే ఫ్రాన్స్, స్పెయిన్‌లు ఖరారు చేసుకున్నాయి. ఇక ఈ నెల 9వ తేదీన జరిగే తొలి సెమీ ఫైనల్లో స్పెయిన్-ఫ్రాన్స్, 10వ తేదీన జరగనున్న రెండో సెమీఫైనల్లో ఇంగ్లండ్-నెదర్లాండ్స్ మధ్య పోటీ జరగనున్నాయి.

# ఉద్యోగ కల్పనపై నిర్మలమ్మ ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 8:** జులై 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై, ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవలే వెల్లడించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న యూనియన్ బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పన వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు.

అంతేకాకుండా ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో నిర్ణయించిన జిడిపిలో 5.1శాతం ద్రవ్యలోటు లక్ష్యానికి కట్టుబడి ఉంటుందని దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి



సంబంధించిన విస్తారమైన ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్, సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన ఉంటుందని భారతదేశ ప్రధాన ఆర్థిక వేత్త శాంతను సేన్ గుప్తా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది వేగంగా వృద్ధి చెందుతున్నప్పటికీ, ఉద్యోగాల కల్పనలో మాత్రమే వెనకబడింది. రాబోయే దశాబ్దంలో 7శాతం జిడిపి వృద్ధి కూడా ఉద్యోగ అవసరాలను పూర్తిగా తీర్చలేకపోవచ్చని ప్రముఖ ఆర్థిక వేత్త ఒక నోట్ ద్వారా తెలిపారు. 7శాతం వృద్ధిరేటు 80 లక్షల నుంచి 90 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది. నిజానికి కావాల్సిన ఉద్యోగాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని అభిప్రాయపడ్డారు. ఈ యేడాది జరిగిన జాతీయ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. మిత్రపక్షాల సహాయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. పోస్ట్ పోల్ సర్వేలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణంగానే బిజెపి అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయిందని వెల్లడించాయి. అంతేకాకుండా ప్రతిపక్షం కూడా దేశంలో నిరుద్యోగ సమస్య గురించి చెబుతూనే ఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్‌లో ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ఉండే ప్రతిపాదనలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య..

**న్యూఢిల్లీ, జులై 8:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ ప్లాట్‌ఫామ్ జెరోదాలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ దృష్టికి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియావేదికగా తమ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. యాప్‌లో సోమవారం ఉదయం ప్లేస్ చేసిన ఆర్డర్లు ఎగ్జిక్యూట్ కాలేదని జెరోదా యూజర్లు ఫిర్యాదు చేశారు. క్యాన్సిల్ చేసి డబ్బు వాపస్ తీసుకోవడానికి వీలు కాలేదని తెలిపారు. ఆర్డర్ ప్రాసెసింగ్‌లో ఉన్నందున డబ్బు ఉపసంహరించుకోలేరని చూపినట్లు వివరించారు. వీటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను యూజర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో జెరోదా కీవర్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. సాంతికేక సమస్య తలెత్తినట్లు జెరోదా సైతం ధ్రువీకరించింది. తమ యూజర్లలో కొంతమంది ఆర్డర్ స్టేటస్‌ను కొంతసేపు తెలుసుకోలేకపోయారని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించామని వెల్లడించింది. ఇప్పుడంతా సజావుగానే సాగుతోందని తెలిపింది. సమస్య తలెత్తిన ఆర్డర్ల స్టేటస్‌లను






అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ సమస్యపై విచారణ వ్యక్తం చేసిన సంస్థ, యూజర్లకు క్షమాపణలు చెప్పింది. గత తొమ్మిది నెలల్లో జెరోదాలో ఇలా సాంకేతిక సమస్యలు తలెత్తడం ఇది ఆరోసారి. జూన్‌లో యూజర్లు రెండు సార్లు సమస్యను ఎదుర్కొన్నారు. కొన్నిసార్లయితే, అసలు యాప్ పనిచేయకుండా పోయింది. జూన్ 3న మార్కెట్లు రికార్డు గరిష్టాల వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఆ రోజు కూడా జెరోదాలో సమస్య తలెత్తింది. దీంతో యాప్ పనితీరుపై యూజర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## పిసి జ్యుయెల్లర్స్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 8:** పిసి జ్యుయెల్లర్స్ షేర్లు సోమవారం ఇంట్రాడేలో 10శాతం ర్యాలీ చేశాయి. దీనికి అసలు కారణం కంపెనీ బకాయిల చెల్లింపుల కోసం సమర్పించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదం తెలిపడమే. ఇదే విషయాన్ని కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించింది. గతంలో ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రుణ చెల్లింపులకు ఇలాంటి ప్రతిపాదనను ఆమోదించిన సంగతి విదితమే. వాస్తవానికి జ్యుయెల్లరీ బ్యాంకుల కన్సార్టియంకు తన రుణ బకాయిలను చెల్లించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ మార్గాన్ని ఎంచుకుంది. కంపెనీ రుణాల చెల్లింపుకు మార్గం సుగమం కావడంతో సోమవారం బిఎస్‌ఇలో కంపెనీ షేరులన లాభంతో రూ.56 రేటు వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఆ తర్వాత క్రితం ముగింపు ధర నుంచి 10శాతం పెరిగి గరిష్టంగా రూ.56.19కి చేరి అప్పర్ సర్క్యూట్ తాకాయి. ఇన్వెస్టర్లు కంపెనీ షేర్లను కొనేందుకు భారీగా ముందుకు రావడంతో ఈ పరిస్థితి నెలకొంది. స్టాక్ రేటు పెరుగుదల తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,600 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ కింద నగదు చెల్లింపులతో పాటు ఈక్విటీ రూపంలో రుణ చెల్లింపు ఉంటుందని వెల్లడైంది. దీనితో పాటు బ్యాంకుల వద్ద ఉన్న సెక్యూరిటీలు, తనఖా ఆస్తుల విడుదలకు సంబంధించిన నిబంధనలు కూడా చేర్చబడ్డాయి. గడచిన యేడాది కాలంలో పిసి జ్యుయెల్లర్స్ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 72 శాతం రాబడిని అందించింది. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.48.49 కోట్లుగా ఉంది. కంపెనీ మొత్తం రుణాల వివరాలనుపరిశీలిస్తే, 2021-22 వార్షిక నివేదిక ప్రకారం ఎస్‌బిఐకి రూ.1,060 కోట్లు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు రూ.530 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.478కోట్లు, ఇండియన్ బ్యాంకు రూ.226 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే కంపెనీ పైన పేర్కొన్న బ్యాంకులతో సహా దేశంలో మొత్తం 14 బ్యాంకుల నుంచి రుణాలను పొందింది. మార్చి 2024 చివరి నాటికి కంపెనీలో ప్రమోటర్లు 54.53శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 45.47 శాతం వాటాను పబ్లిక్ ఇన్వెస్టర్లు హోల్డ్ చేస్తున్నారు.





## పాక్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో భారీ అగ్ని ప్రమాదం..



**ఇస్లామాబాద్, జులై 8:** కరాచీలోని పాకిస్థాన్ స్టాక్ ఎక్ఛేంజ్ (పిఎస్ఎక్స్) భవనంలో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. 4వ అంతస్తులో భారీగా మంటలు చెలరేగినట్లు తెలిసింది. అగ్నిమాపక దళానికి చెందిన పలు వాహనాలు మంటలను ఆర్పే పనిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ట్రేడింగ్ కార్యకలాపాలు నిలిపివేసినట్లు నివేదికలు వెలువడ్డాయి. కరాచీ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ కూడా కార్యకలాపాలు నిలిపివేసినట్లు పేర్కొంది. ఈ ప్రమాదం నుంచి వ్యాపారులందరూ సురక్షితంగా రక్షించబడినట్లు వార్తలు వచ్చాయి. పరిస్థితి అదుపులో ఉందని, ఉద్యోగులు తమ కార్యాలయాల్లోకి తిరిగి ట్రేడింగ్ ప్రారంభం కావడానికి ఒక గంట ముందు మంటలు చెలరేగగా, భవనం లోపలికి వెళ్లేందుకు అనుమతించామని ఎక్ఛేంజ్ నోటీసులో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం తిరిగి ట్రేడింగ్ ప్రారంభమైనట్లు వెల్లడించింది. అయితే అనేక బ్రోకరేజ్ సంస్థలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు రిపోర్టు చేశాయి. కరాచీలోని ఆరిఫ్ హబీబ్ వద్ద సంస్థాగత ఈక్విటీ సేల్స్ హెడ్ బిలాల్ ఖాన్ ఈ మేరకు వెల్లడించినట్లు ఒక నివేదిక తెలిపింది. ఉద్యోగులను అనుమతించలేదని డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ సిఇఒ హుమాయున్ జావేద్ తెలిపారు. బ్రోకరేజ్ హౌస్‌లలో ఒకదానిలో ఈ మంటలు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఇంట్రాడేలో కాస్త కోలుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొగా, ఐటిసి, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు దన్నుగా నిలిచాయి. ఇటీవల ఈక్విటీలు గరిష్టాలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపుతుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 36.22 పాయింట్ల నష్టంతో 79,960.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 3.30 పాయింట్లు నష్టపోయి 24,320.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.





# వాణిజ్యం

## శాంసంగ్ ఉద్యోగుల సమ్మె

**సియోల్, జులై 8:** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజంచరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతనపెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలంకావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్‌కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 యేళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్కరోజు సమ్మె జరిగింది. తాజాగా జులై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్‌కు 38 కిలో మీటర్ల దూరంలోని హ్వాసియోంగ్‌లోని శాంసంగ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీకు 5వేల మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్





కుక్ తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కనపెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3శాతం వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదటచెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28వేల మందికిపైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులుఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికిప్రథమార్థం పనితీరు సంబంధిత బోనస్‌లను ప్రకటించడం ద్వారా కార్మికులసమ్మె ప్రయత్నాన్నిభగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కానీ వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75శాతం గతంలోసాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగాఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత ఛైర్మన్, ప్రస్తుత అధినేత జేవైలీ తండ్రి లీ కున్ హీ యూనియన్ల ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.